20 . 11. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ
సంపుటి :07 సంచిక : 171 , పేజీలు : 12 వెల:రూ.5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH
తెలుగు దిన పత్రిక
www.velthuru.com
velthuru Newspaper



## పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాలు రైతుల ఆర్థిక భద్రత, బలోపేతం కోసం..

- బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్...

**వెలుతురు ఆదిలాబాద్ నవంబర్ 19:**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాలు రైతుల ఆర్థిక భద్రతను బలోపేతం చేస్తున్నాయని బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. బుధవారం రోజున21వ విడత పి ఎం కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల కార్యక్రమం



## హిందూ మహిళలు మేల్కోవాలి

- ఆస్తులుంటే వీలునామా రాయండి
- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

## ఢిల్లీ ఘటనతో దోషులుగా కశ్మీరీలపై అనుమానాలు

- ఎక్కడికి వెళ్లినా అదోరకంగా చూస్తున్నారు
- కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా ఆవేదన

## పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్



**హైదరాబాద్,నవంబర్19( వెలుతురు):** పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సిఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శిం చారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం

### ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం

### ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సిఎం

### జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ



## పిఎం కిసాన్ నిధులు విడుదల చేసిన మోడీ

**చెన్నై,నవంబర్19( వెలుతురు):**
రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం- కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ఈ పథకం కింద 21వ విడత నిధులను



## ధాన్యంను దళారులకు అమ్ముకోవద్దు

- వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జూపల్లి



**కొల్లాపూర్,నవంబర్ 19( వెలుతురు):**
రైతులు పండించిన ప్రతీ గింజనూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మద్దతు ధరలతో

## మహిళల హక్కుల బలోపేతానికి కృషి

### రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి సీతక్క

**హైదరాబాద్,నవంబర్ 19( వెలుతురు):**
రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, హక్కుల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిశలా శిశు, సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ అన్నారు. మహిళల సమస్యలు అనే అంశంపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ నేడు బేగంపేటలోని ప్రజా భవన్లో నిర్వహించిన ఒక రోజు రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. పలువురు మహిళా



ఐఏఎస్ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, మహిళలు ఎదుర్కొంటున్న వివక్షతను రూపుమాపే విధంగా నిపుణులు, మేధావులు, అధికారుల సలహాలు తీసుకుంటామని అన్నారు. మహిళల సంక్షేమం, భద్రత విషయంలో

## జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో గెలుపు

### ఎలా గెలిచారో రేవంత్‌కు తెలియదా

### బీఆర్ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి

### జూబ్లీహిల్స్ నాయకులతో వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్,నవంబర్ 19( వెలుతురు):**
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందో రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. కర్నాటక నుంచి మనుషులను తీసుకువచ్చి దొంగ ఓట్లు వేయించారన్నారు. షేక్‌పేట, ఎర్రగడ్డలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. రాయించి, వేయించుకున్న ఓట్లతో జూబ్లీహిల్స్‌లో గెలిచారన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఇన్‌చార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, మాగంటి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల కోసం చేపట్టాల్సిన

## నక్సలైట్లు అడవుల్లో చస్తుంటే... అర్బన్ నక్సల్స్ పదవులు అనుభవిస్తున్నారు...

- మరి అట్లాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కమిషన్ పోస్టులు, నామినేటెడ్ పదవుల్లో ఎందుకు కొనసాగుతున్నారు?
- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయనప్పుడు మీరెందుకు ఉద్యమించడం లేదు?
- నక్సలైట్లు చనిపోతే వాళ్ల తల్లిదండ్రుల, భార్య, భర్తల గుండె కోత మీకేం తెలుసు?
- అమిత్ షా మాటంటే మాటే....మార్చిలోపు మావోయిజాన్ని పూర్తిగా అంతమొందిస్తాం
- అమాయక నక్సలైట్లను రెచ్చగొట్టి వాళ్ల చావులకు కారకులయ్యారు
- ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు అర్బన్ నక్సలైట్లు వ్యతిరేకం కాదా?
- నక్సలైట్ల తుపాకీని సమర్థించిన వాళ్లు కూడా నేరస్తులే
- హుజూరాబాద్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్



**హుజూరాబాద్ వెలుతురు నవంబర్ 19:**
హుజూరాబాద్ లో బుధవారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ అర్బన్ నక్సల్స్ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏమన్నారంటే...దళిత, గిరిజన, ఆదివాసీ అమాయకులను రెచ్చగొట్టి నక్సలైట్లుగా మార్చిన అర్బన్ నక్సలైట్లే వారి చావులకు కూడా బాధ్యత వహించాల్సిందేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. అమాయక నక్సలైట్లు అడవుల్లో చనిపోతుంటే... అర్బన్ నక్సలైట్లు మాత్రం ఆస్తులు కూడగట్టుకుని ప్రభుత్వ నామినేటెడ్, కమిషన్ పదవుల్లో కొనసాగుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే తమ సిద్ధాంతమని పదేపదే చెప్పుకునే అర్బన్ నక్సలైట్లు... కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు పదవుల్లో కొనసాగుతున్నారని ప్రశ్నించారు.

## తెలంగాణలో పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

**హైదరాబాద్,నవంబర్ 19( వెలుతురు):**
తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఇటీవల కేబినేట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. డిసెబర్‌లో ఎన్నికల నిర్వహణ ఉంటుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలో కసరత్తు మొదలయ్యింది. ఇందులో భాగంగా పంచాయతీల్లో ఓటరు జాబితా మరోసారి సవరణకు ఎస్‌ఈసీ షెడ్యూలు ప్రకటించింది. రాష్ట్రంలో డిసెంబరు రెండో వారంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు

### నేటినుంచి 23 వరకు ఓటర్ల జాబితా సవరణలు

### ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ

## అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

- ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు
- ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి
- సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని మోడీ




**పుట్టపర్తి,నవంబర్19( వెలుతురు):**
సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన

## సర్వమానవ సంక్షేమమే బాబా ధ్యేయం

### భూమిపై మనం చూసిన దేవుడు ఆయనే

### శతజయంతి ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు



## ఎందరినో ప్రభావితం చేసిన సత్యసాయిబాబా

### ఆధ్యాత్మిక వెలుగునిచ్చిన అరుదైన శక్తి బాబా

### శతజయంతి ఉత్సవాల్లో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



## నేడు బీహార్ సిఎంగా మరోమారు నితీశ్ ప్రమాణం

### పదోసారి ప్రమాణం చేయబోతున్న నితీశ్

### ఎన్‌డిఎ నేతగా ఏకగ్రీవంగా ఎంపిక..గవర్నర్‌కు రాజీనామా

### నేటి ప్రమాణోత్సవానికి మోడీ, అమిత్ షా తదితరుల హాజరు



## సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన

- అదుపులోకి తీసుకున్న పోలీసులు





## పార్టీలో ఉంటూనే సొంతవారిపై పోస్టులు

- ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదు
- కార్యకర్తలకు బిజెపి చీఫ్ రామ్ హెచ్చరిక

## పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాలు రైతుల ఆర్థిక భద్రత, బలోపేతం కోసం..

సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన దేశవ్యాప్తంగా జరిగిన వెబ్‌కాస్ట్ సమావేశ సందర్భంగా రాజేంద్రనగర్‌లోని ఐ సి ఏ ఏ ఆర్ – నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ ( ఎన్ ఏ ఏ ఆర్ ఎం) వారి ఆహ్వానం మేరకు, అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఈ ప్రోగ్రాం కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రైతులతో ప్రత్యక్షంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ , రైతుల సంక్షేమం , అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకంతో రైతులకు ఆర్థిక భరోసా కల్పించిందన్నారు. మోడీ ప్రభుత్వం రైతాంగ అభివృద్ధి కార్యక్రమాల కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ వెబ్‌కాస్ట్ ప్రోగ్రాంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పిఎం కిసాన్ నిధులు విడుదల చేసిన మోడీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో విడుదల చేశారు. దేశవ్యాప్తంగా తొమ్మిది కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లకు పైగా నిధులు జమకానున్నాయి. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైంది. పీఎం కిసాన్ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది రైతు కుటుంబాలకు లబ్ది చేకూరుతోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో రూ.3.70 లక్షల కోట్లకు పైగా నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. భూమి వివరాలు ఖఓ–ఐఎ÷ూంబె పోర్టల్‌లో నమోదై ఉండి, బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ అయి ఉన్న రైతులకు పథకం ప్రయోజనాలు అందుతున్నాయి.

## ధాన్యంను దళారులకు అమ్ముకోవద్దు

కొనుగోళ్లు జరుగుతున్నాయని అన్నారు. రైతులు తమ ధాన్యం అమ్మకం కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎన్మన్‌బెట్ల గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఎన్మన్‌బెట్ల నుంచి తుంకుంట గ్రామం వరకు బీటీ రోడ్డు, గ్రామానికి విద్యుత్తు సబ్ స్టేషన్‌ను మంజూరు చేయాలని గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు మంత్రిని కోరారు. వీరమాయిని చెరువుకు గతంలో టెండర్లు తీసుకున్న కాంట్రాక్టర్‌ను రద్దు చేసి కొత్త కాంట్రాక్టర్‌కు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

## మహిళల హక్కుల బలోపేతానికి కృషి

ఎన్నో చట్టాలు ఉన్నా.. సమాజ పోకడల వల్ల కొన్నిసార్లు ఆచరణకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు తమ హక్కులు తెలుసుకోలేని పరిస్థితి కొన్నిసార్లు ఎదురవుతోందని అంటూ, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మహిళలకు విద్యా, ఉపాధి ఉద్యోగ, భద్రత విషయాల్లో ఎలాంటి ఫెసిలిటీస్ ఇవ్వాలి అన్న అంశాలపై చర్చించి నివేదిక రూపొందించాలని సూచించారు. మహిళా విధానము ఎలా ఉంటే బాగుంటుంది అనే అంశంపై రౌండ్ టేబుల్ కన్ఫరెన్స్ ద్వారా అభిప్రాయాలు తెలుసుకొని, ఇక్కడ వచ్చే సలహాలు, సూచన ప్రాతిపదికగా మరోసారి త్వరలో భారీ సదస్సును నిర్వహిస్తామని సీతక్క వెల్లడించారు. ÷న్నారులు, పిల్లలు, మహిళలు ఉపాధి విద్య అంశాల్లో ప్రభుత్వం ఇంకా ఏమి చేయాల్సి ఉందో తెలుసుకుంటామని చెప్పారు. ఎన్నో ఆటంకాలను చేదించి దేశ ప్రధానిగా ఈ దేశ అభివృద్ధిలో ముద్ర వేసిన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలు ఆత్మగౌరవంతో ఎదగాలనీ ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళల ఆర్థిక సాధికారత కోసం తమ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు చట్టాలు, విధానాలు తీసుకొచ్చుకునే విధంగా.. మీరిచ్చే సూచనలు సలహాలు ఉపయోగపడుతుందని, ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఒక చర్చ మాత్రమే కాదు..భవిష్యత్తు మహిళా విధానానికి పునాది వేసే చారిత్రక ఘట్టమని స్పష్టం చేశారు. సీనియర్ ఐఎఎస్ అధికారులు శైలజా రామయ్యర్, అనిత రామచంద్రన్, దివ్య , దాసరి హరిచందన లతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖ మహిళా ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## హిందూ మహిళలు మేల్కోవాలి

**న్యూఢిల్లీ,నవంబర్ 19( వెలుతురు):**

దేశంలో హిందూ మహిళల ఆస్తులపై గత కొన్నేళ్లుగా వివాదాలు చోటుచేసుకుంటున్న వేళ సుప్రీంకోర్టు కీలక సూచన చేసింది. హిందూ మహిళ ఆస్తి కోసం పుట్టింటివారు, అత్తింటి వారు కోర్టు మెట్లు ఎక్కుతున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళలు తమ మరణానంతరం ఆస్తిపై వివాదం లేకుండా ఉండాలంటే.. వారు బతికి ఉండగానే ఆస్తి ఎవరికి చెందాలనే విషయంలో స్పష్టంగా వీలునామా రాయాలని సూచించింది. మహిళకు పిల్లలు లేకపోతే ప్రస్తుత హిందూ వారసత్వ చట్టం ప్రకారం ఆమె ఆస్తి మొదటగా భర్త కుటుంబానికి వెళ్లే అవకాశం ఉంటుందని కోర్టు గుర్తుచేసింది. కానీ చాలా సందర్భాల్లో ఆస్తి విషయమై మహిళ పుట్టింటి వాళ్లకు, అత్తింటి వారికి మధ్య వివాదాలు చెలరేగుతున్నాయని పేర్కొంది. వివాహానంతరం మహిళ గోత్రం మారుతుందన్న సంప్రదాయ అంశాన్ని కూడా కోర్టు ప్రస్తావిస్తూ.. వివాహం తర్వాత మహిళపై ప్రధాన బాధ్యత భర్త కుటుంబానిదే అవుతుందని పేర్కొంది. కానీ పిల్లలు లేని మహిళల ఆస్తుల విషయంలో, విడాకులు తీసుకోకుండా భర్తకు దూరంగా ఉంటున్న మహిళల ఆస్తుల విషయంలో వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కారణంగా వారసత్వ హక్కుల్లో తలెత్తే సమస్యలు పరిష్కరించేందుకు ప్రీ?లిటిగేషన్ మిడియేషన్ (మధ్యవర్తిత్వం) తప్పనిసరి చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మధ్యవర్తిత్వంలో వచ్చే ఒప్పందాలను కోర్టు తీర్పు (డిక్రీ) గా పరిగణించాలని తెలిపింది. కొంతమంది న్యాయవాదులు ప్రస్తుత వారసత్వ చట్టంలోని సెక్షన్ 15(1)(బి) వివక్షాత్మకమని అభిప్రాయపడుతున్నారని, దాన్ని మార్చాలంటే చట్టసవరణ చేయాలని, అది పార్లమెంట్ చేయాల్సిన పని మాత్రమేనని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది.

## జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో గెలుపు

కార్యక్రమాలకు సంబంధించి చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు బీఆర్ఎస్ అండగా నిలిచిందన్నారు. సునీతాగోపీనాథ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల్లా పని చేశారన్నారు. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కాలికి బలపం కట్టుకొని తిరుగుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు.విషాదంలో ఉన్న హరీశ్‌రావు అంకితభావంతో పని చేశారని, స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపు కోసం అందరి కృషి చేద్దామన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉన్నా పూర్తి అండగా ఉంటామన్నారు. ఎవరికి సమస్య వచ్చినా తెలంగాణ భవన్‌కు రావొచ్చునన్నారు. డిసెంబర్‌లోగా సర్పంచ్, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశం ఉందని, స్థానిక ఎన్నికలు పూర్తి కాగానే బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేపడుతామన్నారు. బూత్‌లవారీగా పటిష్టంగా పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జూబ్లీహిల్స్‌లో 407 బూతుల్లో ఒక్కో బూత్‌కు 10 మంది చొప్పున పార్టీని పటిష్టం చేసుకోవాలన్నారు. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలని.. ప్రజా సమస్యలపై పోరాటం ఇప్పటి నుంచే మొదలుపెట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ చేయాలన్నారు. హరీశ్‌రావు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందన్నారు. జూబ్లీహిల్స్‌లో సాంకేతికంగా మాత్రమే కాంగ్రెస్ గెలుపని.. జూబ్లీహిల్స్‌లో నైతిక గెలుపు సునీత, బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. బీఆర్ఎస్ నేతలు అధైర్యపడాల్సిన అవసరం లేదని, పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 18వేల ఓట్లు మాత్రమే వచ్చాయని.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 75వేల ఓట్లు సంపాదించామని తెలిపారు. మైనారిటీల మద్దతు కోల్పోతున్నామని కాంగ్రెస్ గుర్తించిందని.. బీఆర్ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని, బీఆర్ఎస్‌ను చూసి కాంగ్రెస్ పార్టీ గడగడలాడిపోయిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ, మజ్లిస్ ఒక వైపు, బీఆర్ఎస్ పార్టీ ఒంటరి పోరాటం చేసిందన్న హరీశ్.. అధికార దుర్వినియోగంతో గెలిచిన విషయం రేవంత్‌రెడ్డికి తెలుసునన్నారు. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఓడిపోయినా తర్వాత ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిందన్నారు. త్వరలోనే మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తారని, తమను ఇబ్బంది పెట్టిన ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. కేటీఆర్, తలసాని సహా తామంతా కలిసి కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. జీహెచ్ఎంసీ, ఇతర ఎన్నికలకు సిద్ధంగా ఉందామని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# నక్సలైట్లు అడవుల్లో చస్తుంటే... అర్బన్ నక్సల్స్ పదవులు అనుభవిస్తున్నారు...

బుధవారం రోజున కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్ష, కార్యదర్శులు ఆపైస్థాయి నాయకుల సమావేశంలో పాల్గొనేందుకు హుజురాబాద్ విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియా అర్బన్ నక్సల్స్ గురించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ పై విధంగా స్పందించారు. బండి సంజయ్ ఏమన్నారంటే.... అధికారంలో ఉన్నా లేకున్నా మావోయిజానికి బీజేపీకి వ్యతిరేకం. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం అసాధ్యం. ప్రజలు హర్షించబోరని చెబుతూ వస్తున్నాం. ఈ రోజు అదే నిజమైంది. కానీ మావోయిస్టుల పేరుతో అమాయకులను బలి తీసుకున్నారు. అమాయక పిల్లలను రెచ్చగొట్టి వాళ్ల ప్రాణాలను బలిగొనడానికి ప్రధాన కారణం అర్బన్ నక్సల్స్ మాత్రమే. ఈరోజు చనిపోయిన కుటుంబాలకు ఏం జవాబు చెబుతారు? పిల్లలు చనిపోతే తల్లిదండ్రుల గుండె ఎంతగా శోకిస్తుందో, భర్త చనిపోతే భార్య, భార్య చనిపోతే భర్త ఎంత దు:ఖానికి గురవుతారో ఈ అర్బన్ నక్సల్స్ కు తెలియదా? నేను అర్బన్ నక్సలైట్ల విషయంలో చెప్పిన మాటకు కట్టుబడి ఉంటా. మీడియా, సోషల్ మీడియా ద్వారా రెచ్చగొడుతున్న అర్బన్ నక్సల్స్ అమాయక మావోయిస్టుల చావుకు మీరే బాధ్యత వహించాలి. ఈ అర్బన్ నక్సల్స్, పౌర హక్కుల సంఘం నాయకులను అడుగుతున్నా... పాలకులు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే, ప్రజలకు నష్టం జరిగితే ఉద్యమాలు చేయాలనే సిద్ధాంతం మీది కదా? మరి అట్లాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల్లో, కమిషన్ పోస్టుల్లో ఎట్లా భాగస్వాములు అయ్యారు? మహిళలకు నెలకు రూ.2500లు ఇస్తామన్నరు. వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామన్నారు. ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు అనేక హామీలిచ్చారు. ఇచ్చారా? అట్లాంటప్పుడు మీరు చేస్తున్నదేమిటి? అందుకే అర్బన్ నక్సల్స్ పైరవీలు చేస్తూ, ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆస్తులు కూడగట్టుకుంటున్నారని చెప్పిన. అదే మాటకు కట్టుబడి ఉన్నా. మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆర్థిక ప్రగతిలో భారత్ ను 4వ స్థానానికి చేర్చాం. విదేశాధి నేతలే మోదీకి సాష్టాంగ పడుతుంటే మీకు కన్పించదా? అడవులో అన్నలకు విజప్తి చేస్తున్నా.... అర్బన్ నక్సల్స్ మిమ్ముల్ని రెచ్చగొడుతున్నారు. వాళ్ల ఆస్తులు కూడగడుతూ పదవులు అనుభవిస్తున్నారు. వాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని కోరుతున్నా. అమిత్ షా ఒక్క మాట ఇస్తే తప్పరు. వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం. దయచేసి నక్సలైట్లంతా లొంగిపోవాలి. వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా సాయం అందిస్తున్నాం. సంతోషంగా జీవించవచ్చు. నక్సలిజాన్ని ఎవరు సమర్ధించినా వాళ్లు కూడా నేరస్తులే. మావోయిస్టులే తుపాకులు వదిలి జన జీవన స్రవంతిలో కలుస్తుంటే... అందుకు భిన్నంగా అర్బన్ నక్సల్స్ తుపాకులు పట్టండి, మావోయిస్టుల్లో చేరండి అంటే ఊరుకుంటామా? అది సమర్ధనీయమా? వారి విజతకే వదిలేస్తున్నా.

## పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలని సీఎం అన్నారు.

# ఢిల్లీ ఘటనతో దోషులుగా కశ్మీరీలపై అనుమానాలు

**శ్రీనగర్,నవంబర్ 19( వెలుతురు):**

కొంత మంది చేసిన ఉగ్రవాద చర్యలు కాశ్మీర్ లోయలోని నివాసితులందర్ని కించపరుస్తున్నాయని, అందరూ అనుమానిస్తున్నారని, కాశ్మీర్ నుంచి బయటకు వెళ్లిన వారితో మాట్లాడేందుకు ప్రజలు దూరంగా ఉంటున్నారని జమ్మూ కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఢిల్లీ ఎర్రకోట కార్ బ్లాస్ట్‌కు పాల్పడిన ఉగ్రవాదుల్లో చాలా మంది జమ్మూ కాశ్మీర్‌కు చెందిన వారే. వైద్యులుగా ఉంటూ ఉగ్రవాదానికి పాల్పడ్డారు. 2019లో ఉగ్రవాదం అంతా ఆగిపోతుందని చెప్పింది, కానీ జమ్మూ కాశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించిన తర్వాత కూడా ఏమీ జరగలేదని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితిని చూస్తే, ఎవరూ తమ పిల్లల్ని కాశ్మీర్ నుంచి బయటకు పంపాలని అనుకోరని, ప్రతీచోట ప్రజలు మమ్మల్ని అవమానిస్తున్నారని, కాశ్మీరీలను దూషిస్తున్నారని ఒమర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ ఘటనకు కొంత మంది బాధ్యులు, కానీ కాశ్మీరీలందర్ని బాధ్యులుగా చేసే వాతావరణం ఏర్పడిందని చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌లో రిజిస్ట్రేషన్ అయిన వాహనాన్ని నడపడం నేరంగా భావిస్తున్నారు. ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు ఘటన అనంతరం కశ్మీర్‌లోని వైద్యులు, దేశంలోని పలు విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న కశ్మీరీ విద్యార్థులను అనుమానంగా చూస్తుండటంపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తుల ఉగ్రవాద చర్యలకు కశ్మీరీ ప్రజలందరిని బాధ్యులను చేయడం సరికాదని, ఎక్కడ తమను బాధ్యులను చేస్తారోననే భయంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కూడా కశ్మీర్ ప్రజలు భయపడుతున్నారని అన్నారు. బాంబు పేలుళ్లు, పౌరలను చంపడం ఆగిపోలేదు. ఇవి ఆగాలి. కశ్మీర్‌లో ఎంతో రక్తపాతం చూశాం. ప్రస్తుత పరిస్థితుల్లో తమ పిల్లలను కశ్మీర్ బయటకు పంపేందుకు తల్లిదండ్రులెవరూ ఇష్టపడం లేదు. ప్రతిచోటా జనం కశ్మీరీలను అనుమానంగా చూస్తున్నారు. వారిపై బురద చల్లుతున్నారు' అని ఒమర్ అన్నారు. తాను జమ్మూకశ్మీర్ నెంబర్ ఉన్న వాహనంతో ఢిల్లీకి వెళ్లాలంటే ఎక్కడ ఆపి తనిఖీలు చేస్తారోనని భయపడుతున్నట్టు చెప్పారు. ఢిల్లీ పేలుడు ఘటనపై ఒమర్ అబ్దుల్లా తండ్రి, జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. వైట్ కాలర్ వైద్యులు ఈ మార్గాన్ని ఎందుకు ఎంచుకోవాల్సి వచ్చింది? దీనికి కారణం ఏమిటి? అని ప్రశ్నించారు. ఇందుకు బాధ్యులను ఈ ప్రశ్నలు అడగాలని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని అన్నారు. రెండు దేశాలు మరోమారు తమ సంబంధాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. స్నేహితులను మార్చవచ్చు కానీ పొరుగువారిని మార్చలేమంటూ మాజీ ప్రధాని వాజ్‌పేయి చెప్పిన మాటలనే తాను పునరావృతం చేయాలని అనుకుంటున్నానని పేర్కొన్నారు. దేశంలో మళ్లీ ఉగ్రదాడుల నేపథ్యంలో మరో ఆపరేషన్ సిందూర్ ఉంటుందేమోనని అన్నారు.

## నేడు బీహార్ సిఎంగా మరోమారు నితీశ్ ప్రమాణం

**పాట్నా, నవంబర్ 19( వెలుతురు):**

బిహార్‌లో నితీశ్ కుమార్ సారథ్యంలో ఎన్డీయే కొత్త ప్రభుత్వం గురువారం కొలువు తీరనుంది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగియనుండటంతో ముఖ్యమంత్రి పదవికి నితీశ్ కుమార్ బుధవారం సాయంత్రం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను సమర్పించారు. ఎన్డీయే సభ్యుల మద్దతు లేఖను గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని గవర్నర్‌ను కోరారు. ఇందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారు. నితీశ్ రాజీనామాను వెంటనే ఆమోదించారు. నితీశ్ వెంట గవర్నర్‌ను కలిసి వారిలో ఎల్‌జేపీఆర్‌వీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్, ఆర్ఎల్ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహ తదితరులు ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా బుధవారం ఉదయం నుంచి పాట్నాలో వేగంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. జేడీయూ ఎమ్మెల్యేలు సమావేశమై పార్టీ శాసనసభా పక్ష నేతగా నితీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ లెసిస్లేచర్ పార్టీ నేతలు సైతం సమావేశమై పార్టీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా తిరిగి కొనసాగించాలని నిర్ణయించారు. అనంతరం ఎన్డీయే సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దిలీప్ జైశ్వాల్, సామ్రాట్ చౌదరి, చిరాగ్ పాశ్వాన్, కేశవ్ ప్రసాద్ మౌర్య, విజయ్ కుమార్ సిన్హా, రాజు తివారి సహా ఎన్డీయేకు చెందిన 202 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఎన్డీయే లెజిస్లేచర్ పార్టీ నేతగా నితీశ్ కుమార్ పేరును సామ్రాట్ చౌదరి ప్రతిపాదించగా, ఎమ్మెల్యేలంతా బలపరిచారు. దీంతో నితీశ్ 10వ సారి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఈ సమావేశానంతరం నితీశ్ సారథ్యంలోని పలువురు నేతలు గవర్నర్‌ను కలుసుకున్నారు. మరోవైపు, నితీశ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాట్నాలోని గాంధీ మైదానంలో 20వ తేదీ మధ్యాహ్నం 11.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు. దీంతో బిహార్‌లో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. తదుపరి ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ ఖరారయ్యారు. ఈ మేరకు ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు.. తమ కూటమి నేతగా నీతీశ్‌ను ఎన్నుకున్నారు. జేడీయూ సుప్రీం నితీశ్ కుమార్ ఎన్డీయే (ఔఆం) నేతగా బుధవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన బిహార్ ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారానికి మార్గం సుగమమైంది.కొత్త మంత్రివర్గంలో బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా తిరిగి ఉప ముఖ్యమంత్రులుగా కొనసాగనున్నారు. ఈ మేరకు బీజేపీ ఎల్పీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే 243 స్థానాల్లో 202 స్థానాలు గెలుచుకుని అఖండ విజయం సొంతం చేసుకుంది. ఎన్డీయే ప్రధాన భాగస్వామ్య పార్టీ అయిన బీజేపీ 89 సీట్లు గెలుచుకుని బిహార్‌లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. ఆ తర్వాత స్థానంలో 85 సీట్లతో ఆర్జేడీ నిలిచింది. ఎన్డీయే కూటమిలోని ఎల్‌జేపీఆర్‌వీ 19 సీట్లు, హెచ్ఏఎం 5, ఆర్ఎల్ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి.

## పార్టీలో ఉంటూనే సొంతవారిపై పోస్టులు

**హైదరాబాద్,నవంబర్ 19( వెలుతురు):**

పార్టీ కార్యకర్తలకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వార్నింగ్ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు ఎవరైనా సరే ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం అని హెచ్చరించారు. టైమ్ కూడా ఇవ్వం అని, అవసరం అయితే జైలుకు పంపిస్తాం అని కార్యకర్తలతో అన్నారు. కొందరు తాము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిత్వంను అస్సలు చంపుకోవద్దని సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి రామచందర్ రావు విజ్ఞప్తి చేశారు. బీజేపీ సోషల్ మీడియా, లీగల్ సెల్ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడారు. 'పార్టీ కార్యకర్తలు ఎవరైనా ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం, టైమ్ కూడా ఇవ్వం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫేక్ అకౌంట్స్ ద్వారా బీజేపీపై పోస్టులు పెడుతున్నాయి. పార్టీ నేతలు ఒక మంత్రి దగ్గరకు వెళితే.. పిర్యాదు చేసేందుకు వెళ్లారని రాశారు. ఆ పేపర్ మీద రూ.5 కోట్ల పరువు నష్టం దావా వేశాం. మేము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారు. కేసులు పెట్టి జైలుకు పంపిస్తాం. ఇప్పటికే కేసులు పెట్టాం. పార్టీ మీద ఎవరు పోస్టులు చేసినా కౌంటర్ ఇవ్వండి. బీజేపీ చిల్లర రాజకీయాలకు భయపడదు. దమ్ముంటే ముందుకు వచ్చి మాట్లాడండి' అని రామచందర్ రావు అన్నారు. 'డబ్బులిస్తే ఏది పడితే అది రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఎవరిని ఉపేక్షించేది లేదు. యూట్యూబ్‌లో మాట్లాడుతున్నారు. ఒకరు దుబాయ్, మరొకరు అమెరికాలో ఉండి తిడుతున్నారు. మీరు ఇండియాకు రండి మీ సంగతి చెబుతాం. పార్టీ కార్యకర్తలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ నేతలు ఎవరిని ప్రోత్సహించినా, వాటిని ఫార్వర్డ్ చేసినా సిరియస్ యాక్షన్ ఉంటుంది. నా మీద కూడా ఫేక్ వార్తలు వస్తాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు వార్నింగ్ ఇస్తున్నా, మా మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేయకండి. సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి విజ్ఞప్తి చేస్తున్నాం.. మీ వ్యక్తిత్వంను చంపుకోవద్దని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కోరారు.

## సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన

**హైదరాబాద్,నవంబర్ 19( వెలుతురు):**

నాంపల్లిలోని సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. సింగరేణి సమస్యలను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో.. కవితతో పాటు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు తిప్పారపు సారయ్య సహా పలువురు నాయకులను నాంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. సింగరేణి భవన్‌ను కవిత ముట్టడిస్తుందన్న సమాచారంతో పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా.. పోలీసుల కళ్లుగప్పి ఆమె ఆటోలో సింగరేణి భవన్‌కు చేరుకుని ముట్టడికి ప్రయత్నించారు.

## తెలంగాణలో పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

వెలువడే అవకాశం ఉంది. అదే నెలాఖరులోపు పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తిచేసే వీలుంది. డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాల తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు మంత్రిమండలి నిర్ణయం నేపథ్యంలో ఈ ప్రక్రియపై రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టి సారించాయి. గురువారం 20వ తేదీ నుంచి ఈనెల 23 వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయించింది. 20న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పుల సవరణ, 21న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం, 23న తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ ఉంటుందని ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈమేరకు జిల్లా పంచాయతీ అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ చేశారు.సోమవారం మంత్రిమండలి భేటీలో 'స్థానిక' ఎన్నికలపై విస్తృతంగా చర్చ జరిగింది. రిజర్వేషన్ల అమలు, రాష్ట్ర హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలు, న్యాయనిపుణుల సలహాలపై పంచాయతీరాజ్‌శాఖ నివేదిక ఇవ్వగా దానిపై మంత్రులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈనెల 24న హైకోర్టులో విచారణ గురించి చెప్పారు. మార్చి 31లోపు పంచాయతీ ఎన్నికలను పూర్తి చేస్తేనే కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు.

# NPL-6కు అన్ని విధాలుగా సహకరిస్తా

- గ్రామీణ క్రీడాకారులకు ఎల్లవేళలా సహకారం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- ఈనెల 28 నుంచి జరిగే NPL-6 పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి



**నల్లగొండ వెలుతురు నవంబర్ 19:**

గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఎల్లవేళలా తాను సహకారం అందిస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు అన్నారు, నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో ఈ నెల 28 నుంచి డిసెంబర్ 12 వరకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే NPL-6 పోస్టర్ ను నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో పాటు నిర్వాహకులతో కలిసి మంత్రి బుధవారం సెక్రటేరియట్లో ఆవిష్కరించారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టోర్నమెంట్ కు అన్ని విధాలుగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు, ఇలాంటి క్రీడలు గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు, నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడానికి ఇలాంటి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు క్రీడాకారులంతా ఈ టోర్నమెంట్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు టోర్నమెంట్ పాల్గొనే విజేతలకు మొదటి బహుమతిగా Rs.2,22,222, ద్వితీయ బహుమతి గా Rs. 1,11,111అందచేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఆంగోతు ప్రదీప్ నాయక్,కేసాని వేణుగోపాల్ రెడ్డి, నిర్వాహకులు బోనగిరి ప్రభాకర్,ముత్తినేని నాగేశ్వరరావు,పాలకూరి శ్రీధర్, గంజి గిరి,కోమటిరెడ్డి శేఖర్ రెడ్డి,సాయి,చిన్ని రంగ, మధు,నవీన్ రెడ్డి నాని తదితరులు పాల్గొన్నారు.

## "గరీబీ హటావో" నినాదంతో పేదల గుండెల్లో నిలిచిన మహనీయురాలు ఇందిరాగాంధీ

- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 19:**

భారత మాజీ ప్రధాని,ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా పీవీ మార్గ్ లోని ఆమె విగ్రహానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలను, ఆమె ధైర్యసాహసాలు మరియు దార్శనికతను గుర్తుచేసుకున్నారు. ప్రపంచ వేదికపై భారతదేశ ఖ్యాతిని పెంచడంలో ఆమె కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం ఆమె ప్రవేశపెట్టిన 20 సూత్రాల పథకం, బ్యాంకుల జాతీయీకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని తెలిపారు. "గరీబీ హటావో" అనే నినాదంతో ఆమె ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని, కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ ఆశయ స్ఫూర్తికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం 20లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తోందని తెలిపారు. ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున ఇస్తూ,మహిళ పేరు మీద పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాని తెలిపారు. దేశాభివృద్ధి కోసం, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆమె చేసిన కృషి ప్రస్తుత తరానికి మరియు నాయకులకు ఎల్లప్పుడూ ప్రేరణగా ఉంటుందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆబ్కారీ గజిటెడ్ సంఘ ఎన్నికకై సభ్యత్వ నమోదు కార్యక్రమం



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 19:**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున నాంపల్లి లోని ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలోని గెజిటెడ్ అధికారులకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టి.జీ.ఓ ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ మరియు టి.లక్ష్మణ్ గౌడ్ లు అబ్కారీ శాఖ అడిషనల్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి , జాయింట్ కమిషనర్ సురేష్ రాథోడ్‌తో నమోదు చేయించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎక్సైజ్ శాఖ లోని గెజిటెడ్ అధికారులు సీ.ఐ స్థాయి నుండి అదనపు కమిషనర్ వరకు అందరూ సభ్యత్వాన్ని తీసుకోవాలని ప్రతి సంవత్సరం ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని త్వరలోనే అందరు అధికారులను సమావేశపరిచి రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల సంఘం ఎన్నికలు నిర్వహిస్తామని తెలియజేశారు, తమ బాధ్యతగా గెజిటెడ్ అధికారులు సభ్యత్వాన్ని తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టి.జి. ఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం. బి. కృష్ణ యాదవ్, టి.జి. ఓ కేంద్ర సంఘ సభ్యులు డా.హరికృష్ణ, ఎక్సైజ్ అధికారులు MPR చంద్ర శేఖర్, శ్రావణ్ కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐ బొమ్మ రవికి పోలీస్ కస్టడీ

- ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి



**హైదరాబాద్,నవంబర్ 19(వెలుతురు):**

పైరసీ సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్టైన తరవాత పోలీసులు కస్టడీ కోరారు. ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు రవి కస్టడీకి అనుమతిస్తూ హైదరాబాద్ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి ఐబొమ్మ రవిని కస్టడీలోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించనున్నారు. పైరసీ మాఫియాకు సంబంధించిన వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు.వారం రోజుల పాటు ఇమంది రవిని కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో సైబర్ క్రైమ్ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న జడ్జి.. రవిని ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి అనుమతించారు. కస్టడీ విచారణలో మరిన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసుపై ఈడీ దృష్టి సారించింది. తెలుగు రాష్టాల్లో్ సంచలనం సృష్టించిన పైరసీ మూవీ రాకెట్ ఐబొమ్మ కీలక సూత్రధారి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు గత శనివారం కూకట్‌పల్లిలో అరెస్టు చేశారు. ఓటీటీ వేదికల్లోని కంటెంట్ సహా కొత్తగా రిలీజ్ అయిన సినిమాలు పైరసీ చేస్తూ సినీ పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగించాడు. గత ఏడేళ్లుగా ఐ బొమ్మ, బప్పం, ఐవిన్, ఐరాధ టీవీ పేర్లతో వెబ్‌సైట్‌లు నిర్వహించాడు.


## లిఫ్ట్‌లో ఇరుక్కుని బాలుడు మృతి

**హైదరాబాద్,నవంబర్ 19( వెలుతురు):**

నగరంలోని ఎల్లారెడ్డిగూడలో విషాద ఘటన చోటుచేసుకుంది. కీర్తి అపార్ట్‌మెంట్స్‌లో లిఫ్ట్‌లో ఇరుక్కొని బాలుడు మృతి చెందాడు. అపార్ట్‌మెంట్ అయిదో అంతస్తులో నివాసం ఉండే నరుసు నాయుడు చిన్న కుమారుడు హర్షవర్ధన్ (5) మధురానగర్‌లోని శ్రీనిధి పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం పాఠశాల నుంచి తల్లి, సోదరుడితో పాటు ఇంటికి వచ్చిన బాలుడు లిఫ్ట్‌లో అయిదో అంతస్తులోకి వెళ్లాడు. తిరిగి కిందికి దిగుతున్న క్రమంలో 4, 5 అంతస్తుల మధ్య లిఫ్ట్‌లో ఇరుక్కుపోయాడు. వెంటనే బాలుడిని బయటకు తీయగా.. అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. బంజారాహిల్స్‌లోని ఆసుపత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. బాలుడి మృతితో అపార్ట్‌మెంట్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి

## హిడ్మాను చంపి..ఎన్‌కౌంటర్ అంటారా

- మావోయిస్టులపై దాడులను వెంటనే ఆపాలి
- సిపిఐ నేత కూనంనేని డిమాండ్



**హైదరాబాద్,నవంబర్ 19( వెలుతురు):**

మావోయిస్టు అగ్ర నేత హిడ్మాను చంపి.. దాన్ని ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరిస్తున్నారని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. మావోయిస్టులపై జరుగుతున్న ఎన్‌కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ.. మావోయిస్టుల ఎన్‌కౌంటర్ల అంశంపై చర్చించేందుకు గురువారం నాడు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిడ్మా కోరితే ఆశ్రయం ఇచ్చే వాళ్లమని అన్నారు. అతన్ని తానే డీజీపీకి సరెండర్ చేయించేవాడిని అని పేర్కొన్నారు. హిడ్మాను చంపి ఎన్‌కౌంటర్ అని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి సమస్యలు తెలుసుకోవాలని కూనంనేని సూచించారు. ఇలా చంపడం సరికాదని.. అరెస్టు చేసి చట్టం ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే విచారణకు ఆదేశించాలని అన్నారు. దేవ్‌జీ కూడా పోలీసుల చెరలో ఉన్నట్లు తెలుస్తోందని.. అసలు పోలీసుల చెరలో ఎంతమంది ఉన్నారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 2026 మార్చి నాటికి మావోయిజం లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇదేమైనా యుద్ధమా అని ఆయన ప్రశ్నించారు. దండకారణ్యంలో విలువైన ఖనిజ సంపద కోసమే ప్రభుత్వం మావోయిస్టులను హతమారుస్తుందని ఆరోపించారు. ఏకపక్ష కాల్పులను కూడా బండి సంజయ్ ఎన్‌కౌంటర్‌గా చెప్పడం దారుణమని మండిపడ్డారు. హింసను వీడి, శాంతియుత పరిష్కారాల దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని సూచించారు.

## హిడ్మాను పట్టుకుని కాల్చారు

- మావోలు పోలీసుల ముందు లొంగిపోవాలి
- మాజీ మావోయిస్ట్ జంపన్న కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్,నవంబర్ 19( వెలుతురు):**

పోలీస్ ఎన్‌కౌంటర్లో నిన్న మృతి చెందిన మావోయిస్ట్ నేత హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారని మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు జంపన్న ఆరోపించారు. ఈ అంశంపై జంపన్న మాట్లాడుతూ.. ఎన్‌కౌంటర్ తీరు పూర్తిగా పట్టుకుని కాల్చినట్లుగానే ఉందన్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో మావోయిస్టులు అడవుల్లో ఉండి ప్రాణాలు కోల్పోకండని జంపన్న మావోలకు హితవు పలికారు. 'పోలీసులు ముందు లొంగిపోవడం అవమానకరం ఏమి కాదు.. ప్రజల్లో ఉండి ప్రజలకోసం పోరాటం చేయొచ్చని,ప్రాణాలతో ఉండడం చాలా ముఖ్యం అన్నారు. మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీలో తాను 17 ఏళ్ళ పాటు పని చేశానని, మావోయిస్టు పార్టీ ఇప్పుడు పూర్తిగా క్షీణించిందని ఆయన అన్నారు. భద్రత దళాలకు ఇన్‌ఫార్మార్ వ్యవస్థ గతం కంటే భారీగా పెరిగిందని, మరో వైపు మావోయిస్టులకంటే పోలీసులకు టెక్నాలజీ, అత్యాధునిక ఆయుధాలు ఉన్నాయని జంపన్న చెప్పారు. 'హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారు.. ఇది బూటకపు ఎన్‌కౌంటర్. ఎదురు కాల్పులు జరిగినట్లు ఎక్కడా ఆనవాళ్లు లేవు. ఏపీలో ఎవరినైనా చంపాలనుకుంటే అంతమంది మావోయిస్టులు యాక్షన్ చేయరు. ఏదైనా టార్గెట్‌లో యాక్షన్ చేయాలి అంటే ఐదు మందికి మించి ఉండరు. పదుల సంఖ్యలో యాక్షన్ అనేది పార్టీ అనుమతించదు. ఈ ఎపిసోడ్‌లో మధ్యవర్తిత్వం చేసిన వారు మోసం చేసినట్లు కనిపిస్తుందని జంపన్న వ్యాఖ్యానించారు. పార్టీలో హిడ్మాకు మంచి గుర్తింపు ఉంది. యాక్షన్ చేయడంలో హిడ్మా దిట్ట. నేను కేంద్ర కమిటీలో ఉన్న సమయంలో పలు సందర్భాల్లో హిడ్మాతో నాకు పరిచయం ఉంది. హిడ్మా యాక్షన్లో ఉన్నాడు అంటే.. సక్సెస్ చేసుకొనే వస్తాడు అనే నమ్మకం పార్టీలో ఉంది. యాక్షన్ చేయాలి అంటే ఒక వ్యక్తి నిర్ణయం ఉండదు. పార్టీ నాయకత్వం నిర్ణయం ప్రకారమే యాక్షన్ చేయాల్సి ఉంటుంది.హిడ్మా తరువాత మావోయిస్టు పార్టీ కనుమరుగైందనేది నేను నమ్మను. ఇక కేంద్ర కమిటీలో దేవ్ జీ , గణపతి, పల్లా రాజిరెడ్డి, గణెళిష్, సాగర్, జనార్ధన్ తోపాటు ఇంకా కేంద్ర కమిటీలో ఉన్నారు. ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, బీహార్, మధ్య ప్రదేశ్‌లో ఇంకా మావోయిస్టులు సాయుధ పోరాటం చేస్తున్నారు.' అని జంపన్న ఆంధ్రజ్యోతితో తన అభిప్రాయాల్ని పంచుకున్నారు.

## గ్యాంగ్‌స్టర్ అన్మోల్ బిష్ణోయ్‌కు 11 రోజుల ఎన్ఐఏ కస్టడీ

### ఢిల్లీలోని పాటియాలా హౌస్‌కోర్టు ఆదేశం




**న్యూఢిల్లీ,నవంబర్ 19( వెలుతురు):**

ఎన్‌సీపీ నేత బాబా సిద్ధిఖీ హత్యకేసుతో సహా పలు కేసుల్లో వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ అన్మోల్ బిష్ణోయ్ ను 11 రోజుల ఎన్ఐఏ కస్టడీకి ఢిల్లీలోని పాటియాలా హౌస్‌కోర్టు బుధవారంనాడు అప్పగించింది. అన్మోల్‌ను అమెరికా డిపోర్ట్ చేయడంతో అక్కడి నుంచి భారత్‌కు తరలించారు. అన్మోల్‌ను తీసుకువచ్చిన విమానం ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉదయం ల్యాండ్ అయిన వెంటనే అతన్ని ఎన్ఐఏ అదుపులోకి తీసుకుంది. పాటియాలా హౌస్ కోర్టు ముందు హాజరుపరిచింది. బిష్ణోయ్ క్రైమ్ సిండికేట్‌లో అన్మోల్ పాత్రను ఎన్ఐఏ తరపు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాహుల్ త్యాగి కోర్టుకు వివరించారు. ఈ నెట్‌వర్క్‌లో అన్మోల్ కీలక సభ్యుడని, 2022 నుంచి పరారీలో ఉన్నాడని, ప్రస్తుతం జైలులో ఉన్న లారెన్స్ బిష్ణోయ్ నడుపుతున్న టెర్రర్ గ్యాంగ్‌స్టర్ సిండికేట్‌లో అరెస్టయిన 19వ నిందితుడని తెలిపారు. టెర్రర్ గ్రూప్ ఆపరేషన్లకు అందుతున్న నిధులు, ఇతర సభ్యులను గుర్తించడం సహా విస్తృత స్థాయి సమాచారం వెలికితీసేందుకు అన్మోల్‌ను కస్టడీలోకి తీసుకుని విచారణ చేయాల్సి ఉంటుందని అన్నారు. కాగా, అన్మోల్‌పై రాజస్థాన్, పంజాబ్, మహారాష్ట్రలో 31 కేసులు నమోదయ్యాయి. ముంబైలో సంచలనం సృష్టించిన బాబా సిద్ధిఖీ హత్య కేసు నిందితులతో అన్మోల్ సంప్రదింపుల సాగించినట్టు ఎన్ఐఏ గుర్తించింది. 2022లో పంజాబీ గాయకుడు సిద్ధూమూసేవాలా హత్య కేసులోనూ అతను అభియోగాలను ఎదుర్కొంటున్నాడు. ఆయనపై రూ.10 లక్షల రివార్డును కూడా ఎన్ఐఏ ప్రకటించింది. ఈ ఏడాది ప్రారంభంలో అమెరికాలో అన్మోల్ పట్టుబట్టాడు. ఈనెల 18న అతనిని యూఎస్ బహిష్కరించింది.

### లొంగుబాటుకు ఎన్నో అవకాశాలు ఇచ్చాం: బండి

**కరీంనగర్,నవంబర్ 19( వెలుతురు):**

నక్సలైట్లు అడవుల్లో చనిపోతుంటే.. అర్బన్ నక్సల్స్ పదవులు అనుభవిస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు తీవ్రంగా వ్యాఖ్యానించారు. అమాయక నక్సలైట్లను రెచ్చగొట్టి వాళ్ల చావులకు కారకులయ్యారని విమర్శించారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఆయన మాట్లాడారు. నక్సల్స్ లొంగిపోవాలని పదేపదే కేంద్రం హెచ్చరిస్తూ వచ్చిందన్నారు. వారు జనజీవన స్రవంతిలో కలిస్తే మంచి భవిష్యత్ ఉండేదన్నారు. కానీ కొందరు పెడచెవిన పెట్టారని అన్నారు. నక్సలైట్లు చనిపోతే వాళ్ల తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల గుండెకోత మీకేం తెలుసు? నక్సలైట్ల తుపాకీని సమర్థించిన వారు కూడా నేరస్థులేనని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాది మాటంటే మాటే. మార్చిలోపు మావోయిజాన్ని పూర్తిగా అంతమొందిస్తాంఅని బండి సంజయ్ అన్నారు. ఆ మేరకు నక్సలిజం అంతం అవుతుందన్నారు. వారికి ప్రజల మద్దతు లేదన్నారు.

## వచ్చే దసరా నాటికి ఉప్పల్ కారిడార్

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి





**హైదరాబాద్,నవంబర్ 19( వెలుతురు):**

ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు 2026 దసరా నాటికి కచ్చితంగా పూర్తిచేస్తామని రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అందుకు అనుగుణంగా ఆర్అండ్‌బీ, నిర్మాణ సంస్థను మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న గతుకుల రోడ్డు మార్గంలో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఇటీవల అధికారులతో సమీక్ష నిర్వహించి మంత్రి.. వెంటనే బీటీ రోడ్డు పనులు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ఉప్పల్ – వరంగల్ మార్గంలో అధికారులు ఇప్పటికే బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఉప్పల్ – వరంగల్ మార్గంలో ప్రయాణించే వారికి, మేడారం వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. మొత్తం 5.5 కి.మీ గాను 1.5కి.మీ రోడ్డు నిర్మాణం పూర్తయిందన్నారు. మేడారం జాతర ప్రారంభమయ్యే నాటికి బీటీ రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం, రాజకీయాలకు అతీతంగా 2026 దసరా నాటికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రారంభిస్తామని పునరుద్ఘాటించారు.

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

- తాజాగా తులంపై 100 పెరుగుదల



**హైదరాబాద్,నవంబర్ 19( వెలుతురు):**

బంగారం ధరలు కొనుగోలుదారులకు మళ్లీ షాక్ ఇచ్చాయి. ధరలు తగ్గినట్టే తగ్గి మరోసారి పైకి కదిలాయి. మార్కెట్‌లో మంగళవారం ధర భారీగా దిగివచ్చినప్పటికీ తాజాగా బుధవారం మళ్లీ పెరిగింది. డిమాండ్ బలంగా ఉండడంతో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ధర పెరిగినట్లుగా ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. 24 క్యారెట్ల బంగారంపై రూ.1500 పెరిగి తులానికి రూ.1,27,300కి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1500 పెరిగి తులానికి రూ.1,26,700కి చేరుకుంది. అదే సమయంలో వెండి ధర సైతం భారీగానే పెరిగింది. రూ.4వేలు పెరిగి కిలోకు రూ.1.60లక్షలకు ఎగిసింది. దాంతో మూడురోజుల తర్వాత ధరలు బులియన్ మార్కెట్‌లో ధరల తగ్గుదలకు బ్రేక్ పడినట్లయ్యింది. యూఎస్ లేబర్ మార్కెట్‌లో బలహీనమైన సంకేతాలు వడ్డీ రేట్ల తగ్గింపు ఆశలను సజీవంగా ఉంచాయని విశ్లేషకులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా స్పాట్ గోల్డ్ వరుసగా రెండో సెషన్‌లో పెరిగాయి. ఔన్స్‌కు 1.14 శాతం పెరిగి 4,114.01 డాలర్లకు చేరుకుంది. ఔన్సుకు వెండి ధర 3.09 శాతం 52.26 డాలర్లకు పెరిగింది. బుధవారం రాత్రి ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ అక్టోబర్ సమావేశం వివరాలు వెల్లడికానుండగా.. పెట్టుబడిదారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని.. దాంతో స్పాట్ గోల్డ్ 4,084 డాలర్ల కంటే ఎక్కువగా ట్రేడ్ అవుతోందని తెలిపారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో బంగారం ధరలను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.1,24,860 ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,14,450 పలుకుతున్నది. ఇక కిలో వెండి రూ.1.76లక్షల వద్ద ట్రేడవుతున్నది.

# సంపాదకీయం..

# కాలం గర్భంలోకి మావోయిస్ట్ పార్టీ !

మావోయిస్టుల చరిత్ర ముగిసినట్లుగానే భావించాలి. ఉవ్వెత్తున ఎగిసిన పీపుల్స్‌వార్ ఇప్పుడు గతచరిత్రగా మిగిలిపోయింది. ప్రజలతో సంబంధాలు, ప్రజల సమస్యలపై పోరాటం ఉన్నంత వరకు వారు బలంగా ఉన్నారు. ప్రజల అండదండ ఉన్నంత వరకు ఉద్యమం బలంగా సాగింది. కానీ కేవలం అడవికే పరిమితమై, ప్రజలకు దూరమైన నేపథ్యంలో వారికి అండదండలు కరువయ్యాయి. కొండపల్లి సీతారామయ్య మొదలు, గణపతి వరకు పీపుల్స్‌వార్ ఉండగా బలమైన విప్లవపార్టీగా వెలుగొందింది. అలాగే గ్రామస్థాయిలో ప్రజల మన్ననలు పొందింది. ప్రజల సమస్యలపై నిలదీసేలా ఉద్యమాన్ని నిర్మించింది. రాజకీయ నాయకులు గ్రామాలకు వెళ్లాలంటేనే భయపడేలా చేసింది. భూకమందులు పారిపోయి పట్టణాలకు చేరారు. రైతులకు అండగా నిలిచారు. మొత్తంగా సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడం, వారికి మేం అండగా ఉన్నామని చెప్పడం ద్వారా బలమైన విప్లవపార్టీగా నిలిచింది. కానీ ప్రజలతో దూరం అయినందున క్రమంగా పార్టీ బలహీనపడుతూ వచ్చింది. అంతెందుకు మావోయిస్ట్ పార్టీగా మారిన తరవాతనే దాని పతనం ప్రారంభమయ్యింది. గ్రామాల్లో మొదలు పట్టణాల్లో కూడా మావోలు దందాలు మొదలు పెట్టారు. కేవలం దందాలు చేసి బెదరించుకునే బ్యాచ్‌గా మారింది. పట్టణాల్లో మావో అగ్రనేతల విలాసాలు బయట పడ్డాయి. పోలీసులకు దొరికిపోయారు. కొందరు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఇలా ఆ పార్టీలో కల్చర్ మారింది. ప్రజల పక్షాన పోరాడాలన్న లక్ష్యం పోయింది. దీనికితోడు ప్రపంచం మారుతోంది. అడవుల్లో ఉండి పోరాడేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఎవరికి వారు తమ కెరీర్



కోసం చదువులను కొనసాగించారు. ఒకప్పుడు డాక్టర్లు, ఇంజనీర్లు వంటి వారు పీపుల్స్‌వార్‌కు ఆకర్శితులయ్యారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు.ఎసిద్దాంతాలకు ఆకర్శితమై పోరాడే వారు లేరు. ప్రజలు ఏదో పనిచేసుకుని బతికేందుకే సిద్దంగా ఉన్నారు. విదేశీ విద్య అందుబాటులోకి రావడంతో యువత విదేశాల బాట పట్టింది. ఇలా రిక్రూట్‌మెంట్లు ఆగిపోయాయి. ఉన్నవారు అడవులకు పరిమితం అయ్యారు. అలాగే పోలీస్ నిర్బంధం వల్ల పార్టీ విస్తరణ అన్నది లేకుండా పోయింది. మొత్తంగా ఒకప్పుడు పీపుల్స్‌వార్‌గా ఉన్న పార్టీ క్రమేణా ప్రాభవం కోల్పోయి మావోయిస్ట్ పార్టీగా మరింత పతనం అయ్యింది. అగ్రనేతల దూరదృష్టి లోపం, విభేదాలు, లొంగుబాట్లు ఇలా అంతా కలసి నిర్వీర్యం అయ్యింది. దీనికితోడు పోలీస్ నిర్బంధం పెరిగింది. గతంలో కూడా నిర్బంధం ఉన్నా ప్రజలు తమ కడుపులో పెట్టుకుని దాచుకున్నారు. ఇకపోతే నమ్ముకున్న గిరిజనులను ఇన్‌ఫార్మర్ల పేరుతో మట్టుపెట్టారు. కితాతక హత్యలకు పాల్పడ్డారు. గొడ్డలితో నరికి వేయడం,కాళ్లూ చేతులు నరకడం వంటి కిరాతక చర్యలకు పాల్పడ్డారు. పోలీసులు ఎంతగా హింసకు పాల్పడ్డారో అంతకు మించి అన్నట్లుగా నక్సల్స్ హింససాగింది. వారి పతనావస్థకు ఇవన్నీ కారణాలుగానే చూడాలి. తాజాగా హిడ్మా ఎన్‌కౌంటర్‌తో అగ్రనేతలంతా మట్టికరిచినట్లే. కొందరు లొంగిపోయారు. మరికొందరు నేలకొరిగారు. ఇటీవల మల్లోజుల తదితర అగ్రనేతలు లొంగిపోవడం కూడా ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకునేందుకే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఇన్నేళ్ల సుదీర్ఘ పోరాటంలో మావోయిస్టులు సాధించిందేమీ లేదు. వేలాదిమందిని వారు పొట్టన పెట్టుకున్నారు. అలాగే వేలాదిమంది మావోలు కూడా మృత్యువాత పడ్డారు. చివరకు ఉద్యమపార్టీ సాధించింది సున్నా అనే చెప్పాలి. మారేడిమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు ఐదుగురు చనిపోయిన క్రమంలో ప్రతి ఒక్కరూ అవలోకన చేసుకోవాలి. అడవుల బాట పట్టిన మావోల కారణంగా ఎందరో జీవితాలు నాశనం అయ్యాయి. ఎందరో తమ వృత్తిని, చదువును వదిలి పోరాటంలో దూకడంతో కుటుంబాలను రోడ్డున పడేశారు. వందలాదిమంది తల్లిదండ్రులకు గర్భశోకం మిగిల్చారు. తాజాగా మారేడిమిల్లిలో జరిగిన హిడ్మా ఎన్ కౌంటర్‌లో తప్పించుకున్న ఆరుగురు కూడా హతమయ్యారని అధికారులు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జీ ఎన్‌కౌంటర్‌లో మరణించాడని వస్తున్న సమాచారాన్ని పోలీసులు ఖండించారు. అయితే పోలీసులు పట్టుబట్టి అడవులను జల్లెడ పడుతున్నారు. దీంతో వారు తప్పించుకునే పరిస్థితి లేకుండా పోయింది. అందుకే పోలీస్ తూటాలకు నేలకొరగక తప్పడం లేదు. పీపుల్స్‌వార్ ఒక సిద్దాంతం కోసం ఆవిర్భవించింది. ఒక నిబద్దతో పనిచేసింది. ప్రజల సమస్యలపై పోరాటం, రాజకీయ అవినీతిపై నిక్కచ్చిగా పోరాడింది. ప్రజలకు అండగా నిలిచింది. పెత్తందార్ల భరతం పట్టింది. అక్రమాలను నిలదీసింది. భూస్వామ్య విధానాలపై పోరాడింది. కానీ అవేవీ ఇప్పుడు నిలవలేదు. పీపుల్స్‌వార్ ఉన్నంత కాలం గ్రామస్థాయిలో కొంత భయం ఉండేది. ఎక్కడ వారికి తెలిస్తే తమను చంపేస్తారేమో అన్న భయం ఉండేది. అయితే ఇన్నేళ్ల పోరాటంలో ఏం సాధించా రన్నది ప్రశ్న. ఈ ప్రశ్న ప్రతి ఒక్కరూ వేసుకోవాలి. పాటలు, రెచ్చగట్టే ప్రసంగాలతో అప్పట్లో మావోల్లో చేరడానికి చాలామంది వచ్చేవారు. పశువుల కాపరులు కూడా దళాల్లో చేరారు. ఇప్పుడా పరిస్థితి లేదు. రాజ్యం ఎప్పుడూ బలవంతమనైదని గుర్తించాలి. ప్రజల అండకూడా లేకపోవడంతో మావోల అణచివేత ప్రభుత్వాలకు సులువుగా మారింది. కాలానుగుణంగా టెక్నాలజీ మారింది. యువత కెరీర్ కోసం దేశం విడిచి పోతున్నారు. చదువుకోకుండా మావోల్లో చేరేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఈ పరిణామాలన్నీ మావోలు బలహీనపడడానికి కారణం అయ్యాయి. వెరసి మావోయిస్టులను ఏరిపారేయడం ప్రభుత్వాలకు సులువుగా మారింది. ఇకపోతే ఆధునిక కాలంలో మారిన పరిస్థితుల్లో మావోల పాత్ర కూడా లేకుండా పోయింది. అందుకే క్రమేపీ వారి ప్రాబల్యం తగ్గడంతో పాటు, అంతర్థానానికి కారణమయ్యింది. అందుకే వారి పోరాటాలకు ఆదరణ లేకుండా పోయింది. నిజానికి వారు పోరాడుతున్నది కూడా ఏమీ లేదు. అలాంటప్పుడు వారు అడవుల్లో ఇంకా ఉండడం దండగ. ఉన్నవారు లొంగిపోతే ప్రాణాలైనా దక్కుతాయి. అడవిలో ప్రశాంతత ఉంటుంది. సిద్దాంతలకు విలువ లేనప్పుడు అది ఏ పార్టీ అయినా పతనం కావాల్సిందే. రాజకీయ పార్టీ అయినా, పీపుల్స్ పార్టీ అయినా చరిత్రలో కనుమరుగు కావాల్సిందే. ఇప్పుడు అదే జరుగుతోంది.

## బంగ్లా న్యాయప్రక్రియ సక్రమంగా లేదు

**- హసీనా కుమారుడు సాజీబ్ వాజెడ్ జోయ్**



**ఢాకా,నవంబర్19( వెలుతురు):**

బంగ్లా న్యాయ పక్రియను బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజీబ్ వాజెద్ జోయ్ తీవ్రంగా వ్యతిరేకించారు. తన తల్లి పట్ల బంగ్లా సర్కారు సరైన రీతిలో ప్రవర్తించడం లేదన్నారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజీబ్ వాజెద్ జోయ్ మీడియాతో మాట్లాడారు. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనాను అప్పగించాలని ఇటీవల బంగ్లాదేశ్ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో హసీనా కుమారుడు సాజీబ్ మాట్లాడుతూ బంగ్లా న్యాయ పక్రియను ఆయన వ్యతిరేకించారు. తన తల్లి పట్ల బంగ్లా సర్కారు సరైన రీతిలో ప్రవర్తించడం లేదన్నారు. సరిహద్దు వెంట ఉగ్రవాదం పెరుగుతున్నట్లు కూడా సాజీద్ భారత్‌ను హెచ్చరించారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. భారత్ తన తల్లికి ఆశ్రయం కల్పించినందుకు ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే తన మాతృమూర్తిని చంపేందుకు మిలిటెంట్లు ఎ÷-లాన్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. షేక్ హసీనా అప్పగింతపై వచ్చిన అభ్యర్థనను వాజిద్ తిరస్కరించారు. తప్పుడు రీతిలో తన తల్లిపై కేసులు పెట్టారని ఆయన ఆరోపించారు. సుమారు 17 మంది జడ్జీలను తొలగించి విచారణ కొనసాగించారని, పార్లమెంట్ ఆమోదం లేకుండానే చట్టాలను సవరించారని, డిఫెన్స్ అటార్నీలను కోర్టుకు రానివ్వలేదని అన్నారు. అప్పగింత కోసం బంగ్లాదేశ్ చేసిన రిక్వెస్టు భారతీయ అధికారులు తిరస్కరిస్తారని భావిస్తున్నట్లు చెప్పారు. మా అమ్మ ప్రాణాలను భారత్ రక్షించిందని, ఒకవేళ ఆమె బంగ్లాదేశ్‌ను వీడిచిపెట్టకుంటే, మిలిటెంట్లు ఆమెను చంపేవాళ్లు అని అన్నారు. హసీనా ప్రభుత్వం సమయంలో అరెస్టు చేసిన వేల మంది ఉగ్రవాదులను యూనుస్ ప్రభుత్వం రిలీజ్ చేసినట్లు ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం లష్కరే తోయిబా స్వేచ్ఛగా ఆపరేట్ చేస్తున్నట్లు చెప్పారు. బంగ్లా ఉగ్రవాదం పట్ల ప్రధాని మోదీ తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోందన్నారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న చలితీవ్రత

**- ఏజెన్సీలో మరింత పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

**హైదరాబాద్,నవంబర్19( వెలుతురు):**

రాష్ట్రంలో చలిగాలుల తీవ్ర పెరుగుతోంది. దీనికితోడు రాత్రపూట చలి పెరిగింది. ఏజెన్సీ జిల్లాల్లో చలి పంజావిసురుతోంది. కొన్ని జిల్లాలలో వచ్చే రెండు రోజులు తీవ్రమైన చలి గాలులు వీస్తాయని వాతావరణశాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్‌లో ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు పేర్కొన్నది. ఆదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆసిఫాబాద్, కుమ్రంభీం, నిర్మల్ జిల్లాలతోపాటు మరో ఐదు జిల్లాలలో తీవ్రమైన చలిగాలులు వీచే అవకాశం ఉన్నదని తెలిపింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-యూలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 6.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.8 డిగ్రీలు, రాజన్నసిరిసిల్ల జిల్లా రుద్రంగిలో 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్టు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 14 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, చలిగాలుల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరించారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 19నాటికి దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉన్నదని ప్రకటించింది. దీని ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నదని వెల్లడించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 24 నుంచి 27వరకు తెలంగాణ, కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. చలికి వర్షాలు తోడైతే ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలుంటాయని..

# “కుహనా మేధావుల ముసుగులో తెలంగాణలో బీసీ ఉద్యమం బలహీనత”



**మన్నారం నాగరాజు**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మన దేశ రాజకీయ వేదికల్లో“సమానత్వం”,“న్యాయం”,“స్వాభిమానము” అన్న మాటలు తరచుగా వినిపించేవి. ఆ మాటలు దగ్గరగా ఉన్నప్పటికీ వాటి వెనుక దాగి ఉన్న అసమానతను ఎక్కువగా అనుభవించేవారే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (బీసీలు) మరియు మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (ఎంబీసీలు). ఈ వర్గాలు సంఖ్యాపరంగా బలంగా ఉన్నా రాజకీయ, ఆథార్మికంగా ఎందుకో ఎంతో బలహీనంగా ఉండటం మన అందరి ముందు ఉన్న వాస్తవం. తెలంగాణలోనూ ఇదే పరిస్థితి, సమాజ సమానత్వం కోసం వచ్చిన ఉద్యమాలు, హక్కుల నినాదాలు ఎన్నగా వినిపించిన్నా వాటి ఫలితాలు అధికార కులాల చేతుల్లోనే ఆగిపోవడం ఆవేదనకరమే.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగం ప్రతి పౌరునికీ సమాన హక్కులు కల్పించింది. ఆర్టికల్ 15(4), 16(4) వంటి నిబంధనలు వెనుకబడిన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో ప్రత్యేక అవకాశాల్పించమంటూ స్పష్టంగా ఉన్నవే. ఆర్టికల్ 340 మేరకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి వారి స్థితి, అభివృద్ధిని సమీక్షించాలని చెప్పాడు. కానీ ఈ హామీలు చాలావరకు పేపర్ మీదనే పరిమితమవుతూ ఉండటం ఎంత దుఃఖకరం. కలేల్‌కర్, మండల్ కమిషన్ల వంటి పర్యవేక్షక మండలులు బీసీల కోసం వివిధ సూచనలు చేసినప్పటికీ వాటి అమలు సగానికి కూడా చేరలేదు. 1990లో మండల్ సిఫార్సుల అమలుతో కొంత మార్పు వచ్చినప్పటికీ రాష్ట్రస్థాయిలో బీసీలకు నిజమైన భాగస్వామ్యం ఇంకా దూరమే.తెలంగాణ విశేషంగా మాట్లాడితే బీసీల జనాభా సుమారు 52 - 55 శాతంగా ఉండటం గమనార్హం. అయినా ప్రభుత్వం, ఉద్యోగాలు, విద్యారంగాల్లో వారి ప్రాతినిధ్యం 15 శాతానికి కూడా చేరకపోవడం ఎంత అబద్దంగానో చెప్పలేను. ఈ గ్యాప్ చెప్పేది కేవలం సంఖ్య కాదు, న్యాయం, అధికారం, అధికార పాలనలో భాగస్వామ్యం అనే మౌలిక హక్కుల పరిమితి. తెలంగాణ ఉద్యమానికి బీసీ యువతి, చేతివృత్తి వర్గాలు అద్భుతమైన తోడుగా నిలిచాయి, వారికి ఆశ చూపిస్తూ వచ్చిన నినాదాలు రాష్ట్ర హక్కుల కావాల్సిన తీర్పులుగా నిలవలేదు. స్థాపితమైన పార్టీలు, నియమావళులు వచ్చినప్పటికీ బీసీల బలాన్ని వారి జీవితాలలో చూడడం ఇంకా సాధ్యమైంది లేదు.రాజకీయ వర్గాలలో, ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వాలలో బీసీల ప్రాతినిధ్యాన్ని చూసినప్పుడు చోరీగా వుంది. ఒకప్పుడు బీసీ వర్గాలకు తగిన స్థానం ఇస్తామని చెప్పి వచ్చిన పార్టీలు చాలావరకు కేబినెట్, కీలక పదవులలో మాత్రమే కొన్ని ఏర్పాట్లను చేస్తాయి, అది కూడా తరచుగా పెద్ద వర్గాల వ్యక్తుల పాలిటిక్స్ కిందే ఆపర్వతమవుతుంది. బీసీ కార్పొరేషన్ల పేరుతో ఏర్పాట్లు చేసినప్పటికీ అవి నిజమైన అభివృద్ధి ఇస్తున్న కేంద్రాలుగా కాకుండా పార్టీ ప్రతిష్ఠలు పెంచుకునే మాధ్యమాలుగా మారిపోవడం కనిపిస్తుంది. నిధుల సక్రమంగా పంచకపోవడం, పనుల ఆంక్షలు పారదర్శకంగాగ లేవు, ప్రయోజనాలు కొద్దిమందికే పరిమితమవడం సాధారణమే.ఎంబీసీల స్థితి మరింత చిత్తశుద్ధి కలిగించేలా ఉంది. తెలంగాణలో బీసీ వర్గాల సంఖ్య 130కి పైగా ఉండగా వాటిలో 70 - 80 వర్గాలు ఎంబీసీలుగా పరిగణించబడతాయి. ఈ వర్గాల ప్రజలలో సుమారు 90 శాతం పేదరిక రేఖ కింద జీవిస్తున్నారని గణాంకాలు సూచిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో వారి వాటా 2 - 3 శాతానికి కూడా చేరదు,ఉన్నత స్థాయి పదవులలో ప్రతినిధిత్వం దారుణంగా తక్కువగా ఉంది. 2024లో BC కమిషన్ సమీక్షలో లభ్యమయ్యే డేటా ప్రకారం బీసీ జనాభా సుమారు 2.1 కోట్లు, ఇందులో ఎంబీసీలు 1.2 కోట్లు పైగా ఉండి కూడా ఉన్నత న్యాయస్థానాలు, పాలనా స్థాయిలలో వారి గళం బలహీనంగానే ఉంది.ఇది మన సమాజంలోని అసమానతలకు స్పష్ట గుచ్చి.బీసీ ఉద్యమం బలహీనపడటానికి ప్రధాన కారణాల్లో ఒకటి ‘కుహనా మేధావులు’ అనే ఒక అపరిచిత రూపం. ఈ మేధావులు బీసీల పేరుతో పెద్ద పెద్ద మాటలు చెప్పి సభల్లో హర్షాన్ని కలిగిస్తారు కానీ లోపలికి వెళితే వారి కార్యాచరణలు తనకు చెందిన వర్గ ప్రయోజనాలకే ఉద్దేశిస్తాయని కనిపిస్తుంది. బీసీ ఐక్యతను మెచ్చి తలపెట్టిన నినాదాలు వారి చేతులే విభజనగా మారిపోవడం దురదృష్టకరం. రాజకీయ పార్టీల చుట్టూ తిరిగి పదవుల కోసం పోటీ చేసే ఈ నాయకుల దృక్పథం బీసీ సమాజానికి నెగెటివ్ టర్న్ ఇవ్వడమే కాకుండా, అసలైన యుద్ధాన్ని కూడా గుర్తు చేయదు. మీడియా వేదికల్లో భావోద్వేగపూరిత పాంట్ల ద్వారా బీసీ బాధను పెంచి కానీ గుట్టుగా అధికార కులాలకి చెయ్యి కలుపుకోవడం చూస్తూనే మనం ఉంటున్నాం.అంతేకాదు, బీసీల అంతర్గత విభజన కూడా సమస్యను వృద్ధి చేస్తోంది. దేశవ్యాప్తంగా బీసీ వర్గాలు 2500కు పైగా ఉన్నాయని చెప్పుకునే స్థితిలో, ప్రతి వర్గం తమ స్వంత నాయకత్వం, పెట్టుబడి, వర్గ ప్రయోజనం కోసం ప్రత్యేకంగా పోరాడతాయని చూడవచ్చు. ఒక వర్గానికి సదుపాయాలు వస్తే మిగిలిన వర్గాలలో అసంతృప్తి పెరిగిపోతుంది. ఇక్కడ రాజకీయ పార్టీలు సులభంగా వర్గాల మధ్య ప్రత్యామ్నాయ మద్దతు ఇవ్వడం ద్వారా ఓటు తిరగబట్టి వివిధ వర్గాల మధ్య బేధాలు సృష్టిస్తుంటాయి ౧ ఇది బీసీ ఐక్యతను బలహీనపరుస్తుంది.ఇప్పుడున్న పరిస్థితి నుంచి బయటకు రావాలంటే బీసీలు ముందుగా ఐక్యంగా నిలవాలి. వారి ప్రయోజనాలను కులపరంగా కాకుండా సామాజిక న్యాయం, విద్య, ఆర్థిక స్వావలంబన మాఫికగా ఆలోచించాలి. విద్య ఒక్క ప్రధాన మార్గమే, ప్రతీ బీసీ కుటుంబంలో కనీసం ఒకరు ఉన్నత విద్య సాధించాలని ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు, హాస్టళ్లు, ఫ్రీ-కోచింగ్ సెంటర్లు ప్రభుత్వం ఖచ్చితంగా ఏర్పాటు చేయాలి. ఆర్థికంగా చేతివృత్తుల వర్గాలకు సాంకేతిక శిక్షణ, ఆధునిక పరికరాలు, మార్కెటింగ్ సహాయం ఇవ్వడం ద్వారా ఆ వర్గాల జీవనోపాధి సాధన దశను మెరుగుపరచాలి. రాజకీయ రంగంలో బీసీల ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేయడానికి పార్టీలు టికెట్లలో కనీసం ఒక నిర్దిష్ట శాతం బీసీ అభ్యర్థులకు మంజూరు చేయాలని చట్టబద్ధంగా నగ్గేటట్లు చర్యలు తీసుకోవాలి.ఎంబీసీలకున్న ప్రత్యేక పరిస్థితులను గుర్తించి వారి కోసం ప్రత్యేక కోటా కల్పించడం కూడా నిజాయతీగా ఆవశ్యకమే. బీసీ సహజత్వానికి చెందిన ఆవశ్యక మార్పులు చేపట్టకుండా వేరే మార్గాలు ప్రయోజనం ఇవ్వవు. చివరికి మార్పు కొరకు ముఖ్యమైనది రాజకీయ సంకల్పం మరియు సామాజిక అవగాహన. బీసీ మేధావులు, యువత, సామాజిక నాయకులు కలిసి భావనల్ని పుణం పరిష్కరించాలి ,రాజకీయ పదవులకు కాకుండా ప్రజలకి నిజమైన సేవ చేసే పరిపాలన కోసం కలసికట్టుగా పని చేయాలి.బీసీలు తమ హక్కుల కోసం ఐక్యంగా నిలబడ్డ రోజు, చట్టసభల్లో నిజమైన ప్రజా ప్రతినిధులు కనిపించే రోజు అదే రోజు మన దేశ ప్రజాస్వామ్యానికి పూర్తి అర్థం వస్తుంది. న్యాయం అంటే కేవలం క్యార్యక్టేరు కాకుండా గౌరవం, స్వాభిమానము, నిర్ణయాధికారాన్ని పొందడమే. ఐక్యతే ఆయుధం,అవగాహనే ఆవిర్భావం.

## మైనర్ ర్యాష్ డ్రైవింగ్‌కు నిండు గర్భిణి మృతి

**- రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చి ఢీకొన్న కారు**

**- ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఘటన**

**సిడ్నీ,నవంబర్19( వెలుతురు):**

ఓ మైనర్ ర్యాష్ డ్రైవింగ్‌కు 8 నెలల గర్భిణి మృత్యువాత పడింది. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు దాటుతుండగా అతివేగంగా వస్తున్న కారు ఢీకొట్టడంతో భారత్‌కు చెందిన ఈ మహిళ మృతి చెందారు. మృతురాలు 8 నెలల గర్భిణి కావడం మరింత విషాదకరం. గత వారాంతంలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భారత్‌కు చెందిన 33 ఏళ్ల సమన్విత ధారేశ్వర్ కుటుంబం హార్న్స్‌బై ప్రాంతంలో నివాసముంటోంది. 8 నెలల గర్భిణి అయిన సమన్విత తన భర్త, మూడేళ్ల కుమారుడితో కలిసి సమీపంలోని పార్క్ వద్దకు వాకింగ్‌కు వెళ్లారు. ఈ క్రమంలోనే ఫుట్‌క్రాస్ వద్ద రోడ్డు దాటుతుండగా.. వేగంగా వచ్చిన బీఎండబ్ల్యూ కారు ఆమెను బలంగా ఢీకొట్టింది.ఈ ఘటనలో తీవ్రగాయాలపాలైన సమన్వితను హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు



ధ్రువీకరించారు. గర్భస్థ శిశువు ప్రాణాలు కూడా దక్కలేదని తెలిపారు. మరికొన్ని వారాల్లో డెలివరీ కావాల్సిఉండగా.. ఈ లోగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో సమన్విత భర్త కన్నీరుమున్నీరుగా విలపించారు. ప్రమాదానికి కారణమైన బీఎండబ్ల్యూ కారును నడిపింది 19 ఏళ్ల ఆరోన్ పపాజోగ్లుగా గుర్తించారు. నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. మృతురాలు సమన్విత స్థానికంగా ఉన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలో టెస్ట్ అనలిస్ట్‌గా పనిచేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనతో ఆమె కుటుంబం విషాదంలో మునిగిపోయింది.

# మాస్టర్స్ గేమ్స్ స్పోర్ట్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రమణయ్య ఎంపిక



**వెలుతురు, హైదరాబాద్ నవంబర్ 19 :**
రాష్ట్ర స్థాయి మాస్టర్స్ గేమ్స్ స్పోర్ట్స్ తెలంగాణ నూతన కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అంతర్జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు రాళ్లచర్ల రమణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల నగరంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీ ఎన్నికైంది. అంతర్జాతీయ అథ్లెటిక్స్ లో మూడు బంగారు పతకాలు సా ధించిన క్రీడాకారుడు రాళ్లచర్ల రమణయ్యను కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎంపిక ఎన్నుకొన్నారు. జాతీయ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి (ప్రముఖ న్యాయవా ది), ప్రధాన కార్యదర్శి అవిక నియోగి, అధ్యక్షు లు వినయ్ కుమార్ లు రమణ య్యను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ..నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ స్పోర్ట్స్ అభివృద్ధికి తన వంతు పాటుపడుతానని ఈ సందర్భంగా తెలియజేశారు. వీరి ఎంపికను హర్షిస్తూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు, పలువురు ప్రముఖులు, స్నేహితులు, సహచరులు ఆయనను అభినందించారు.

# రజనీకాంత్, బాలకృష్ణలకు అరుదైన గౌరవం అభినందనయం..

**- తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జై దశరథ్**



**వెలుతురు, హైదరాబాద్ నవంబర్ 19 :**
తమిళ్ సూపర్ స్టార్ రజనీకాంత్, టాలీవుడ్ సినీ నటుడు నందమూరి బాలకృష్ణలు సినీరంగంలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 20న (నేడు) గోవాలో 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ 2025) వేదికపై సత్కరించుకోవడం పట్ల తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశర థ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం నల్లకుంటలో ఆయన మాట్లాడుతూ...ఐదు దశాబ్దాల పాటు నందమూరి బాలకృష్ణ తెలుగు సినిమా రంగంలో హీరోగా రాణిస్తు, నందమూరి తారక రామారావు వారసుడిగా తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టిన బాలకృష్ణ మడమ తిప్పకుండా యాభై సంవత్సరాలు ముందుకు సాగడం అభినందనీయం అని అన్నారు. ఎన్నో బ్లాక్ బస్టర్స్ ను తన ఖాతాలో వేసుకుని, తెలుగు సినిమా రంగానికి ఆయన చేసిన సేవల కారణంగా ఈ సత్కారం జరగడం గొప్ప విషయం అన్నారు. కేంద్ర ప్రభుత్వ అత్యున్నత గౌరవాల్లో ఒకటైన పద్మభూ షణ్ పురస్కరాన్ని సైతం బాలకృష్ణ ఇటీవల అందుకున్నారన్నారు. కేవలం నటుడిగానే కాకుండా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ గా క్యాన్సర్ చికిత్స, పరిశోధన రంగంలో బాలకృష్ణ విశేష సేవలను అందిస్తున్నారనీ కొనియా డారు. అదేవిధంగా, మూడు సార్లు హిం దూపురం ఎమ్మెల్యేగా ప్రజాసేవలో పదేళ్ల కు పైగా కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రజనీకాంత్, బాలకృష్ణ లు భవిష్యత్తులో మరెన్నో అత్యున్నతమైన అవార్డులు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# పార్టీ పరంగా ఇచ్చే 42 శాతం రిజర్వేషన్ల బిక్షం మాకొద్దు

**- సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తు లోయర్ ట్యాంక్ బండ్ లోని ని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జేఏసీ నిరసన**

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 19:**
పార్టీ పరంగా ఇచ్చే బీసీ రిజర్వేషన్ల భిక్షను బీసీ సమాజం అంగీకరించదని బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని బీసీ జేఏసీ అధ్వర్యంలో లోయర్ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్రంలోని మూడు కోట్ల మంది బీసీలుగా మేమూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడాలనీ ఇండియా కూటమి ఎంపీల ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని డిసెంబర్ ఒకటో తారీకు నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాలను అడ్డుకొని రిజర్వేషన్లను సాధించేంతవరకు పార్లమెంట్ ను స్తంభింప చేస్తూనే ఉండాలన్నారు.బీజేపీ పార్టీకి చెందిన కిషన్ రెడ్డి,రాంచందర్ రావు లకు మొదటినుంచి బీసీ రిజర్వేషన్ల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు.రిజర్వేషన్ల చట్టం ఆమోదం పొందని పక్షంలో ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని అటు కేంద్ర ప్రభుత్వం పైన బీసీల పోరాటం ఉద్ధృతంగా నిర్వహిస్తామని లింగంగౌడ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్,సదానందం,మల్లికార్జున యాదవ్,గుంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్లు చేసి అనేకమంది చావుకు పరోక్షంగా కారణమైన సినీ తారలను కఠినంగా శిక్షించాలి.

**- బీసీ జేఏసీ కన్వీనర్ జాజుల లింగం గౌడ్**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 19:**



ఐ బొమ్మ యాప్ ద్వారా సినిమాలను ఫ్రీ గా చూపించి సిని నిర్మాత లను ఆర్థికంగా లాస్ చేశాడనీ ఐ బొమ్మ యాప్ నిర్వాహకులు రవిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందేనని,కానీ ఈ సినీ నటులు బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ ద్వారా పేద బడుగు వర్గాల ప్రజలను ఆర్థికంగా లాస్ చేయడమే గాక అనేకమంది ఆత్మహత్యలకు పరోక్షంగా కారణమయ్యారని వారికి కూడా కఠిన శిక్షలు వేయాల్సిందేనని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ యాప్స్ ను ప్రమోట్ చేసిన సినీ తారలు బెట్టింగ్ ద్వారా అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఆర్థికంగా అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు బూడిద మల్లిఖార్జున యాదవ్, షరీఫ్ పాల్గొన్నారు.

# మారుతున్న జీవన శైలిలలో.. ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**- సచివాలయంలో నిర్వహించిన మెగా హార్ట్ హెల్త్ క్యాంప్ లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**






**వెలుతురు, హైదరాబాద్ నవంబర్ 19 :**
మారుతున్న జీవన శైలిలలో భాగంగా ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. హైదరాబాద్ లోని డా. బిఆర్ అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లోని మూడో అంతస్థులో సెక్రటేరి యట్ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలం గాణ సెక్రటేరియట్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో రేనోవా హాస్పి టల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన AI Based మెగా కార్డియాక్ హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి దామోదర్ రాజనర్సింహా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంపు కు దాదాపు 40 మంది రెనోవ హాస్పిటల్ వైద్య సిబ్బంది హాజరై అత్యాధునిక ఎక్విప్ మెంట్ సాయం తో బీపీ , GRBS , ఈసీజీ , 2డి Echo మొదలగు పరీక్షలను నిర్వహించారు. కార్డియాలజీ , జనరల్ ఫిజిషన్ సేవలను ఉచిత కన్సల్టేషన్ సేవలను ఉద్యోగులకు అందించారు. సచివాలయ ఉద్యోగులు మరియు అధికారులు కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు పెద్ద ఎత్తున హాజరై తమ గుండె పనితీ రును తెలియజేసే పరీక్షలను నిర్వ హించుకొని , డాక్టర్ల సలహాలు సూ చనలు తీసుకున్నారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ..మారుతున్న జీవన శైలిలలో భాగంగా ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు . ఉద్యోగుల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వానికుందన్నారు.. సచివాలయ ఉద్యోగులకు హెల్త్ క్యాంపు పెట్టి వైద్య సేవలను , పరీక్షలను ఉచితంగా అందించిన రేనోవా ఆసుపత్రి వైద్య సిబ్బం దిని, ఈ మెగా క్యాంప్ ఏర్పాటుకు కృషిచే సిన సచివాలయ సంఘం ప్రతినిధులను మంత్రి దామోదర్ రాజనర్సింహా అభినం దించారు. అలాగే ఎంపీ బలరాం నాయక్ పాల్గొని అన్ని రకాల వైద్య పరీక్షలు చే యించుకొని క్యాంపు జరుగిన పనితీ రును అభినందించారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలం గాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ప్రెసి డెంట్ శ్రీగిరి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్, కార్యవర్గసభ్యులు, రెనోవా హాస్పిట ల్స్ డైరెక్టర్ టీవీ నగేష్, డాక్టర్ సోహెబ్ అహ్మద్, డాక్టర్ జవహర్ కార్డియాలజి స్టులు, మిస్టర్ రవీంద్రనాథ్ సి ఓఓ, డాక్టర్ శివకుమార్, కుమారి నితిజ్ఞ హర్కరా, ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ స్టేట్ ఐటీ హెడ్, రాఘవేందర్ రెడ్డి ఏఐపిసి తదితరులు పాల్గొన్నారు.

# కోటి డి ఎం ఈ వద్ద నర్సింగ్ అధికారుల ఆందోళన

**బషీర్ బాగ్ వెలుతురు 19 నవంబర్ :**



ఉద్యోగ నియమాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర నర్సింగ్ అధికారులు హైదరాబాద్ కోఠి లోని డీఎంఈ ఆవరణలో ఆందోళనకు దిగారు. రాష్ట్ర వ్యాప్తంగా తరలి వచ్చిన అభ్యర్థులు. వైద్య సేవలు, నియామక బోర్డు కార్యాలయం ముందు బైఠాయించి పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ లో రెండో నోటిఫికేషన్ తమ పోస్టులు వేశారని నర్సింగ్ అధికారుల అభ్యర్థులు తెలిపారు. పరీక్ష రాసి సంవత్సరం కావస్తున్నా ఇంత వరకు ఫలితాలు ప్రకటించకుండా అధికారులు తాత్సారం చేయడంపై వారు మండిపడ్డారు. దీనిపై మంత్రులు, అధికారులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న తమను వేదనను అర్థం చేసుకోకుండా మభ్యపెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎం.ఎస్ నర్సింగ్ ఆఫీసర్ నియమాకాలలో ఆలస్యం (ORL) చేయకుండా.వేరిఫికేషన్ లిస్టు తక్షణమే విడుదల చేసి వెరిఫికేషన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తిచేసి. నియమాక పత్రాలు అందించాలని కోరారు. సంవత్సరం నుండి ఎదురుచూస్తున్న 2022 కుటుంబాలకు న్యాయం చేసి.జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేడుకున్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు..

**కూకట్ పల్లి నవంబర్ 19 వెలుతురు:**
వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి పురస్కరించుకొని కూకట్ పల్లి కెపిహెచ్బి కాలనీ, 5వ ఫేజ్ జనసేన పార్టీ రాష్ట కార్యాలయంలో జనసేన పార్టీ తెలంగాణ వీర మహిళా విభాగం ఆధ్వర్యంలో వీర మహిళలు ఝాన్సీ లక్ష్మీభాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వీరమహిళ విభాగం చైర్మన్ మండపాక కావ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాగ్యలక్ష్మి, పద్మజ, ముంతాజ్, శిరీష, దీపికా, శ్రావణి, రేవతి, జన సైనికులు ,వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆరుట్ల గ్రామంలో స్వర్గీయ భారత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**- ఇందిరాగాంధీ దేశ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి**

**- ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రావుల భాష**



**మంచాల వెలుతురు నవంబర్ 19:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో స్వర్గీయ భారత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రావుల పాష ప్రధానకార్యదర్శి దాసరమోని రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహాని కి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్ మాట్లాడుతూ స్వర్గీయ భారత ప్రధాని ఇందిరాగాంధీ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్పనాయకురాలు ఇందిరా గాంధీ అన్నారు ఇందిరాగాంధీ దేశ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి అన్నారు ఇప్పటికి తెలంగాణ రాష్ట్రంలో ఇందిరాగాంధీ పేరును స్మరించుకుంటూ ఇందిరాగాంధీ పేరు మీదనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అని అన్నారు ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కార్యకర్త ఇందిరాగాంధీ ఆశయ సాధన కోసం పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం మాజీ అధ్యక్షుడు ముచ్చర్ల వెంకటేష్ యాదవ్ మాజీ సర్పంచ్ లు సుంకరి పాండరీనాథ్ గౌడ్ మెగావత్ మోహన్ నాయక్ అనంగళ్లయా దయ్య చీమల జంగయ్య యాదవ్ బైరక రమాకాంత్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నరసింహ గౌడ్ కంబాలపల్లి బుగ్గరాములు బుట్టి కృష్ణ ముదిరాజ్ మార లక్ష్మణ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెదిరె సికిందర్ రెడ్డి మంచాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల రాఘవ కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి శ్రీనివాస్ ముదిరాజ్ (హోటల్)గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్ బుట్టి జంగయ్య ముదిరాజ్ అంతటి రాజు గౌడ్ మాధగోని జంగయ్య గౌడ్ మారగోని మాసయ్య గౌడ్ మార సురేష్ బీర్ మల్లేష్ మెగావత్ లక్ష్మణ్ నాయక్ ఆరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరమోని అశోక్ ముదిరాజ్ శ్రీకాంత్ రావుల నాగరాజు బుడిగల పరమేష్ ఆమంచ జగన్ మంకు ప్రవీణ్ పాండాల శ్రీనివాస్ గౌడ్ ఎండి అశ్రఫ్ రైనా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# జెట్టి కుసుమ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన డా. సత్యం శ్రీరంగం.



**కూకట్ పల్లి నవంబర్ 19 వెలుతురు:**
ఏఐసీసీ కార్యదర్శిగా, ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జిగా నియమితులైన జెట్టి కుసుమ్ కుమార్ ని బుధవారం వారి నివాసంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మీ నిరంతర సేవ, క్రమశిక్షణ, పార్టీపట్ల ఉన్న నిబద్ధత ఈ ప్రతిష్టాత్మక పదవిని అందుకోడానికి కారణమయ్యాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభ్యున్నతికి ఇందిరాగాంధీ ఎనలేని కృషి...

**- యువనేత రామకృష్ణ గౌడ్...**



**కూకట్ పల్లి నవంబర్ 19 వెలుతురు:**
దేశ అభ్యున్నతికి దివంగత భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎనలేని కృషి చేశారని యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లోగల ఇందిరా గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో ధీటుగా భారతదేశాన్ని నిలబెట్టడంలో ఇందిరాగాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఇందిరాగాంధీ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, మోజెస్, భరత్ గౌడ్, బషీర్, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలో రిపోర్టర్లు

**- మాధగోని జంగయ్య గౌడ్, ప్రజాగళం దామెర భూపాల్ ను సన్మానించిన దేవాలయ కమిటీ సభ్యులు**

**మంచాల వెలుతురు నవంబర్ 19:**
మంచాల మండలం ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర జాతర ఉత్సవాల్లో భాగంగా ఆరుట్ల గ్రామానికి చెందిన రిపోర్టర్లు మాధగోని జంగయ్య గౌడ్ ప్రజాగళం దామెర భూపాల్ ను దేవాలయ కమిటీ ఈవో శ్రీనివాస్ కమిటీ సభ్యులు ఆనంగళ్ళ యాదయ్య వెదిరె రమణారెడ్డి ఎన్నుదుల సురేష్ మానిపాటి వెంకటేష్ కలిసి ఘనంగా సన్మానించి స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యుడు ఆనంగల్ల యాదయ్య మాట్లాడుతూ రిపోర్టర్లు



మాధగోని జంగయ్య గౌడ్ ప్రజాగళం దామెర భూపాల్ బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా సోషల్ మీడియా ద్వారా ప్రింట్ మీడియా ద్వారా బాగా ప్రచారం చేశారన్నారు అలాగే గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్న నిజాన్ని నిర్భయంగా రాసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం పనిచేస్తున్న గొప్ప రిపోర్టర్లు జంగయ్యగౌడ్ భూపాల్ అన్నారు ప్రజా సమస్యలపై సోషల్ మీడియా ప్రింట్ మీడియా ద్వారా ద్వారా నిరంతరం ప్రజాసేవ చేస్తున్నారు అన్నారు కార్యక్రమంలో ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ లు చీమల జంగయ్య యాదవ్ బైరక రమాకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ముచ్చర్ల వెంకటేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య ముదిరాజ్ అంతటి రాజు గౌడ్ మారగోని మాసయ్యగౌడ్ సుంకరి ప్రవీణ్ గౌడ్ అనిల్ రాజ్ ముదిరాజ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సికిందర్ రెడ్డి బీరు మల్లేష్ ఆరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసర మోని అశోక్ ముదిరాజ్ రావుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ మాటకు లెక్కలేదు బీసీ వెల్ఫేర్ లో మెనూ లేదు




**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 19 :**

నారాయణఖేడ్ పట్టణంలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మంచి విద్యతో పాటు క్వాలిటీ భోజనం పెట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల స్టూడెంట్స్ డైట్ చార్జీలను పెంచి కామన్ మెనూను ప్రవేశపెట్టడంతో స్టూడెంట్స్ వారి పేరెంట్స్ సంతోషపడ్డారు. కానీ ఇందుకు భిన్నంగా పలు హాస్టల్లల్లో మెనూను పాటించడం లేదు. తరచుగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి, కలెక్టర్, సబ్ కలెక్టర్ వివిధ హాస్టళ్లు తనిఖీ చేసి మెనూను ఖచ్చితంగా పాటించాలని చెబుతున్నప్పటికీ కొంతమంది వార్డెన్లు తమకేమీ పట్టదు అన్నట్టుగా ఇష్టా తీరున వ్యవహరించడంతో స్టూడెంట్స్ నాణ్యతలేని భోజనం తినాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. నారాయణఖేడ్ పట్టణ జూకల్ శివారులోని మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్లో ప్రతి బుధవారం మధ్యాహ్నం నాన్ వెజ్ పెట్టాల్సి ఉండగా ఏదో ఒక వంకతో స్టూడెంట్స్ కు నాన్ వెజ్ పెట్టకుండా దాటవేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం టిఫిన్ లో స్టూడెంట్స్ కు మెనూ ప్రకారం టిఫిన్ పెట్టాల్సి ఉండగా వారంలో ఐదు రోజులు రైస్ తో సరిపెడుతున్నారు. పొద్దున పూట రైస్ తినలేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇక రాత్రి భోజనాల్లో సాంబార్ తో సరిపెడుతున్నారు. గత సంవత్సరం వార్డెన్ గా ఉన్న సంగీత పిల్లల ఫుడ్ సరిగ్గా పెట్టకుండా సరుకులు కాజేసిందని పలు ఆరోపణలు ఉన్నప్పటికీ ఆమె సమయం పూర్తి కావడంతో,కనీసం కొత్తగా వచ్చిన వార్డెన్ హకీమ్ పాషా హయాంలో నైనా మెనూ ప్రకారం ఫుడ్ ఉంటుందని పిల్లలనుకున్నప్పటికీ అందుకు పూర్తిగా భిన్నంగా అధ్వాన స్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పెద్దల ఆశీస్సులు సమాజానికి మార్గదర్శకం

**- గోదావరి అంజి రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన రమేశ్ రెడ్డి బసంతపూర్...**



**జహీరాబాద్ వెలుతురు, నవంబర్ 19:**

భారతీయ జనతా పార్టీ జిల్లా రథసారథి గోదావరి అంజి రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం జహీరాబాద్ – 2 టౌన్ బీజేపీ అధ్యక్షులు, ఆదర్శ రైతు రమేశ్ రెడ్డి బసంతపూర్ ఆమె స్వగృహానికి చేరుకుని మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంజి రెడ్డి ఆరోగ్యంగా, ఆనందంగా దీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించిన రమేశ్ రెడ్డి, గోదావరి అంజి రెడ్డి కుటుంబం సమాజంలో నెలకొల్పిన విలువలు, నైతిక ప్రమాణాలు సర్వులకు ఆదర్శమని అభిప్రాయపడ్డారు. పెద్దల అనుభవం, ఆశీస్సులు యువతకు దిశానిర్దేశం చేస్తాయని, సమాజ అభివృద్ధికి కీలకంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. పెద్దల మార్గదర్శకత్వం కొత్త తరాలను ముందుకు నడిపే శక్తిగా ఉంటుందని రమేశ్ రెడ్డి అన్నారు.

## వైజ్ఞానిక సదస్సు బాలికకు ఎమ్మెల్యే అభినందన



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 19 :**

సంగారెడ్డి జిల్లా :– నారాయణఖేడ్ పట్టణంలో కొనసాగుతున్న జిల్లా విద్యా వైజ్ఞానిక సదస్సులో విద్యార్థులు తమ మేథస్సును ప్రదర్శిస్తున్నారు. ఇందులో భాగంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కి చెందిన 9వ తరగతి విద్యార్థిని శ్రీమహతి మలమంచి బ్లడ్ గ్రూప్ ఐడెంటిఫికేషన్ ప్రయోగం అద్భుతంగా ప్రదర్శించింది. గ్రూప్ వివరాలపై స్థానిక ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డికి వివరించగా ఆయన అభినందించారు.

## బాధిత కుటుంబానికి రూ.3 లక్షల LOC అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు, నవంబర్ 19:**

ఝరసంఘం మండలం జీర్లపల్లి గ్రామానికి చెందిన కిష్టాపురం సత్యమ్మ గారికి అత్యవసర వైద్యసహాయం అందించేందుకు జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు ముందుకు వచ్చారు. శారీరకంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఎమ్ఎన్జే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సత్యమ్మకి అవసరమైన వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.3,00,000/- (మూడు లక్షలు) విలువైన %బూజ%ను మంజూరు చేయించి, బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య రక్షణ ప్రభుత్వ ప్రాధాన్య కర్తవ్యమని, ఎవరైనా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నప్పుడు ఆర్థిక ఇబ్బందులు చికిత్సకు అడ్డంకి కాకూడదని అన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైన సమయంలో ఇలాంటి సహాయాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బి. వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అందించిన సహాయానికి ఎమ్మెల్యే మాణిక్ రావుకి, నాయకులకు సత్యమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి

**- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**యాదగిరిగుట్ట , నవంబర్ 19 ( వెలుతురు )**

నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు . బుధవారం యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి గ్రామంలో గౌరాయపల్లి చెరువు నుండి కాచారం చెరువు వరకు వెళ్లే కాలువ మరమ్మత్తు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతులు, ఇతర అన్ని రకాల అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున చేపడుతున్నామని అన్నారు. ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని అన్నారు. ఇల్లు లేని పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు . గత ప్రభుత్వం పూర్తిగా గ్రామాల అభివృద్ధిని విస్మరించిందని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆ ప్రభుత్వ పెద్దలు రాష్ట్ర అభివృద్ధిని



విస్మరించి తమ సొంత లాభం మాత్రమే చూసుకున్నారని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే తెలంగాణలో ప్రతి మారుమూల ప్రాంతంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గౌరాయపల్లి చెరువు నుండి కాచారం చెరువు వరకు నీరు వెళ్లే కాలువ మరమ్మత్తు పనులను వెంటనే చేపడుతున్నామని, ఈ పనులు పూర్తయిన తర్వాత ఈ ప్రాంత రైతులందరికీ ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కాలువ మరమ్మత్తు పనులకు పూజలు చేసి ప్రారంభించారు. అంతకుముందు రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించనున్న విద్యుత్ సబ్ స్టేషన్ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఆయన మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ నిర్మాణంతో ఇక్కడ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందుతుందని అన్నారు తమ ప్రభుత్వ హయాంలో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగ సత్యనారాయణ, నాయకులు జిన్నా హరినాద్ రెడ్డి, లక్ష్మీపతి, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, పన్నీరు వీరేశం, ఎడ్ల రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి , పన్నీరు భరత్ తదితరులతో పాటు నాయకులు , కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లాలో ISO 9001:2015 సర్టిఫికేషన్ పొందిన మునుగోడు తొలి PACS సహకార సంఘం

**మునుగోడు వెలుతురు నవంబర్ 19:**

మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) మరో విశిష్టమైన మైలురాయిని అందుకుంది. ప్రతిష్ఠాత్మక ISO 9001:2015 నాణ్యతా నిర్వహణ సర్టిఫికేషన్ ను HYM ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ నుండి సాధించింది. ఈ సర్టిఫికేట్‌ను మునుగోడు శాసన సభ్యులు శ్రీ.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు నల్లగొండ DCCB చైర్మన్,మునుగోడు PACS చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి గారికి అందజేశారు. ISO ప్రమాణాల ప్రకారం అవసరమైన అన్ని పారామీటర్లను పరిశీలించేందుకు HYM ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ బృందం మునుగోడు PACSను సందర్శించింది. సమగ్ర పరిశీలన అనంతరం, PACS నిర్వహణలోని వ్యవస్థాత్మకతను మరియు కొనసాగుతున్న అభివృద్ధిని బృందం ప్రశంసించింది. ముఖ్యంగా ఈ అంశాలను ప్రత్యేకంగా మెచ్చుకుంది:

సక్రమంగా నిర్మించిన ఆధునిక PACS భవనం

యూరియా సహా అన్ని వ్యవసాయ అవసరాల



సమర్థవంతమైన సరఫరా

రుణాల మంజూరు , వసూళ్లలో పారదర్శకత

వరి సేకరణ మరియు కొనుగోలు ప్రక్రియల్లో సమర్థత

PACS ఆదాయాన్ని పెంచడంలో తీసుకున్న చర్యలు

నిబద్ధతతో పనిచేసే సిబ్బంది

అలాగే, రైతుల ప్రయోజనాల కోసం ప్రత్యేక వ్యవసాయ యంత్రాలను కొనుగోలు చేసి వినియోగిస్తున్న ఏకైక సంఘంగా మునుగోడు PACS నిలిచిందని బృందం పేర్కొంది. అన్ని అంతర్గత ప్రక్రియలు ISO ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నందున సర్టిఫికేషన్ మంజూరు చేయాలని సిఫారసు చేసింది. ఈ గుర్తింపుతో, నల్లగొండ జిల్లాలో ISO 9001:2015 సర్టిఫికేషన్ పొందిన తొలి PACSగా మునుగోడు PACS నిలిచింది. సహకార రంగంలో ఆదర్శవంతమైన సేవలు మరియు సమర్థవంతమైన నిర్వహణతో ఈ విజయం సాధించినందుకు PACS చైర్మన్, డైరెక్టర్‌లను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు అభినందించారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**- పి.యం. కిసాన్ 21వ విడత నిధుల విడుదల...**

**- డిడిడీఎస్ - కెవికె లో ప్రత్యక్ష ప్రసారం,**

**రైతులకు విస్తృత అవగాహన...**






**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 19:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం డిడ్డి గ్రామంలోని డిడిడీఎస్ –కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) లో బుధవారం ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం మరియు పి.యం. కిసాన్ 21వ విడత నిధుల విడుదల పై ప్రత్యక్ష ప్రసారం ఘనంగా నిర్వహించారు.కోయంబత్తూరులో ప్రధానమంత్రి నరేంద్ర మోడి పాల్గొన్న పి.యం. కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమం నుండి సుమారు 18 వేల కోట్ల రూపాయలను దేశవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగింది. దేశవ్యాప్తంగా ప్రతి కెవికెలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, డిడిడీఎస్ – కెవికె లో కూడా ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, పద్ధతులు, ప్రయోజనాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. అనంతరం క్షేత్ర సందర్శన నిర్వహించి, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న పంటలను ప్రత్యక్షంగా చూపించారు. జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ, రసాయన ఎరువులు మరియు పురుగుల మందులు పంటలపై చూపించే దుష్ప్రభావాలు, వాటిని ఆహారంగా తీసుకునే మనుషులు మరియు పశువుల ఆరోగ్యంపై పడే ప్రమాదాలను వివరించారు. తెలంగాణలో పురుగుల మందుల వినియోగం అధికంగా ఉండటం పట్ల



ఆందోళన వ్యక్తం చేస్తూ, రసాయనాలకు బదులుగా ప్రకృతి ఆధారిత వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని సూచించారు. కృషి సఖీల సేవలు వినియోగించుకోవడం, డిడిడీఎస్ – కెవికె బయోరిసోర్స్ సెంటర్ ఉపయోగం రైతులకు ఎంతో మేలు చేస్తుందని సూచించారు. ఎ.డి.ఎ.వో శ్రీదేవి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ శిక్షణలు, సబ్సిడీలు అందిస్తున్నట్లు తెలిపి, రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాబార్డ్ డి.డి.యం కృష్ణతేజ మాట్లాడుతూ, రసాయన వినియోగం తగ్గించి పశుసంపదను పెంపొందించడం, వ్యవసాయంలో పెంట ఎరువుల వాడకం ప్రోత్సహించడం ద్వారా ప్రకృతి వ్యవసాయం బలోపేతం అవుతుందని చెప్పారు. నాబార్డ్ తరపున ప్రకృతి వ్యవసాయం పూర్తి స్థాయిలో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. డిడిడీఎస్ – కెవికె సీనియర్ శాస్త్రవేత్త , హెడ్ డా. వరప్రసాద్ మాట్లాడుతూ, కేంద్రంలో కల్పతరువు నమూనా కింద సంవత్సరం పొడవునా కూరగాయల పండింపు, 20 రకాల పంటల పెంపకం ద్వారా రైతులకు నిరంతరం శిక్షణలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన ఏ సహకారమైనా డిడిడీఎస్ కెవికె అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. కెవికెకు చెందిన వివిధ విభాగాల శాస్త్రవేత్తలు పంటల పెంపకం, సస్యరక్షణ, పశుపోషణ తదితర అంశాలపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయానికి ఉపయోగించే జీవన ఎరువులు, కషాయాలు, ఇతర సహాయక పదార్థాలు రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా సుమారు 400 మంది రైతులు హాజరయ్యారు. జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఎ.డి.ఎ.వో శ్రీదేవి, నాబార్డ్ డి.డి.యం కృష్ణతేజ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, డిడిడీఎస్ మరియు కెవికె సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

**- అధికారులు వెంటనే స్పందించాలని**

**ఎమ్మెల్యే మాణిక్ రావు ఆదేశాలు...**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 19:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ డివిజన్‌కు చెందిన విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవలి భారీ వర్షాల ప్రభావంతో గ్రామాల్లో విద్యుత్ వైర్లు తెగిపోవడం, స్థంభాలు దెబ్బతినడం, ట్రాన్స్‌ఫార్మర్‌లు పనిచేయకపోవడం వంటి సమస్యలు పెద్ద సంఖ్యలో తలెత్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులు, సాధారణ ప్రజలు ఇబ్బందులు పడకుండా ఈ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని ఆయన సూచించారు.

ఎమ్మెల్యే మాణిక్ రావు విద్యుత్ శాఖ అధికారులకు చేసిన సూచనలు:

దెబ్బతిన్న కరెంట్ వైర్లు, స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మతులు వెంటనే చేపట్టాలి.



అవసరమైన గ్రామాల్లో అదనంగా కొత్త విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేయాలి.

లో వోల్టేజ్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న గ్రామాలు, తండాలలో అదనపు సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా లోపంలేకుండా చూడాలి.

వ్యవసాయ పనులు ఆగకుండా, గృహ వినియోగదారులు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.

ఈ సూచనలపై అధికారులు స్పందిస్తూ ఇప్పటికే పలు గ్రామాల్లో పనులు ప్రారంభించామని, మిగిలిన ప్రాంతాల్లో కూడా త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, పాక్స్ చైర్మన్ మచ్చెందర్, చిన్నరెడ్డి, రాథోడ్ భీమ్‌రావు నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు. విద్యుత్ శాఖ తరపున డీఈ లక్ష్మీనారాయణ, ఏఈలు మరియు సంబంధిత సిబ్బంది హాజరయ్యారు.

## సప్త ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ డి. ఓం ప్రకాష్





**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 19 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్గిద్దా మండలంలోని తన స్వగ్రామం ఉట్‌పల్లిలో వారం రోజుల పాటు నిర్వహించిన అఖండ హరినామ సప్త ముగింపు కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ప్రముఖ సామాజిక సేవకర్త డాక్టర్ డి. ఓం ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ గురువు ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు. సుమారు 20 సంవత్సరాలుగా నిరంతరంగా ఈ పూజా కార్యక్రమాలు కొనసాగుతుండటం ప్రత్యేకత. భక్తులతో ఆలయం కిటకిటలాడిన దృశ్యం విశేషంగా నిలిచింది. కార్యక్రమంలో ప్రకాష్ స్వామి, రవీందర్, అశోక్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం కార్తీకదీఉత్సవ కార్యక్రమాలు





**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 19 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలోని మంగళ పేట్ లోని కల్పనాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం రాత్రి శివపార్వతుల కళ్యాణం, కార్తీకదీపోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. వైదిక పురోహితులు మలమంచి మోహన్ జోషి శిష్య బృందం, ఆలయ నిర్వాహకులు,భక్తుల ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని, శివపార్వతుల కళ్యాణం, దీపారాధన ప్రాముఖ్యతను తెలియజేశారు కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పోచాపూర్ గురు స్వామి బృందం భజన కీర్తనలు భక్తుల్ని ఆకట్టుకున్నాయి.పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.




*భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ద ఉత్సవాల ముగింపు సందర్భంగా ప్రచార జాతకు చండూరు మున్సిపాలిటీ విచ్చేసిన నెలకంటి సత్యం ఎమ్మెల్సీ కి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ మరియు చండూరు మున్సిపాలిటీ కోఆర్డినేటర్ గంట సత్యం మరియు మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం*

చండూరు వెలుతురు నవంబర్ 19:

## ఘనంగా ఉక్కుమహిళ, మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి: అనంత చంద్రశేఖర్ గౌడ్



**చండూరు నవంబర్ 19 వెలుతురు:**

బుధవారం రోజున ఉదయం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద మన ప్రియతమ నాయకురాలు దివంగత మాజీ ప్రధానమంత్రి మొదటి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి శ్రీ ఇందిరాగాంధీ గారి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి గణంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వారి యొక్క ఆశయాల సాధనకై కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త పాటుపడాలని ఇచ్చారు . కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ వైస్ చైర్మన్ ధోటి సుజాత వెంకటేష్ యాదవ్ మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం , మంచుకొండ సంజయ్ , కారింగు రామ్మూర్తి , కల్లెట్ల మారయ్య, పన్నాల లింగయ్య, గండూరి జనార్ధన్, భూతరాజు దశరథ, ఐత రాజు మల్లేష్, దశరథ, ఇరిగి వెంకటేశం, దోటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# పొగమంచు తీవ్రత.. రహదారులపై అప్రమత్తత తప్పనిసరి

### వాహనదారులకు జహీరాబాద్ రూరల్ యస్ఐ కాశీనాథ్ కీలక సూచనలు...

**జహీరాబాద్ వెలుతురు, నవంబర్ 19:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పరిసర ప్రాంతాల్లో శీతాకాలం ఉధృతంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఉదయం, రాత్రి వేళల్లో పొగమంచు తీవ్రత భారీగా పెరిగింది. రోడ్లపై విజిబిలిటీ గణనీయంగా తగ్గిపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువవుతున్నాయని జహీరాబాద్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం. కాశీనాథ్ హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రతీ డ్రైవర్ తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. తక్కువ దూరం మాత్రమే కనిపించే పరిస్థితుల్లో చిన్న నిర్లక్ష్యమే ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందని యస్ఐ పేర్కొన్నారు. వాహనం నడుపుతున్న ప్రతి ఒక్కరూ తమ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలు సైతం తమ డ్రైవింగ్‌పై ఆధారపడి ఉన్నాయని గుర్తించి అప్రమత్తంగా ప్రయాణించాలన్నారు.

ద్విచక్ర వాహనదారుల కోసం కీలక జాగ్రత్తలు:

స్పష్టమైన గాజుతో ఉన్న హెల్మెట్ ధరించడం తప్పనిసరి.

రాత్రివేళల్లో హై-బీమ్‌కు బదులుగా లో-బీమ్ లైట్లను వినియోగించాలి.

ముందున్న వాహనానికి తప్పనిసరిగా సురక్షిత దూరం పాటించాలి.

రిఫ్లెక్టివ్ జాకెట్లు, స్టిక్కర్లు వాడితే ఇతరులకు స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు.




రోడ్డు తడి వల్ల సడన్ బ్రేకులు ప్రమాదకరమని, కాబట్టి అలా చేయకుండా వేగం నియంత్రణలో ఉంచాలన్నారు.

మలుపులు తీసే ముందు తప్పనిసరిగా ఇండికేటర్లు ఇవ్వాలి.

తెల్లవారుజామున పొగమంచు తీవ్రంగా ఉండే సమయాల్లో అత్యవసరమైతే తప్ప ద్విచక్ర వాహన ప్రయాణాలు నివారించాలన్నారు.

చేతులు చల్లబడకుండా గ్లౌవ్స్ వినియోగించడం కూడా ముఖ్యమని సూచించారు.

ఫోర్‌వీలర్ డ్రైవర్లు పాటించాల్సిన సూచనలు:

ఫాగ్ ల్యాంపులు లేదా లో-బీమ్ లైట్లను మాత్రమే వినియోగించాలి.

అధిక వేగాన్ని పూర్తిగా నివారించి, నెమ్మదిగా మరియు నియంత్రణలో వాహనం నడపాలి.

సాధారణ వేళల్లో ఉన్న దూరం కంటే 3 - 4 రెట్లు ఎక్కువ సేఫ్టీ డిస్టెన్స్ ఉంచాలి.

గాజుపై ఫాగింగ్ తగ్గించేందుకు డిఫాగర్ లేదా విండోలను కొద్దిగా ఓపెన్ చేయడం మంచిదన్నారు.

ముందుకు కనిపించనప్పుడు హాజర్డ్ లైట్లు ఆన్ చేయాలని సూచించారు.

పొగమంచు, కర్వ్ ప్రాంతాల్లో ఓవర్‌టేక్ చేయడం ప్రాణాలకు ప్రమాదమని స్పష్టం చేశారు.

వాహనంలోని లైట్లు, వైపర్స్, బ్రేకులు ముందస్తుగా చెక్ చేసుకోవాలని చెప్పారు.

సాధారణ జాగ్రత్తలు కూడా అత్యంత కీలకం:

ప్రయాణాన్ని ముందుగానే ప్రారంభించి తొందరపడకుండా డ్రైవింగ్ చేయాలి.

వాహన హెడ్లైట్లను శుభ్రంగా ఉంచాలి.

ట్రాఫిక్ నియమాలు, రహదారి సూచనలు తప్పక పాటించాలి.

విజిబిలిటీ చాలా తక్కువగా ఉన్నప్పుడు సురక్షిత ప్రదేశంలో ఆగి పొగమంచు తగ్గే వరకు వేచి ఉండటం అత్యుత్తమమన్నారు.

ప్రజల ప్రాణ భద్రతే తమ మొదటి లక్ష్యమని పేర్కొన్న జహీరాబాద్ రూరల్ యస్ఐ ఎం. కాశీనాథ్, శీతాకాలంలో వాహనదారులు ఈ సూచనలు కచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలను ముందుగానే నివారించవచ్చని అన్నారు.

## ఎమ్మెల్యే కామన్ మ్యాన్



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 19 :**

సంగారెడ్డి జిల్లా :- ఎమ్మెల్యే అంటే డాకు,దర్పం, డాంభికం అనేవి సర్వసాధారణ లక్షణాలు, కానీ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డికి మాత్రం పైలక్షణాలు ఏవీ లేకుండా సాదారణ వ్యక్తిలా ఉండడం అతనికి మాత్రమే సాధ్యం. నారాయణఖేడ్ పట్టణంలోని ఈ తక్షిల స్కూల్లో కొనసాగుతున్న డిస్టిక్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ఒక కామన్ మ్యాన్ లా చెదరని నవ్వుతో,టీచర్లను, స్టూడెంట్స్ ను, ఆప్యాయతగా మాట్లాడిస్తూ అందర్నీ ఎంకరేజ్ చేస్తూ బుధవారం తను ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడే గడపడం అక్కడి నిర్వాహకులను, స్టూడెంట్స్ ను ఆశ్చర్యపరిచింది. కాగా ఎమ్మెల్యే సంజీవరెడ్డికి టీచర్ల పట్ల, స్టూడెంట్స్ పట్ల, శాస్త్ర సాంకేతిక విజ్ఞానంపై విద్యార్థుల ఆసక్తిని తెలుసుకోవాలనే మక్కువను తెలియజేసింది. స్టూడెంట్స్ చేసిన ఎగ్జిబిట్లను అన్నిటిని తెలుసుకుంటూ,స్టూడెంట్స్ ను మాట్లాడిస్తూ వివిధ ప్రదర్శనల ఉపయోగాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి






భోజనం చేసిన తీరు అద్భుతం. ఎమ్మెల్యే వెంట షెట్కార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివాని,వివిధ మండలాల ఎంఈఓలు,టీచర్లు ఉన్నారు.

# చౌటుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గిరికటి నిరంజన్ గౌడ్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ రాజేష్ లను అరెస్టు చేసిన పోలీసులు

**వెలుతురు చౌటుప్పల్ నవంబర్ 19:**

నకిలీ పత్రాలు సృష్టించి 12 కోట్ల విలువైన భూమి ని రిజిస్ట్రేషన్ చేసుకున్న కేసులో చౌటుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గిరికటి నిరంజన్ గౌడ్ తో పాటు రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ రాజేష్ లను బుధవారం రోజున పోలీసులు అరెస్టు చేశారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలోని సర్వేనెంబర్ 42 లో ఉన్న 3.05 ఎకరాల భూమికి బినామీలను సృష్టించి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రధాన అనుచరుడు చౌటుప్పల్ మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గిరికటి నిరంజన్ గౌడ్ తన పేరున పట్టా చేసుకున్నాడు. 2022 నుండే ఈ భూమి ని పట్టా చేసుకోడానికి పక్కా ప్లాన్ చేశాడు.2023 లో భూ అక్రమాలంటూ మీడియాలో గరికటి నిరంజన్ గౌడ్ పై వచ్చిన కథనాలు ప్రసారమైన అధికారాన్ని అడ్డం పెట్టుకుని భూ కబ్జా, తన పేరు మీద పట్టా పుస్తకాలు తయారు చేయించాడు. చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి కోర్టులో పిటిషన్ వేసిన,కోర్టు ఆదేశాలతో రెవిన్యూ యంత్రాంగం విచారణ లో నిరంజన్ గౌడ్ చోర కళ బయటపడింది.ఈ వ్యవహారానికి నకిలీ 13 బి సృష్టించి, నకిలీ ప్రొసీడింగ్స్ ఇచ్చి ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించారని రెవిన్యూ అధికారులు విచారణలో తేల్చారు.తమ విచారణలో ఈ భూమి పాస్ పుస్తకాలు రావడానికి ఇచ్చిన ప్రొసీడింగ్స్ నకిలీవని, సమర్పించిన పత్రాలన్ని నకిలీవని అధికారులు తేల్చారు.అధికారాన్ని అడ్డం పెట్టుకొని వ్యవస్థల్ని కూడా తప్పుదోవ పట్టించే విధంగా నకిలీ ప్రొసీడింగ్స్ నకిలీ పత్రాలు సృష్టించి 12 కోట్ల విలువైన భూమిని కాజేయాలని చూసిన వారికి సహకరించిన అధికారులను పోలీసులు అరెస్టు చేశారు. చౌటుప్పల్ తహశీల్దార్ బి. వీరా బాయి గారి రిపోర్ట్ ప్రకారం పిటిషన్‌లో పక్కీర్ ప్రభాకర్ రెడ్డి R/o. మల్కపురం గ్రామము అను వ్యక్తి యదాద్రి-భువనగిరి జిల్లా కలెక్టర్ గారికి లేఖ ద్వారా సమర్పించిన విషయం ఏమనగా, మల్కపురం గ్రామములో కొంతమంది రాజకీయ నాయకులు Sy.No.42 లోని Ac.3.05 gts భూమి కి సంబందించి నకిలీ 13-B సర్టిఫికేట్ సృష్టించి పాస్‌బుక్‌లు



పొందారని పేర్కొన్నారు. అదే మాదిరిగా RDO లేఖ నెం. A/297/2024, తేదీ 01.05.2024 ప్రకారం మల్కాపూర్ గ్రామం Sy.No.42 లోని Ac.3.05 gts గల భూమి బ్లాక్ చేయబడిందని తెలిపారు. తరువాత RDO ఆదేశాల మేరకు విచారణ జరపగా, రికార్డుల ప్రకారం ఈ భూమి అసలు యజమాని తెల్లపాటి భూపేష్ అని తేలింది. అయితే 10.04.2022న అప్పటి తహశీల్దార్ భోగినేని మోహన్ రావు దరఖాస్తుపై UL2200004916 చెక్ లిస్ట్‌ను జిల్లా కలెక్టర్‌కు పంపి, మోహన్ రావుకి EPPB జారీ చేయాలని కోరినట్లు గుర్తించారు. చెక్ లిస్ట్‌లో 15.06.1994న సాదా రిజిస్ట్రేషన్ ద్వారా భూమి మోహన్ రావుకు అమ్మినట్లు నమోదు ఉన్నది. దీనిపై ఆధారంగా 28.04.2007న 13- B సర్టిఫికేట్ నెం. B/4835/2006 జారీ చేసినట్లు పేర్కొన్నారు. తరువాత రికార్డు సవరణల కోసం B/1810/2018, తేదీ 23.09.2019 నెంబరుతో చర్యలు తీసుకున్నట్లు చూపబడింది. చెక్ లిస్ట్‌లో 15.06.1994న సాదా రిజిస్ట్రేషన్ ద్వారా భూమి మోహన్ రావుకు అమ్మినట్లు నమోదు ఉన్నది. దీనిపై ఆధారంగా 28.04.2007న 13-B సర్టిఫికేట్ నెం. B/4835/2006 జారీ చేసినట్లు పేర్కొన్నారు. తరువాత రికార్డు సవరణల కోసం B/1810/2018, తేదీ 23.09.2019 నెంబరుతో చర్యలు తీసుకున్నట్లు చూపబడింది. కానీ విచారణలో ఆ ఎంట్రీలకు సంబంధించిన అసలు రికార్డులు లేవని, పంపిణీ రిజిస్టర్‌లో సంబంధిత పేజీ చిరిగిపోయినట్లు, అందుబాటులో ఉన్న పేజీ ప్రకారం అది కుల ధృవీకరణ పత్రానికి సంబంధించిన ఎంట్రీ అని గుర్తించారు. అందుబాటులో ఉన్న 13-B సర్టిఫికేట్ జిరాక్స్‌లో అప్పటి MRO యాది రెడ్డి పేరు కనిపించింది. 23.09.2019నాటి B/1810/2018 ప్రొసీడింగ్స్‌పై విచారణలో, అప్పటి తహశీల్దార్ పి. రవీంద్ర సాగర్ తాను అలాంటి ప్రొసీడింగ్స్ ఎప్పుడూ జారీ చేయలేదని స్పష్టం చేశారు. అంటే ఈ ప్రొసీడింగ్స్ నకిలీవని తేలింది.ఈ కాలంలో పని చేసిన VRO తనీర్ విజయ్‌కుమార్, అదనపు RI సైది రెడ్డి ఇద్దరూ కూడా తమ పేర్లతో చూపిన నివేదికలు తాము ఇవ్వలేదని లిఖితపూర్వకంగా తెలిపారు. ఈ విధంగా 13-B సర్టిఫికేట్ మరియు తదుపరి ప్రొసీడింగ్స్ నకిలీగా సృష్టించబడి, భూమి బదిలీకి దుర్వినియోగం చేసినట్లు విచారణలో వెల్లడైంది. అలాగే, BRS నాయకుడు గిర్కంటి నిరంజన్ గౌడ్ మరియు ఇతరులు బినామీలను సృష్టించి తప్పుడు పత్రాలతో భూమిపై ఒప్పందాలు చేసి, చివరకు భూమిని నిరంజన్ గౌడ్ పేరుతో రిజిస్ట్రేషన్ చేసినట్లు ఫిర్యాదు రావడంతో చౌటుప్పల్ మండలం తాసిల్దార్ గారు వారి వద్ద ఉన్న సంబంధిత డాక్యుమెంట్లు పిటిషన్ తో పాటు జతచేసి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అట్టి ధరఖాస్తు పై చౌటుప్పల్ పోలీసు స్టేషన్ లో Cr.No. 808/2025 ప్రకారం కేసు నమోదు చేయనైనది. ఇట్టి విషయములో ఏరోజు అనగా తేదీ 19.11.2025 రోజు ఉదయం అందాజ 11.30 గంటలకు ఏ1: గిరికంటి నిరంజన్ గౌడ్, R/0; మల్కపురం గ్రామము, చౌటుప్పల్ మండలం, యదాద్రి-భువనగిరి జిల్లా ,ఏ 2. ఉప్పు రాజేశ్ , S/o; వీరయ్య, R/o వనస్థలిపురం , హైదరబాద్. N/o. జాజిరెడ్డి గూడెం గ్రామము, అర్వపల్లి మండల్, సూర్యపేట జిల్లా. 3) భోగినేని మోహన్ రావు S/o వెంగయ్య, గువ్వాడి గ్రామం వరికుంటపాడు మండల్ నెల్లూరు జిల్లా. 4) అత్తాపురం నరేందర్ రెడ్డి R/o మల్కాపురం గ్రామం చౌటుప్పల్ మండల్ యాదాద్రి భువనగిరి జిల్లా.

## భూమి విషయంలో ఎస్ఐ జోక్యం

### - ట్యాంక్ ఎక్కి మహిళ నిరసన

**మహబూబాబాద్,నవంబర్ 19( వెలుతురు):**

తమ భూమి తమకు చెందకుండా ఎస్సై అడ్డుపడుతున్నాడంటూ, దీని వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఓ మహిళ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపింది. తమ భూమి విషయంలో ఎస్ఐ జోక్యంపై చర్యలు తీసుకోవాలని కోరింది. అయితే పోలీసులు సర్ది చెప్పి ఆమెను దింపారు. మహిళ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రానికి చెందిన మంగళంపల్లి ప్రసాద్‌కు ఇద్దరు సోదరులు. తమ తండ్రి వారసత్వంగా వచ్చిన 22 గుంటల వ్యవసాయ భూమిని ముగ్గురికి కాకుండా.. ఇద్దరికీ మాత్రమే పంపిణీ చేశాడు. దీంతో ప్రసాద్.. గత నెలలో తొర్రూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీన్ని పట్టించుకోకుండా




ఎస్సై ఉపేందర్.. ప్రసాద్, ఆయన భార్య ఏకాంతను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. వారికి రావాల్సిన ఏడు గుంటల భూమిని దక్కకుండా చేస్తున్నాడని ఏకాంత.. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి నిరసన తెలిపింది. సమాచారం అందుకున్న పోలీసులు.. సంఘటన స్థలానికి చేరుకుని ఆమెకు సర్ది చెప్పి.. కిందికి దింపేందుకు ప్రయత్నాలు చేసారు.

# హిందుత్వమే నా శ్వాస

**బండి సంజయ్ నోటి నుండి హిందుత్వం ఆగిపోతే నా శ్వాస ఆగిపోయినట్లే**

**హిందుత్వంతోనే తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే వాతావరణం తీసుకొస్తాం**

**జీహెచ్ఎంసీలో హిందుత్వంవల్లే 4 నుండి 48 సీట్లు గెలిచాం**

**ముస్లిం, క్రిస్టియన్ అనే తేడా లేకుండా మోదీ ప్రభుత్వం అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోంది కదా**

**మరి ఆ ముస్లింలు బీజేపీకి ఎందుకు ఓట్లు వేయడం లేదు?**

**ఎన్నికలొస్తే... మసీదుల్లో ముస్లింలంతా ఒక్కటై ప్రతిజ తీసుకుని బీజేపీకి వ్యతిరేకంగా ఎందుకు ఓటేస్తున్నారు**

**12 శాతం ముస్లింలంతా ఒక్కటైతే తప్పు లేనిది 80 శాతం హిందువులంతా ఓటు బ్యాంకుగా మారితే తప్పేంది?**

**హిందుత్వ వాదంతోనే గడపగడపకూ తిరుగుతా... తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చి తీరుతాం**

**సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేస్తే పంచాయతీలకు నయాపైసా రాదు**

**పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే**

**కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నారు**

**బీజేపీకి ఓటేసి గెలిపిస్తేనే పంచాయతీలు బాగుపడతాయి**

**హుజూరాబాద్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**

**కాంగ్రెస్ 2ఏళ్ల వైఫల్యాలపై కాషాయ సమరభేరీకి శ్రీకారం**

**కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఈనెల 26న 'సంతకాల సేకరణ'**

**కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్, చంద్రశేఖర్ తివారీ**

**కాషాయ సైనికుడు బండి సంజయ్ పై రూపొందించిన గీతాన్ని విడుదల చేసిన చంద్రశేఖర్ తివారీ**

**బలిరా...భళి భళిరే అంటూ సాగిన గీతానికి ఉత్సాహంతో చిందులేని బీజేపీ కార్యకర్తలు**




**హుజూరాబాద్ వెలుతురు నవంబర్ 19:** ఎవరేమనుకున్నా హిందుత్వం మాట్లాడుతూనే ఉంటానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుండ బద్దలు కొట్టారు. నా నోటి నుండి హిందుత్వం ఆగిపోయిందంటే అదేరోజు నా శ్వాస ఆగిపోయినట్లేనని స్పష్టం చేశారు. హిందుత్వ నినాదాన్ని గడప గడపకూ తీసుకెళ్లి తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చి తీరుతామని స్పష్టం చేశారు. "పహల్గాంలో అవయవాలు చూసి హిందువులను కాల్చి చంపారు. హైదరాబాద్ లో ముత్యాలమ్మ, పెద్దమ్మ ఆలయాలను కూల్చివేశారు. గోరక్షకులపై ముస్లింలు కాల్పులు జరిపారు. నిజామాబాద్ లో ముస్లిం వ్యక్తి కానిస్టేబుల్ ను చంపారు. డీసీపీ చైతన్యపై దాడి చేసింది ముస్లిం. మరి అట్లాంటప్పుడు హిందుత్వం మాట్లాడకుండా ఎందుకు ఉండాలి? తెలంగాణలో గత ఎన్నికల ముందు వరకు అధికారంలోకి దాదాపు వచ్చేసినంత వాతావరణ ఏర్పడిందంటే దానికి కారణం హిందుత్వమే. జీహెచ్ఎంసీలో 4 కార్పొరేటర్లుంటే... 48 స్థానాలను గెలిచామంటే దానికి కారణమూ హిందుత్వమే. కరీంనగర్ లో నేను ఎంపీగా గెలిచానంటే హిందుత్వమే కారణమని గల్లా ఎగరేసుకుని చెబుతా"అని తెలిపారు. నరేంద్రమోదీ ప్రభుత్వం హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అనే తేడా లేకుండా అందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. అయినప్పటికీ ఎన్నికలొస్తే మసీదుల్లో ఇమామ్, మౌలానాలంతా ముస్లింలందరితో ప్రతిజ తీసుకుని బీజేపీకి వ్యతిరేకంగా ఎందుకు ఓటు వేయిస్తున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరారు.

బుధవారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి పోలింగ్ బూత్ అధ్యక్షులు ఆ పైస్థాయి నాయకుల సమావేశానికి హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు పార్టీ రాష్ట్ర సంఘటనా మంత్రి చంద్రశేఖర తివారీ, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కరీంనగర్ ఇంఛార్జీ గంగిడి మనోహర్ రెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వైఫల్యాలపై రూపొందించిన 'కరపత్రం'తోపాటు సంతకాల సేకరణ పత్రాలను విడుదల చేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనా, బీఆర్ఎస్ పాలనా వైఫల్యాలపై ఈనెల 26న కరీంనగర్ పార్లమెంట్ పరధిలో ఇంటింటికీ వెళ్లి సంతకాల సేకరణ చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన ఉద్వేగ భరిత ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి చిత్తశుద్ధి లేనేలేదు. కేవలం కేంద్ర నిధుల కోసమే ఎన్నికలు నిర్వహించాలనుకుంటోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండేళ్లలో ఏ ఒక్క గ్రామ పంచాయతీకైనా నయాపైసా ఇచ్చిందా? ఇవ్వలేదు. అట్లాగే రేపు సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లేస్తే పైసలు ఎక్కడి నుండి తీసుకొస్తారు? ఎమ్మెల్యేకు కూడా సొంతంగా నిధులు లేనేలేవు. పొరపాటున కాంగ్రెస్ కు ఓటేస్తే పంచాయతీలకు ఒక్క పైసా కూడా రాదు. మరి పంచాయతీల నిధులు తెచ్చేది కేంద్రమే. 15వ సంఘం నిధులు, ఎంపీ లాడ్స్, జాతీయ ఉపాధి హామీ, సడక్ యోజన సహా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటినీ కేంద్రమే నిధులిస్తోంది. అట్లాంటప్పుడు కాంగ్రెస్ కు ఓటేసి ఏం లాభం? బీజేపీని గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయనే వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరుతున్నా.

విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నం. కేంద్ర నిధులతోనే ఆయా రంగాల అభివృద్ధి జరుగుతోంది. ప్రభుత్వ ఆసుపత్రులకు ఎన్ హెచ్ఎం నిధులిస్తున్నాం. ఇవి సరిపోకపోతే సీఎస్సార్ నిధులతో అవసరమైన మెడికల్ పరికరాలను కొనుగోలు చేసి అందిస్తున్నాం. హుజూరాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్, వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.5 కోట్ల సీఎస్సార్ నిధులతో మెడికల్ పరికరాలను అందజేసినం. హుజూరాబాద్ లో స్టేడియం కోసం రూ.10 కోట్లు విడుదల చేయబోతున్నాం. తెలంగాణకు సీఐఆర్ఎఫ్ కింద రూ.1200 కోట్లు తీసుకొస్తే...



అందులో రూ.500 కోట్లను కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి తీసుకొచ్చి ఖర్చు చేస్తున్నం. గన్నేరువరం చిరకాల వాంఛ గన్నేరువరం బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.70 కోట్లు విడుదల చేయించినం. మరి కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద నయాపైసా లేదు. మరి ఆ పార్టీకి ఓట్లేస్తే పంచాయతీలకు ఒరిగేదేముంది? గతంలో బీఆర్ఎస్ కు ఓటేసిన పాపానికి సర్పంచులు ఆత్మహత్య చేసుకునే దుస్థితి వచ్చింది. బీజేపీకి ఓట్లేసి గెలిపిస్తే పంచాయతీలకు నిధులు తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటా. అవసరమైతే సీఎస్సార్ నిధులు తీసుకొచ్చి పంచాయతీలకు ఖర్చు చేస్తా. ఈ విషయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరుతున్నా.

కాంగ్రెస్ రెండేళ్ల పాలనా వైఫల్యాలు, బీఆర్ఎస్ 10 ఏళ్ల వైఫల్యాలను వివరిస్తూ కరపత్రం రూపొందించాం. ఇంటింటికీ పంపాలి. అట్లాగే కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ఈనెల 26 నుండి 'సంతకాల సేకరణ' కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఈనెల 26న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మీ మీ పోలింగ్ బూత్ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి కరపత్రం అందించి 'సంతకాల సేకరణ' చేయాలని కోరుతున్నా. ప్రజలందరి సంతకాలతో కూడిన పత్రాలను ప్రత్యేక రథం తయారు చేయించి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులకు అందజేస్తాం. ఆ తరువాత కూడా కాంగ్రెస్ మెడలు వంచి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ఆందోళనలను ఉద్యమం చేస్తాం.

కాంగ్రెస్ రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ ఫెస్టివల్' నిర్వహించాలని నిర్ణయించడం సిగ్గు చేటు. ఏం సాధించారని తెలంగాణ రైజింగ్ ఫెస్టివల్ నిర్వహిస్తారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే మీరు జరుపుకోవాల్సింది "తెలంగాణ రైజింగ్ ఫెస్టివల్" కానే కాదు.... "తెలంగాణ డౌన్ ఫాల్ ఫెస్టివల్ (తెలంగాణ పతన వేడుకలు) నిర్వహించుకుంటే బాగుండేది. లేకపోతే కాంగ్రెస్ సింకింగ్ ఫెస్టివల్ (కాంగ్రెస్ దిగజారుడు ఉత్సవాలు) నిర్వహిస్తామంటే బాగుండేది. మార్పు తెస్తామంటూ కాంగ్రెస్ పార్టీ "అభయ హస్తం" పేరుతో గత అసెంబ్లీ ఎన్నికల్లో 420 హామీలతో 42 పేజీల మేనిఫెస్టోను విడుదల చేశారు కదా? ఎన్ని అమలు చేశారో చెప్పండి. 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేస్తామని ఊదరగొట్టారు కదా? మహిళలకు ప్రతినెలా 2,500, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? ఏటా రైతులకు, కౌలు రైతులకు 15 వేలు, వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇచ్చారా? నిరుద్యోగులకు ప్రతి నెలా 4 వేల నిరుద్యోగ భ్రుతి ఇస్తామన్నారు కదా ఏమైంది? ఏడాదిలో లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు ఎందుకు చేయలేదు? పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తానన్నారు కదా? వృద్ధులకు ప్రతినెలా 4 వేల పెన్షన్, విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు....చేస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో ఊరూవాడా ఢంకా బజాయించి చెప్పారు ఏమైంది?

రైతుల కోసం వరంగల్ డిక్లరేషన్ అమలు చేస్తామన్నారు. హైదరాబాద్ లో మీటింగ్ పెట్టి 'యూత్ డిక్లరేషన్' ప్రకటించారు. చేవెళ్లలో మీటింగ్ పెట్టి 'ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్' ను అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. కామారెడ్డిలో మీటింగ్ పెట్టి బీసీలకు 6 నెలల్లోపే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని "కామారెడ్డి డిక్లరేషన్"అని ప్రకటించారు. మరి వీటిలో ఏ ఒక్క డిక్లరేషన్ అయినా అమలు చేశారా? జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచారని కాంగ్రెస్ సంబురపడుతున్నారు. ముస్లిం ఓట్లతో డబ్బులను నీళ్లలా ఖర్చు చేసి గెలిచారే తప్ప తెలంగాణలో కాంగ్రెస్ పట్ల తీవ్రమైన వ్యతిరేకత ఉంది. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదు. బీజేపీ కార్యకర్తలంతా కచ్చితంగా ఏదో ఒక ఎన్నికల్లో గెలిచి ప్రజాప్రతినిధులుగా గెలవాలని కోరుతున్నా. అప్పుడే ప్రజల కష్ట నష్టాలు అర్ధమవుతాయి. కచ్చితంగా పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేయాలని కోరుతున్నా. గ్రామాలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం కేంద్రంలోని నరేంద్రమోదీదే. రైతులకు రెట్టింపు గిట్టుబాటు ధరను అందిస్తామని మాట ఇచ్చి నిలుపుకున్నం. క్రమం తప్పకుండా కిసాన్ సమ్మాన్ నిధులను అందిస్తున్న ఘనత మాదే.

ఇగ బీఆర్ఎస్ పాలనలో ప్రజలు నరకయాతన చూశారు. పంచాయతీలకు తీవ్రమైన నష్టం జరిగింది. సర్పంచులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆత్మహత్య చేసుకునే స్థాయికి చేరారు. సర్పంచులు అప్పులపాలు కావడానికి కారకులు బీఆర్ఎస్సే. ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలే. రూ.6 లక్షల కోట్ల అప్పు చేసి కూడా ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వకుండా రాష్ట్రాన్ని దోచుకున్నారు. ఈ విషయాలన్నీ ప్రజలకు వివరించాలని కోరుతున్నా.

హిందుత్వం మాట్లాడాలా? వద్దా?... బరాబర్ మాట్లాడతా. బండి సంజయ్ నోటి నుండి హిందుత్వం ఆగిపోయిన నాడు నా శ్వాస ఆగిపోయినట్లే. బరాబర్ మాట్లాడి తీరుతా. బీజేపీ మూల సిద్ధాంతమే హిందుత్వం. ఆ హిందుత్వంతోనే వరుసగా 3 సార్లు కేంద్రంలోకి అధికారంలోకి వచ్చాం. పహల్గాంలో అవయవాలు చూసి హిందువులను కాల్చి చంపారు. హైదరాబాద్ ముత్యాలమ్మ, పెద్దమ్మ ఆలయాలను కూల్చివేశారు. గోరక్షకులపై ముస్లింలు కాల్పులు జరిపారు. నిజామాబాద్ లో ముస్లిం వ్యక్తి కానిస్టేబుల్ ను చంపారు. డీసీపీ చైతన్యపై దాడి చేసింది ముస్లిం. మరి అట్లాంటప్పుడు హిందుత్వం మాట్లాడాలా? వద్దా? తెలంగాణలో గత ఎన్నికల ముందు వరకు అధికారంలోకి దాదాపు వచ్చేసినంత వాతావరణ ఏర్పడింది. ఎట్లా ఏర్పడిందో తెలుసా? హిందుత్వంవల్లే. నేను హిందుత్వం కోసం, ప్రజల కోసం పోరాటం చేయాలనే అమిత్ షా చెప్పి నాకు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పగించారు. హిందువులను ఓటు బ్యాంకుగా మార్చాం కాబట్టే జీహెచ్ఎంసీలో 4 కార్పొరేటర్లుంటే... 48 స్థానాలను గెలిపించగలిగాం. హిందుగాళ్లు బొందుగాళ్లు అంటూ కేసీఆర్ హేళన చేస్తే హిందువులంతా ఒక్కటై బీఆర్ఎస్ ను ఓడించి హిందువుల సత్తా చూపారు. గల్లా ఎగరేసి చెబుతున్నా..కరీంనగర్ లో హిందూ ఓటు బ్యాంకు ద్వారానే నేను ఎంపీగా గెలిచిన. దుబ్బాక, హుజూరాబాద్, మునుగోడులో వేలాది మంది హిందుత్వం కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేసి రామరాజ్యం కోసం కష్టపడి పనిచేశారు. ముస్లింలను పొగుడుతున్న పార్టీల నోట కూడా "జై శ్రీరాం' అనే మాట రావాలనే కసితో పనిచేస్తున్నా.

నేనడుగుతున్నా....ముస్లింలకు మోదీ ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు అందిస్తోంది కదా? ఉచితంగా బియ్యం హిందువులకే కాదు ముస్లింలకు ఇస్తున్నారు. జాతీయ రహదారులు, కిసాన్ సమ్మాన్ నిధులుసహా సంక్షేమ పథకాలన్నీ హిందు, ముస్లిం, క్రైస్తవులు అనే తేడాలేకుండా అందరికీ ఇస్తున్నారు కదా? మరి ఆ ముస్లింలు బీజేపీకి ఎందుకు ఓట్లు వేయడం లేదు?. ఎన్నికలు జరిగితే ఇమామ్ లు, మౌలానాలు మసీదుల్లో మీటింగ్ పెట్టి ముస్లింలంతా ఒక్కటై బీజేపీకి వ్యతిరేకంగా ఓటేయాలని ప్రతిజ తీసుకుని ఎందుకు ఓట్లేస్తున్నరు. ఒక్కసారి గుండెమీద చేయి వేసుకుని ఆత్మ విమర్శ చేసుకోవాలి. 12 శాతం ముస్లింలు ఒక్కటై బీజేపీకి వ్యతిరేకంగా కరెక్టా? 80 శాతం మంది హిందువులను ఏకం చేసి ఓటు బ్యాంకు మారుస్తానంటే తప్పా? కాషాయ జెండా కన్పిస్తేనే అరెస్ట్ చేస్తున్న కాంగ్రెస్ నేతలు... 15 నిమిషాల టైమిస్తే హిందువులను కాల్చి చంపుతామని బెదిరించిన ఒవైసీని అరెస్ట్ చేయకుండా ఆయనతో కలిసి అంటకాగుతుంటే ఏమనాలి? ఎక్కడైనా మసీదులు కూల్చామా? లేదే... కానీ దేవాలయాలను ఎందుకు కూలుస్తున్నారు? గో హత్యలు ఎందుకు జరుగుతున్నాయి? ముస్లిం మహిళలు మా ఆడబిడ్డలుగా భావించి కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం వ్యతిరేకించినా ట్రిపుల్ తలాక్ తీసుకొచ్చిన ఘనత మోదీదే. ముస్లిం మహిళలు సంతోషంగా ఉండటం ఆ పార్టీలకు ఇష్టం లేదు. అయినా ఆ పార్టీలు సెక్యులర్ పార్టీలట. మేం మాట్లాడితే మతతత్వ వాది అంటారా? అట్లయితే మేం బరాబర్ మతతత్వవాదినే. ఇదే హిందుత్వ వాదంతో గడపగడపకూ తిరుగుతా. తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చి తీరుతాం.

# అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు.ప్రేమ, శాంతితో కూడిన వసుధైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలందించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ఆదుకుంటుందని ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారనిపేర్కొన్నారు.

## ఎందరినో ప్రభావితం చేసిన సత్యసాయిబాబా

ఎంతో మందిని ప్రభావితం చేసిన వ్యక్తి శ్రీ సత్యసాయిబాబా అని ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు.. ప్రపంచానికి ఆధ్యాత్మికంగా వెలుగులిచ్చిన అరుదైన శక్తి శ్రీ సత్యసాయి బాబా అని పవన్ కళ్యాణ్ అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి శతజయంతి వేడుకల్లో ఆయన ప్రసంగించారు. అనంతపురం లాంటి వెనుకబడిన ప్రాంతంలో సత్యసాయి జన్మించడం ఎంతో ప్రత్యేకమైన విషయం అన్నారు పవన్ కళ్యాణ్.. విదేశాల్లో కూడా సత్యసాయి ప్రభావం అపారంగా ఉంది. ఎన్నో దేశాల్లో అనేక మంది భక్తులను చూసాను. ఆయన చూపిన మానవతా మార్గం ప్రపంచ వ్యాప్తంగా మార్పును తీసుకువచ్చింది అని అన్నారు. సత్యసాయి బాబా ప్రజల ప్రాథమిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని సామాన్యుడికి తాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేశారని పేర్కొన్నారు పవన్ కళ్యాణ్.. జల్ జీవన్ మిషన్‌కు ముందుగానే ఆయనే ఆలోచించారు. నీటి కోసం ఎన్నో ఎడారులు తిరిగిన ప్రజలకు ఆశగా నిలిచారు. అలాంటి సేవా తత్పరత అరుదైనది అని పవన్ పేర్కొన్నారు.సచిన్ టెండూల్కర్, ఐఏఎస్‌లు, శాస్త్రవేత్తలు, ప్రపంచ నాయకులు సహా వేలాది మంది సత్యసాయి సేవా సిద్ధాంతం, ఆధ్యాత్మికత, మానవతా మార్గం ప్రభావంతో మారిపోయారని పవన్ చెప్పారు.సత్యసాయి బోధనలు కాలాతీతం. ప్రేమ, సేవ, దయ?ఇవి ఆయన సందేశం అని గుర్తు చేశారు పవన్ కల్యాణ్? ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తాం అని ప్రకటించారు.. ఇది కేవలం వేడుక కాదు.. ఒక మహానీయుని భావజాలాన్ని తరువాతి తరాలకు అందించే సంకల్పం' అని పవన్ కళ్యాణ్ అన్నారు. మన కంటే ఎక్కువగా శ్రీ సత్యసాయి బాబా గురించి విదేశాలకు తెలుసు అని చెప్పారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్..

## సర్వమానవ సంక్షేమమే బాబా ధ్యేయం

విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమమే సత్యసాయి బాబా మార్గమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భూమిపై మనకు తెలిసిన.. మనం చూసిన దైవస్వరూపం సత్యసాయిబాబా అని కొనియాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో చంద్రబాబు మాట్లాడారు. ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్, పలువురుమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారు. ప్రపంచమంతా ప్రేమను పంచారు. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెప్పేవారు. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. 102 విద్యాలయాలు నెలకొల్పారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోంది. ట్రస్ట్‌కు 7లక్షల మందికి పైగా వాలంటీర్లు ఉన్నారు. ప్రభుత్వాల కంటే వేగంగా సత్యసాయి స్పందించేవారు. ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి. సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. సత్యసాయి సిద్ధాంతాన్ని అందరూ అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన సేవా సిద్ధాంతాలను విశేషంగా అభినందించారు. ప్రపంచం చూసిన ప్రత్యక్ష దైవం, ప్రేమ, సేవలకు ప్రతిరూపం శ్రీ సత్యసాయి బాబా. సత్యసాయి బాబా జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సత్యసాయి బాబా వ్యక్తిత్వంలో ఒక అసాధారణ ఆకర్షణ ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. నాస్తికులని కూడా ఆధ్యాత్మికత వైపు మళ్లించే శక్తి ఆయనలో ఉందని అన్నారు చంద్రబాబు.. 'మానవ సేవే మాధవ సేవ' అనే బాబా సిద్ధాంతమే ప్రపంచానికి నిజమైన సందేశమని సీఎం అన్నారు. సత్యసాయి బాబా ఒకటో తరగతి నుండి పీహెచ్‌డీ వరకు పూర్తిగా ఉచితంగా విద్య అందించి లక్షల్లో విద్యార్థుల భవిష్యత్తును మలిచారని చంద్రబాబు గుర్తుచేశారు. కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, ఆస్పత్రులు, నీటి ప్రాజెక్టులు, సేవా సంస్థలు ద్వారా వేలాది మందికి ప్రాణాధారం అయ్యారని తెలిపారు. భక్తులపై అపారమైన ప్రేమ చూపిన సత్యసాయి బాబా, వారిని ఎల్లప్పుడూ 'బంగారూ' అని పిలిచేవారని సీఎం గుర్తుచేశారు. అది ఆయన హృదయపూర్వక ప్రేమకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. 'సత్యసాయి సిద్ధాంతం అందరూ అర్థం చేసుకోవాలి' సూచించారు.. ప్రపంచమంతా ప్రేమను పంచారు.. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెబుతారని తెలిపారు.. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారిన గుర్తించారు.. ఏకంగా 102 విద్యాలయాలు నెలకొల్పారు.. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారని.. ఏకంగా 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోందని తెలిపారు సీఎం నారా చంద్రబాబు నాయుడు..

# బెంగళూరుతో పట్టపగలే దోపిడీ

**- ఎటిఎంకు తరలిస్తున్న డబ్బుతో పరార్**

**బెంగళూరు,నవంబర్ 19( వెలుతురు):**
పట్టపగలే నడిరోడ్డుపై భారీ దొంగతనం జరిగింది. పన్ను అధికారులమంటూ వచ్చిన దుండగులు ఏడు కోట్ల రూపాయలతో పరారీ అయ్యారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ ఘటన చోటుచేసుకుంది. మీడియా కథనాల ప్రకారం.. బెంగళూరులోని జేపీ నగర్‌లో ఉన్న ఒక ప్రైవేటు బ్యాంక్ బ్రాంచ్ నుంచి క్యాష్ వ్యాన్‌లో ఏటీఎంకు నగదు తరలిస్తున్నారు. ఆ వ్యాన్ అశోకా పిల్లర్ ప్రాంతంలో ఉండగా.. అకస్మాత్తుగా ఒక కారు అడ్డుగా వచ్చింది. అందులో వ్యక్తులు నగదు ఉన్న వాహనం వద్దకు వచ్చి.. పన్ను విభాగ అధికారులమని, పత్రాలు చూపించాలని హడావుడి చేశారు. వ్యాన్ సిబ్బంది స్పందించేలోపే.. వారిని, డబ్బును కారులోకి బలవంతంగా ఎక్కించారు. కొంతదూరం కారుపోనిచ్చి, ఆ సిబ్బందిని బలవంతంగా దింపేశారు. తర్వాత ఆ డబ్బుతో పరారయ్యారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టాయి. సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నాయి. కరడుగట్టిన దోపిడీ ముఠాలు దీనివెనక ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

# పుట్టపర్తిలో ప్రధాని మోడీకి ఘనస్వాగతం

**- స్వాగతించిన సిఎం చంద్రబాబు, డిప్యూటి పవన్**

**- సత్యసాయితో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న మోడీ**



**పుట్టపర్తి,నవంబర్19( వెలుతురు):**
ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం మరోసారి ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చారు.. పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సత్యసాయి మహా సమాధిని దర్శించుకుని నివాళులర్పించారు.. అయితే, తన పర్యటనకు ముందు.. తన పుట్టపర్తి టూర్‌పై ఎక్స్‌లో పోస్ట్ చేశారు ప్రధాని నరేంద్ర మోడీ.. తనకు సత్యసాయితో ఉన్న అనుబంధాన్ని.. ఆయన సేవలను కొనియాడుతూ.. గతంలో తాను సత్యసాయిని కలిసిన ఫొటోలను షేర్ చేశారు.. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర సోదరీమణులలో ఒకరిగా ఉండటానికి ఎదురుచూస్తున్నాను. సమాజ సేవ, ఆధ్యాత్మిక మేల్కొలుపు కోసం ఆయన జీవితం, చేసిన ప్రయత్నాలు తరతరాలకు మార్గదర్శకంగా ఉంటాయి. ఆయనతో సంభాషించడానికి మరియు ఆయన నుండి నేర్చుకోవడానికి కొన్ని సంవత్సరాలు నాకు వివిధ అవకాశాలు లభించాయని అంటూ ఎక్స్‌లో పేర్కొన్నారు ప్రధాని మోడీ.. ఇక, మా సంభాషణల నుండి కొన్ని దృశ్యాలు ఇక్కడ ఉన్నాయి అంటూ.. సత్యసాయి బాబాను గతంలో కలిసిన కొన్ని చిత్రాలను ఎక్స్‌లో పంచుకున్నారు..



# మద్యం కుంభకోణంలో కీలక పరిణామం


**- చెవిరెడ్డి ఆస్తుల జప్తునకు ఆదేశం**



**అమరావతి,నవంబర్19( వెలుతురు):**
వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ స్కామ్‌లో నిందితుల ఆస్తుల జప్తు ప్రక్రియ కొనసాగుతోంది. ఈక్రమంలో వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబ ఆస్తుల జప్తునకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మోహిత్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డి పేరిట ఉన్న ఆస్తుల జప్తునకు ఆదేశాలిచ్చింది. కేవీఎస్ ఇన్‌ఫ్రా ఎండీ చెవిరెడ్డి లక్ష్మి పేరిట ఉన్న ఆస్తుల జప్తునకు ఆదేశాలు జారీ చేసింది. చెవిరెడ్డి కుటుంబం అక్రమంగా, కమిషన్ల ద్వారా భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు సిట్ గుర్తించింది. రూ.54.87 కోట్లను నల్లధనంగా మార్చినట్లు తేల్చింది. తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని పలు ఆస్తుల జప్తునకు ఆదేశించింది. అధికారం అండతో మోసపూరిత భూ లావాదేవీలు భారీగా చేసినట్లు సిట్ నిర్ధరించింది. అవినీతి నిరోధక, నేర చట్టాల సెక్షన్ల ప్రకారం జప్తునకు అనుమతించాలంది. సిట్ విజ్ఞప్తి మేరకు చెవిరెడ్డి కుటుంబ ఆస్తుల జప్తునకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించింది. ఈ మేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు.

# 22న ఆగేయ బంగాళాఖాతంలో అల్పపీడనం

**- భారత వాతావరణ కేంద్రం వెల్లడి**



**అమరావతి,నవంబర్ 19( వెలుతురు):**
నైరుతి బంగాళాఖాతం, పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తు వరకూ విస్తరించి ఉందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నెల 22న ఆగేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, అనంతరం అది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ తదుపరి 48 గంటల్లో మరింత బలపడే అవకాశముందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. అదే విధంగా కొమోరిన్ పరిసర ప్రాంతాలపై మంగళవారం ఏర్పడిన అల్పపీడనం బుధవారం ఉదయానికి లక్షద్వీప్ దీవులకు సరిహద్దు, మాల్దీవుల ప్రాంతాలకు విస్తరించిందని తెలిపింది. దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించిందని పేర్కొంది. ఇది రానున్న 24 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదులుతుందని వెల్లడించింది. వీటి ప్రభావంతో గురువారం ఉత్తర కోస్తా, యానాంలో పొడి వాతావరణం, దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో ఒకట్రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు.

# మారేడిమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్

**- ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతం**

**- టెక్ శంకర్,నంబాల తదితరులు ఉన్నట్లు సమాచారం**



**విశాఖపట్టణం,నవంబర్19( వెలుతురు):**
మారేడిమిల్లిలో బుధవారం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతమయ్యారు. వీరంతా హిడ్మా ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న వారేనని పోలీసులు అనుమానిస్తున్నారు. సౌత్ జోనల్ కమిటీ సభ్యుడు, ఆంధ్రా ఒరిస్సా బోర్డర్ ఇన్చార్జి జోగారావు అలియాస్ టెక్ శంకర్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. అలాగే పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు ప్రొటెక్షన్ టీం కమాండర్, డివిజనల్ కమిటీ సభ్యురాలు జ్యోతి కూడా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. మావోయిస్టు పార్టీ కమ్యూనికేషన్ టీం ఛీఫ్, సౌత్ జోనల్ కమిటీ మెంబర్ సురేష్ అలియాస్ రమేష్, ఏరియా కమిటీ సభ్యులు జాగరగొండ ఏరియా మిలిషియా కమాండర్ లోకేష్ అలియాస్ గణెలిష్ కూడా హతమయ్యారు. వీరితో పాటు జాగరగొండ డిప్యూటీ కమాండర్, ఏరియా కమిటీ సభ్యుడు శ్రీను అలియాస్ వాసు.. జాగరగొండ డివిజినల్ కమిటీ, ఏరియా కమిటీ సభ్యురాలు అనిత, ఇదే కమిటీలో సభ్యురాలు షమ్మి ఎన్‌కౌంటర్‌లో మరణించారు. మొత్తం ఏడుగురు మావోయిస్టులు మరణించినట్టు అధికారులు ధృవీకరించారు. వీరి తలలపై లక్షల రివార్డు ఉందని స్పెషల్ ఇంటలిజెన్స్ బ్యూరో చెబుతోంది. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలోని ఐదు జిల్లాల్లో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలో ఐదు జిల్లాలో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. అంతేకాకుండా ఈరోజు కూడా ఏజెన్సీలో నక్సల్స్, పోలీసులకు మధ్య కాల్పులు జరిగినట్లు తెలిపారు. ఉదయం ఏడు గంటల సమయంలో ఏజెన్సీలో కాల్పులు జరిగాయని.. ఏడుగురు నక్సలైట్స్ చనిపోయారని తెలిపారు. వీరిలో నలుగురు పురుషులు, ముగ్గరు మహిళలు ఉన్నారన్నారు. వారిని పూర్తిగా గుర్తించాల్సి ఉందని చెప్పారు. మారేడుమిల్లిలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్ ప్రాంతానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఈఎన్‌కౌంటర్ జరిగినట్లు వెల్లడించారు. చనిపోయిన వారిలో జ్యోగారావు అలియాస్ టేక్ శంకర్ ఒక్కరినే గుర్తించామని తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన జ్యోగారావు పదేళ్లుగా మావోగా ఉన్నారని.. ఇతర సమాచారాన్ని త్వరలోనే వెల్లడిస్తామని ఏడీజీ తెలిపారు. డీజీ ఇంకా మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీకి రావాలని మావోయిస్టులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిఘా వర్గాలు వారి కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. నవంబరు 17న కీలకమైన ఆపరేషన్ చేపట్టామని.. నిన్న మారేడుమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా, మరో ఐదుగురు ఎన్ కౌంటర్‌లో చనిపోయినట్లు చెప్పారు. వాళ్ల నుంచి సేకరించిన సమాచారంతో ఎక్కడెక్కడ మావోయిస్టులు ఉన్నారని దృష్టి పెట్టామని అడిషనల్ డీజీ వెల్లడించారు. ఎన్టీఆర్, కృష్ణా, కాకినాడ, కోనసీమ, ఏలూరు జిల్లాల నుంచి యాభై మంది మావోయిస్టులను పట్టుకున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎవరికీ ప్రమాదం జరగకుండా ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. ÷ూష్ట్ర చరిత్రలో ఇంతమంది కీలక వ్యక్తులను పట్టుకోవడం ఇదే ప్రథమమన్నారు. కేంద్ర, రాష్ట్ర, ఏరియా, కమిటీ సభ్యులు, ప్లాటూన్ టీంలను పట్టుకున్నట్లు తెలిపారు. వారిని నుంచి వెపన్స్ 45, 272 రౌండ్స్, రెండు మ్యాగజైన్, 750 గ్రాముల వైర్, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. తమ ఫీల్డ్ సిబ్బంది ప్రణాళిక ప్రకారం ఆపరేషన్ పూర్తి చేశారన్నారని.. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఇంటిలిజెన్స్ విభాగం ఈ విషయంలో బాగా పని చేసిందని కొనియాడారు. ముందే సమాచారం వచ్చినప్పటికీ వారిపై నిఘా పెట్టామని.. వారి ఆలోచనలు, కార్యకలాపాలను గమనించినట్లు వివరించారు. అన్నీ సెట్ చేసుకున్నాక ఒకేసారి వారందరినీ పట్టుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది ఇటీవల సరెండర్ అయ్యారని.. వాళ్ల ద్వారా సమాచారం వెళితే ఇబ్బందులు ఉంటాయని మావోలు భావించారన్నారు. అందుకే కొన్ని రోజులు షెల్టర్ తీసుకునేందుకు ఏపీలో పలు ప్రాంతాలను ఎంచుకున్నారనట్లు చెప్పుకొచ్చారు. మళ్లీ సమయం చూసి వాళ్ల ప్రాంతాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారని.. మావోల మూవ్‌మెంట్, ప్లాన్లపై ఇతర సమాచారం లేదన్నారు. హిడ్మాను పట్టుకున్నాక చంపామనే ప్రచారంలో నిజం లేదని అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా స్పష్టం చేశారు. మరోవైపు పట్టుబడ్డ 50 మంది మావోయిస్టులను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు తరలించారు. భారీ భద్రత నడుమ మావోయిస్టులను ఏలూరు , కాకినాడ, కోనసీమ, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల నుంచి కమాండ్ కంట్రోల్ రూమ్‌కు పోలీసులు తరలించారు. అలాగే ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు. ఇప్పటికే 5 జిల్లాల ఎస్పీలు ,రేంజ్ ఐజీలు కమాండ్ రూమ్‌కు చేరుకున్నారు. మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న రైఫిల్స్, పిస్టల్స్, డిటోనేటర్లు, మ్యా÷-జగైన్లు ,మొబైల్స్, సిమ్ కార్డులు,పెన్ డ్రైవ్‌లు, విప్లవ సాహిత్యం, హిడ్మా ఫొటోలను స్వాధీనం చేసుకుని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు పోలీసులు తరలించారు. మరోవైపు మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మిగిలిన మావోయిస్టులు లొంగిపోవడం మంచిదన్నారు. జర్నలిస్టులకు హిడ్మా లేఖ రాయడం గురించి తెలియదు. హిడ్మా ఎదురుకాల్పుల్లోనే చనిపోయారు. ఆయన్ను పట్టుకున్నాక చంపారనే విషయంలో వాస్తవం లేదు. మావోయిస్టు రహిత ఆంధ్రప్రదేశ్ కోసం కృషి చేస్తున్నాం. మావోయిస్టుల ప్లాన్ ఏంటో, కానూరులో ఎందుకున్నారో దర్యాప్తు చేస్తున్నాం. త్వరలో చాలా మంది లొంగిపోతారు. అరెస్టుల వల్ల భయపడాల్సిన అవసరం లేదు. ఛత్తీస్‌గఢ్‌లో చాలా చోట్ల దాడులు జరుగుతున్నాయి. దీంతో అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు మావోయిస్టులు వెళ్తున్నారు. ఈక్రమంలో వారు పట్టుబడుతున్నారని ఏడీజీ తెలిపారు.

# వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం

- గాడిన పెట్టి ముందుకెళ్తున్నాం
- సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లతో సాగుతున్నాం
- రైతులు సేంద్రియ వ్యవసాయంతో సాగాలి
- పంటలను విదేశాలకు ఎగుమతి చేసే దశ రావాలి

అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



**కడప,నవంబర్ 19( వెలుతురు):**
వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు పునరుద్ఘాటించారు. తాము తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు చక్కదిద్దుతున్నామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నామని, సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని చంద్రబాబు చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ముందుకు తీసుకుని వెళుతున్నామని అన్నారు. కడప జిల్లాలో అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. తాను కూడా రైతు బిడ్డనే అని చెప్పిన చంద్రబాబు, తనకు రైతుల సమస్యలు బాగా తెలుసని చెప్పారు. రైతులను ఆదుకునేందుకు రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. కడపజిల్లా పెండ్లిమర్రిలో ఈ సాయంత్రం నిర్వహించిన రచ్చబండ లో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు రైతులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు పలు అంశాలు వెల్లడించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అమలు చేశామని చంద్రబాబు అన్నారు. సూపర్‌సిక్స్ సాధ్యమేనా అని ప్రశ్నించారు.. సూపర్‌సిక్స్ హామీలను సూపర్‌హిట్ చేశాం అన్నారు. రెండో విడత పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేశాం అన్నారు. రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులకు రూ.3,200 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు చొప్పున జమ చేశామని అన్నారు. 2024 జనవరి 19న 'రా కదిలి రా' కార్యక్రమం కోసం కమలాపురం వచ్చాను.. నాడు ఏ ఉత్సాహంతో ఉన్నారో.. ఇప్పుడూ అదే ఉత్సాహంతో ఉన్నారు.కడపలో నిర్వహించిన మహానాడును విజయవంతం చేశారు.మహానాడు ద్వారా కడప గడ్డపై టీడీపీ సత్తా ఏంటో నిరూపించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం అని అన్నారు. అయితే రైతులు ప్రకృతి సేద్యంపై దృష్టి పెట్టి లాభాలు పెంచుకోవాలని సూచించారు. మనం పండించిన పంటలను ఇతర దేశాలకూ ఎగుమతి చేయాలి,ఇతర దేశాలకు ఎగుమతి చేస్తేనే రైతులకు ఆదాయం వస్తుంది,పాత పద్ధతిలోనే వ్యవసాయం చేస్తామంటే.. రైతులకు ఇబ్బందులు వస్తాయన్నారు. రైతుల అభివృద్ధి కోసం పంచ సూత్రాలు తీసుకొచ్చాం..పంచ సూత్రాలను రైతులు అమలు చేస్తే.. సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలన్నారు. డబల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రంలో ఎప్పుడూ లేని అభివృద్ధి చేస్తున్నాం అని వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం జనసేన, బీజేపీతో కలిసి పనిచేస్తున్నాం అని అన్నారు. నేనూ రైతుబిడ్డనే.. మా నాన్నకు వ్యవసాయంలో సహాయం చేసేవాడిని. ఎన్ని ఇబ్బందులొచ్చినా.. నదుల అనుసంధానం పూర్తి చేస్తా..నదుల అనుసంధానం పూర్తి చేసి.. అన్ని ప్రాంతాలకు నీళ్లు ఇస్తాం,రైతులకు రూ.10 వేల కోట్ల విలువైన విద్యుత్‌ను ఉచితంగా ఇస్తున్నాం. రాయలసీమలో పుట్టాను.. రాయలసీమ ప్రజల కష్టాలు తెలుసు అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు విస్మరిస్తే రాయలసీమ ఎడారి అవుతుందన్నారు, రాయలసీమ ప్రజల్లో ఆశలు చిగురింపచేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.

# చంద్రబాబు కాపీనేత..

**- ఏది మంచిదైతే అది తనదేనని ప్రచారం**

**- వైసిపి రైతుభరోసాకు కాపీయే అన్నదాత సుఖీభవ**

**- మాజీమంత్రి కురసాల కన్నబాబు విమర్శలు**




**కాకినాడ,నవంబర్ 19( వెలుతురు):**
చంద్రబాబు ఒక కాపీ నేత.. ఎక్కడైనా ఒక బెస్ట్ ఉంటే దాన్ని తీసుకుని ఇది నాదేనని చెప్పుకోవటంలో దిట్ట అని వైసీపీ మాజీమంత్రి కురసాల కన్నబాబు అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం.. వైసీపీ రైతు భరోసా పథకానికి కాపీ.. రైతులను అప్పుల కోసం తిరగొద్దనే లక్ష్యంతో రైతు భరోసా పథకం తెచ్చిన జగన్.. గతంలో చంద్రబాబు హయాంలో ఎన్నికల హామీలు ఎగ్గొట్టడం అలవాటు అయింది. కానీ, జగన్ ఇచ్చిన.. ఇవ్వని హామీలు కూడా అమలు చేశారని పేర్కొన్నారు. గత ఎన్నికలకు ముందు అన్నదాత సుఖీభవ పథకం- పీఎం కిసాన్ కు అదనమని చెబుతున్నారు.. తొలి ఏడాది రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా ఎగ్గొట్టారని మాజీమంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. అయితే, గత వైసీపీ హయంలో 53 లక్షల మందికి పథకాన్ని అమలు చేస్తే.. చంద్రబాబు ప్రభుత్వం 7 లక్షల మందికి ఎగ్గొట్టారు అని మాజీ మంత్రి కన్నబాబు పేర్కొన్నారు. 7 లక్షల మందికి తగ్గటమంటే రాష్ట్రంలో రైతులు వ్యవసాయాన్ని వదిలేశారు.. లేకుంటే వలస వెళ్లారు.. వాళ్లకు వ్యవసాయం గిట్టుబాటు కావటం లేదా.. అంటే ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా.. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 53 లక్షల మందికి 34 వేల కోట్లకు పైగా ఇచ్చారు.. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కొక్క రైతుకు 40 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక, ఇప్పటి వరకు రూ. 4,685 కోట్లు మాత్రమే ఇచ్చారని కురసాల కన్నబాబు తెలిపారు. ఇవ్వాల్సిన దాని కన్నా ఇంచుమించు 17 వేలకోట్లు కోత పెట్టారు.. కూటమి ప్రభుత్వం రైతులకు మొత్తం 16,746 కోట్లు బాకీ పడింది.. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేసిన ఘటన జగన్ కి దక్కింది.. భూ యజమాని హక్కులు కాపాడుతూ సీసీఆర్సీ కార్డులు తీసుకువచ్చాం.. ఇప్పుడు కౌలు రైతులకు ఈ పథకం వర్తింపజేయలేదు.. రైతుల పట్ల మీకు చిత్తశుద్ధి లేదు.. అన్నీ సంక్షేమ పథకాలు కూడా కౌలు రైతులకు అందించిన ఘనత ఒక్క జగన్ దే.. ఏరుదాటాక తెప్ప తగలేసినట్లుగా వారిని కౌలు రైతులను చంద్రబాబు వదిలేశారని వైసీపీ నేత కన్నబాబు అన్నారు.

# ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

**- 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు లక్ష్యం**

**- మచిలీపట్నంలో ధాన్యం సేకరణను పరిశీలించిన మంత్రులు**



**మచిలీపట్నం,నవంబర్ 19( వెలుతురు):**
రాష్ట్రంలో ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. జిల్లాలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి మచిలీపట్నంలో ధాన్యం సేకరణను నాదెండ్ల పరిశీలించారు. సుల్తానగరంలోని సీతారామాంజనేయ రైస్ మిల్లును సందర్శించారు. ధాన్యం మిల్లింగ్, లోడింగ్ ను పరిశీలించి అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 4 వేల రైతు సహాయ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. 17 వేల మంది సిబ్బంది ధాన్యం కొనుగోళ్లలో సేవలు అందిస్తున్నారని చెప్పారు. 30 వేల ట్రాన్స్ పోర్ట్ వెహికల్స్‌ను వినియోగిస్తు న్నామని.. 6.50 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచామన్నారు. కృష్ణా జిల్లాలో ఇప్పటి వరకు 38 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతుల్లో నమ్మకం కలిగే విధంగా 4 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నామన్నారు. దీని వల్ల రైతులను దళారీ వ్యవస్థను కాపాడగలుగుతున్నామని వెల్లడించారు. అకాల వర్షాల బారి నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు టార్పాలిన్లు కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. రైతు ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

## ఒప్పందాలు, పెట్టుబడులు అంటూ.. హడావిడి

**- 11 ఏళ్లుగా ప్రజలను మోసం చేస్తున్న బాబు, జగన్**

**- మీడియా సమావేశంలో వైఎస్ షర్మిల విమర్శలు**




**అమరావతి,నవంబర్ 19( వెలుతురు):**
ఒప్పందాలు, పెట్టుబడులు అంటూ.. గత 11 ఏళ్లుగా చంద్రబాబు, జగన్ రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల ఆరోపించారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 2014-19 మధ్య కాలంలో 3 సమ్మిట్‌లు పెట్టి 1,761 ఒప్పందాలు కుదుర్చుకున్నారని, రూ.19 లక్షల కోట్ల పెట్టుబడులు, 30 లక్షల ఉద్యోగాలు వస్తాయని ప్రకటించారని తెలిపారు. 2019-24 మధ్య జగన్ చేసిన 387 ఒప్పందాలతో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారని అన్నారు. రెండు ప్రభుత్వాలు 11 ఏళ్లలో 50 లక్షల ఉద్యోగాలు ఎవరికి ఇచ్చారని ప్రశ్నించారు. విశాఖలో సిఐఐ భాగస్వామ్య సదస్సు-2025లో జరిగిన ఒప్పందాలు, వచ్చే పెట్టుబడులకు సంబంధించి అఫిడవిట్ సమర్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలకు జరిగే వాస్తవ ప్రయోజనంపై లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కోరారు. 613 ఎంఒయులు, రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.31 లక్షల ఉద్యోగాలు వివరాలు స్టాంప్ పేపర్‌పై రాసి సంతకం చేసి ఇవ్వాలని కోరారు. ఈ మేరకు స్టాంప్ పేపర్‌ను సిఎం చంద్రబాబుకు పంపించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 80 లక్షల మంది రైతులుంటే కేవలం 46 లక్షల మందికే అన్నదాత సుఖీభవ సాయం అందిస్తున్నారని చెప్పారు. మొంథా తుపాను కారణంగా 20 లక్షల ఎకరాల్లో నష్టం జరిగితే కేవలం 4 లక్షలకు కుదించారని చెప్పారు. ఉక్కు పరిశ్రమపై సిఎం చంద్రబాబు మాటలు దారుణమన్నారు.

## ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల మూలాలపై పరిశోధన

**- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**



**అమరావతి,నవంబర్ 19(వెలుతురు):**
శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల మూలాలపై పరిశోధన చేసేందుకు ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మూడేళ్ల కాల వ్యవధిలో ఈ పరిశోధన పూర్తిచేసేందుకు.. 3 దశల్లో ఐసీఎంఆర్ రూ.6.2 కోట్లను గ్రాంటు రూపంలో ఇస్తుందని ప్రకటించారు. శ్రీకాకుళం కిడ్నీ రీసెర్చ్ ప్రాజెక్ట్ పేరుతో ఈ పరిశోధన జరుగుతుందన్నారు. దీని ద్వారా ఒకటి.. రెండేళ్లలో కిడ్నీ వ్యాధుల బారినపడే వారిని గుర్తించి, ముందుగానే చికిత్స అందించేందుకు వీలుంటుందన్నారు. కిడ్నీ వ్యాధుల మూలాలు కనుగొనడం ద్వారా ఉద్దానం ప్రాంతంలో అవసరమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని మంత్రి వివరించారు. అతి త్వరలోనే పరిశోధన ప్రారంభమవుతుందని తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి, సీనియర్ నెఫ్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రవిరాజ్ మార్గదర్శకంలో ఆంధ్ర వైద్య కళాశాల ద్వారా నెఫ్రాలజీ హెచ్ఓడి ప్రొఫెసర్ ప్రసాద్ పంపిన ప్రతిపాదనలు పరిగణనలోనికి తీసుకుని పరిశోధనకు ఐసీఎంఆర్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఉద్దానంలో శాస్త్రీయ విధానంలో ర్యాండమ్‌గా తొలి విడతలో 5,500 మందిని ఎంపికచేసి వారికి రక్త, మూత్ర పరీక్షలు చేస్తారు. మూత్ర నమూనాలను ఆధునిక బయోమార్కర్స్ విధానంలో పరీక్షిస్తారు.

# తల్లీ కుమారుడి హత్యను ఛేదించిన పోలీసులు

**భర్త సహోద్యోగే హంతకుడని గుర్తించిన యూఎస్ పోలీస్**

**ఎనిమిదన్నరేళ్ల క్రితం హత్యపై ఎట్టకేలకు హంతకుడి గుర్తింపు**






**న్యూజెర్సీ,నవంబర్ 19( వెలుతురు):**
అమెరికా న్యూజెర్సీలోని మాపుల్‌షేడ్‌లో ఎనిమిదిన్నరేళ్ల క్రితం కుమారుడితో సహా దారుణ హత్యకు గురైన శశికళా నర్రా మర్డర్ కేసును పోలీసులు ఛేదించారు . 2017లో జరిగిన ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన అధికారులు అసలు నిందితుణ్ని పట్టుకున్నారు. నిందితుడికి చెందిన ల్యాప్‌టాపే అతణ్ని పట్టించడంలో కీలక ఆధారంగా పనిచేసింది. ఈ కేసులో భర్త స్నేహితుడే హంతకుడని గుర్తించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హనుమంతరావు నర్రా అనే వ్యక్తి.. అమెరికా న్యూజెర్సీలోని మాపుల్‌షేడ్ ప్రాంతంలో నివాసముండేవాడు. ఈయనకు భార్య శశికళ నర్రా(40), కుమారుడు అనీశ్ సాయి నర్రా(7) ఉండేవారు. 2017 మార్చి 23న హనుమంతరావు విధులు ముగించుకుని ఇంటికి వచ్చేసరికి.. వారి అపా÷-టం÷-మెంట్‌లో భార్య సహా కొడుకు రక్తపు మడుగులో విగతజీవులుగా పడి ఉండటం చూసి షాక్ అయ్యాడు. తల్లీకొడుకులు ఇద్దరిపై కత్తితో దారుణమైన కత్తిపోట్లు ఉండటాన్ని గమనించి.. వెంటనే పోలీసులు సమాచారమిచ్చాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. తొలుత భర్త హనుమంతరావుపై అనుమానం వ్యక్తంచేశారు. దీనికి తోడు.. అతడికి కేరళకు చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధాలున్నాయని, అతడే భార్యాబిడ్డల హత్యకు కారణమని మృతురాలి బంధువులు ఆరోపించడంతో అతడిపై విచారణ చేపట్టారు. అయితే.. ఘటనా స్థలంలో లభించిన డీఎన్ఏ నమూనాలు అతడితో సరిపోలకపోవడంతో వదిలేశారు. చివరకు ఆ నమూనాలు హమీద్‌వేనని ఫోరెన్సిక్ నిపుణులు వెల్లడించారు. నిందితుడు నజీర్ అహ్మద్‌కు హనుమంతరావుకు సహోద్యోగి. హమీద్ సమీపంలోని అపార్ట్‌మెంట్‌లో నివసించేవాడు. హనుమంతరావు, హమీద్‌ల మధ్య విభేదాలున్నట్టు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ దిశగా విచారణ చేపట్టారు. అయితే.. హత్య జరిగిన సుమారు 6 నెలలకే హమీద్ భారత్‌కు తిరిగి వెళ్లినట్టు తెలుసుకున్నారు. దీంతో భారత్‌లోని సంబంధిత అధికారుల ద్వారా సంప్రదింపులు జరిపి హమీద్ డీఎన్ఏ నమూనా కావాలని పలుమార్లు కోరారు. అయితే నిందితుడు వాటిని పట్టించుకోకుండా మొహం చాటేశాడు. దీంతో అక్కడి అధికారులు.. న్యాయస్థానం సహకారంతో అతడు పనిచేసే కాగ్నిజెంట్ సంస్థతో మాట్లాడి ఇండియాలో అతడు వినియోగించిన ల్యాప్‌టాప్‌ను తెప్పించుకున్నారు. దానిపై అతడి డీఎన్ఏ నమూనాలు సేకరించి, ఘటనా స్థలంలోని డీఎన్ఏ నమూనాలతో పోల్చిచూశారు. అతడి నమూనాలు సరిపోలడంతో గుట్టు రట్టయింది. దీంతో హమీద్‌ను నిందితుడిగా పేర్కొంటున్నారు అమెరికన్ పోలీసులు. నిందితుడు హమీద్‌ను తమకు అప్పగించాలని భారత విదేశాంగ శాఖను కోరారు. ఈ దారుణమైన హత్యల వెనకున్న అసలు ఉద్దేశం ఏంటనే విషయమై ఇంకా స్పష్టత రాకపోయినా.. హనుమంతరావుకు, హమీద్‌కు మధ్య ఉన్న వ్యక్తిగత కక్ష్యలే హత్యకు ప్రేరేపించినట్టు తెలుస్తోంది.

## మద్యం కుంభకోణంలో కీలక పరిణామం

**- ధనుంజయ్, కృష్ణమోహన్ రెడ్డిలపై సిఐడి కేసు**

**- ఎసిబి కోర్టు ముందు లొంగిపోవాలని హైకోర్టు ఆదేశం**



**అమరావతి,నవంబర్ 19( వెలుతురు):**
ఏపీలోని మద్యం కుంభకోణం కేసులో రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డితోపాటు బాలాజీ గోవిందప్పలకు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేస్తూ ఏసీబీ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని సీఐడీ వేసిన పిటిషన్‌ను బుధవారం ఏపీ హైకోర్టు విచారించింది. అందుకు పాక్షికంగా హైకోర్టు అనుమతించింది. నవంబర్ 26వ తేదీలోగా ఏసీబీ కోర్టు ముందు సరెండర్ కావాలని వారికి స్పష్టం చేసింది. రెగ్యులర్ బెయిల్ దాఖలు చేసుకొనేందుకు వారికి అనుమతి ఇచ్చింది. ప్రస్తుత ఉత్తర్వులతో సంబంధం లేకుండా మెరిట్స్ ఆధారంగా బెయిల్ పిటిషన్లపై విచారణ జరపాలని ఏసీబీ కోర్టుకు ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)తో విచారణ జరపాలని ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు రూ. 3500 కోట్ల మేర మద్యం కుంభకోణం జరిగినట్లు ఈ దర్యాప్తులో తెలింది. ఈ స్కాంలో భారీగా అరెస్టులు జరిగాయి. ఈ స్కాంలో భారీగా నగదు పొందిన కీలక సూత్రధారి రాజ్ కసిరెడ్డి.. హైదరాబాద్ తోపాటు వివిధ ప్రాంతాల్లో ఆస్తులు కూడబెట్టాడు. వాటిని సైతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఇక ఈ విచారణలో అతడు వెల్లడించిన అంశాలు ఆధారంగా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో ఏ 31గా ధనుంజయ్ రెడ్డి, ఏ 32గా కృష్ణమోహన్ రెడ్డితోపాటు ఏ 33గా బాలాజీ గోవిందప్ప ఉన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో ఈ ముగ్గురికి ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఏసీబీ కోర్టు జారీ చేసిన ఆ ఉత్తర్వులను రద్దు చేయాలంటూ ఏపీ హైకోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసింది.

## బాబా బోధనలు మార్గదర్శనం చేశాయి

**- శతజయంతి ఉత్సవాల్లో క్రికెటర్ టెండూల్కర్**



**పుట్టపర్తి,నవంబర్19( వెలుతురు):**
సత్యసాయి బాబా బోధనలు నాలో ఎంతో ప్రేరణను ఇచ్చాయని.. ఐదేళ్ల వయస్సులో ఉన్నప్పుడు తన వెంట్రుకలు సత్యసాయిలా ఉన్నాయనే వారని మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తెలిపారు.. తమ మదిలో ఎన్నో ప్రశ్నలకు బాబా దగ్గర సమాధానాలు దొరికాయన్నారు.. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో సచిన్ మాట్లాడారు. బాబా బోధనలు తనను మార్గదర్శనం చేశాయని.. బాబా ఆశీస్సులతో జీవితంలో ఎన్నో సాధించానని చెప్పుకొచ్చారు. ప్రజలను ఎప్పుడు జడ్జ్ చేయొద్దని వారిని అర్థం చేసుకోవాలని బాబా నాతో చెప్పారు. దీని వల్ల చాలా సమస్యలు తొలగిపోతాయన్నారని గుర్తు చేసుకున్నారు. 2011 వరల్డ్‌కప్ నాటి రోజులను సచిన్ గుర్తు చేసుకున్నారు. 2011 వరల్డ్‌కప్ ఆడుతున్నప్పుడు తాను ఎంతో భావోద్వేగంగా ఉండేవాడినన్నారు. ఈ మ్యాచ్ అడేటప్పుడు బెంగళూరులో ఉన్నామని.. ఆ సమయంలో సత్య సాయిబాబా తన ఫోన్ చేసినట్లు సచిన్ గుర్తు చేసుకున్నారు. తను ఓ పుస్తకం సైతం పంపినట్లు చెప్పారు. ఆ పుస్తకం తనకు సానుకూల దృక్పథాన్ని, స్ఫూర్తిని ఇచ్చిందని.. ఆ ఏడాదిలో ట్రోఫీ కూడా గెలుచుకున్నామన్నారు. అది నాకు గో÷-డలెన్ మూమెంట్ అని సచిన్ చెప్పాడు..

## పార్లమెంట్‌కు హాజరు కావాల్సి ఉంది

**- బెయిల్ కోసం మిథున్ రెడ్డి పిటిషన్**



**విజయవాడ,నవంబర్ 19( వెలుతురు):**
మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు హాజరయ్యేందుకు తనకు అనుమతి ఇవ్వాలంటూ ఏపీ మద్యం కుంభకోణం వ్యవహారంలో అరెస్టయిన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై బుధవారం ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలంటూ సిట్‌ను ఏసీబీ కోర్టు ఆదేశించింది. ఎంపీ మిథున్ రెడ్డి పిటిషన్‌పై తదుపరి విచారణ నవంబర్ 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మద్యం స్కాంలో ఏ4గా ఎంపీ మిథున్ రెడ్డి ఉన్నారు. ఆయన్ని ఈ ఏడాది జులై 19వ తేదీన సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. అంతకుముందు ఆయన్ని దాదాపు 7 గంటల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం ఆయన్ని అరెస్ట్ చేసి.. రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. నాటి నుంచి ఆయన జైలులోనే ఉన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక నేపథ్యంతో తన ఓటు హక్కు వినియోగించుకొనేందుకు అనుమతి ఇవ్వాలంటూ కోర్టులో మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. అందుకు షరతులతో కూడిన బెయిల్‌ను ఆయనకు ఏసీబీ కోర్టు మంజూరు చేసింది. అనంతరం రాజమండ్రి సెంట్రల్ జైలు అధికారుల ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. ఇక న్యూయార్క్ వెళ్తున్న ఎంపీల ప్రతినిధి బృందంలో ఎంపీ మిథున్ రెడ్డికి కేంద్రం చోటు కల్పించింది. ఈ పర్యటనకు వెళ్లేందుకు అనుమితి ఇవ్వాలంటూ మరోసారి ఏసీబీ కోర్టును ఆయన ఆశ్రయించారు. షరతులతో కూడిన బెయిల్‌ను కోర్టు మంజూరు చేసింది. అక్టోబర్ 23 నుంచి నవంబర్ 4వ తేదీ వరకు ఆయన న్యూయార్క్‌లో పర్యటించారు. అనంతరం జైలు అధికారుల ఎదుట మిథున్ రెడ్డి లొంగిపోయారు. డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. అందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే.

## ప్రశ్నిస్తేనే అరెస్ట్ చేస్తారా

**- రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ పాలన లేదు**

**- విశాఖ స్టీల్‌పై చంద్రబాబుకు అసహనం ఎందుకో**

**- మీడియా సమావేశంలో మండిపడ్డ వైకాపా నేత బొత్స**



**విజయనగరం,నవంబర్ 19( వెలుతురు):**
రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని మండలి ప్రతిపక్ష నేత, వైసీపీ నాయకులు బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ..అన్నారు.. స్టీల్ ప్లాంట్‌పై మీ వైఖరేంటని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. అంత అసహనం దేనికి అన్నారు. ఇంతకీ, రాష్ట్రంలో ప్రభుత్వం రాజ్యాంగ బద్దంగా పని చేస్తుందా అనే అనుమానం వస్తుంది.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇష్టారాజ్యంగా పాలన సాగిస్తున్నారు.. ఈ ప్రభుత్వ పాలనలో చట్టానికి గౌరవం లేదు.. వెంకటరెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి రోజంతా తిప్పి కోర్టులో పెట్టారు.. జడ్జి చీవాట్లు పెట్టి బెయిల్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, సీఐ సతీష్ కుమార్ పై తీవ్ర ఒత్తిడి తెచ్చారు అందుకే ఆత్మ హత్య చేసుకున్నాడు అని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఇది ప్రభుత్వ హత్యే అని నేను అంటున్నాను, వచ్చి నన్ను అరెస్టు చెయ్యండి అని సవాల్ విసిరారు. అధికారం ఉంటే మీ ఇష్టం వచ్చినట్టు చేస్తారా.. అన్ని రోజులు ఒకలానే ఉండవు అని చెప్పుకొచ్చారు. మా అభిప్రాయాలని నిర్మోహమాటంగా చెప్తాం, చెప్తూనే ఉంటాం.. ఇక, స్టీల్ ఎ÷-లాంట్ పై చంద్రబాబు వ్యాఖ్యలు బాధ్యతగా లేవు.. అంత అసహనం ఎందుకు..? అని ప్రశ్నించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శాసన మండలిలో తీర్మానం చెయ్యమంటే ప్రభుత్వం ఎందుకు ముందుకు రాలేదు..? అని అడిగారు. మా హయాంలో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం, మీరెందుకు అలా చెయ్యడం లేదన్నారు. అయితే, విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయి, అందుకే అడుగుతున్నాం, ప్రభుత్వం సమాధానం చెప్పాలని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ అడిగారు. మీరు చేసేది రాజ్యాంగ బద్ధమైన పాలన అనుకుంటున్నారా..?.. తాలిబన్ల పాలన అనుకుంటున్నారా..?.. రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే బాధేస్తుంది.. తప్పు చేస్తే శిక్షించండి.. అక్రమ కేసులు పెట్టి వేధించడం సరికాదు అని ఆయన పేర్కొన్నారు.

## ఉమామహేశ్వర రిజర్వాయర్ వద్దేవద్దు

**- భూముల జోలికి వస్తే ఖబర్దార్**

**- హెచ్చరించిన బల్మూర్ రైతులు**

**నాగర్ కర్నూల్,నవంబర్ 19( వెలుతురు):**
కాంగ్రెస్ నాయకులు కమీషన్లకు కక్కుర్తిపడి ఉమామహేశ్వర రిజర్వాయర్ ను నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని బల్మూరు రైతులు ఆరోపించారు. భూముల జోలికి వస్తే ఖబర్దారని రైతులు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పంట బోనస్ ఇవ్వడానికి మొఖం లేదు కానీ రిజర్వాయర్ కడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలంలో ఉమామహేశ్వర రిజర్వాయర్ కోసం ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి గుడి నుంచి తహసీల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. ఎన్నికల సమయంలో ఆలయం ఎదుట హామీలిచ్చి రిజర్వాయర్‌ను కట్టమని చెప్పినా నాయకులే నేడు రైతులకు అవసరం లేని రిజర్వాయర్ నిర్మించేందుకు బలవంతంగా భూములు లాక్కోవాలని చూస్తే సహించబోమని అన్నారు. కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు, ఇంజినీర్లను బతికించడానికి ప్రాజెక్టును కడుతున్నారని విమర్శించారు. ప్రాజెక్టు జోలికి రావొద్దని కోరారు. ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని, రిజర్వాయర్ కోసం విలువైన మా భూములు ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ప్రజాస్వామిక దేశంలో రాజరీక పాలన సాగదని హెచ్చరించారు.

https://epaper.velthuru.com

# వెలుతురు

cinema

## ప్రేమంటే మూవీ వేడుకల్లో సుమ గానం



ప్రియదర్శి, ఆనంది జంటగా నటించిన చిత్రం 'ప్రేమంటే' . నవనీత్ శ్రీరామ్ తెరకెక్కించారు. రానా దగ్గుబాటి సమర్పణలో పుస్కూర్ రామ్ మోహన్‌రావు, జాన్వీ నారంగ్ నిర్మించారు. సుమ కనకాల కీలక పాత్ర పోషించారు. ఈసినిమా నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా హైదరాబాద్‌లో లవ్ ట్రాటర్ పేరుతో వేడుక నిర్వహించారు. ఇందులో సుమ ఈ సినిమా నిర్మాతకు ఒక పాటను అంకితం చేశారు. 'అగ్గిపుల్లలాంటి ఆడపిల్ల నీవు..' అంటూ పాట పాడి సందడి చేశారు.

## ఆంధ్రా కింగ్ తాలూకా ట్రైలర్ విడుదల

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా దర్శకుడు పి. మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్-మెర్విన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే ఈ చిత్రంలో రామ్.. ఒక సూపర్ స్టార్‌కి వీరాభిమానిగా కనిపించనున్నారు. కన్నడ స్టార్ ఉపేంద్ర గారు పోషించిన 'ఆంధ్రా కింగ్' పాత్రకు రామ్ ఎంతటి డైహార్డ్ ఫ్యాన్ అనే అంశాన్ని ట్రైలర్ హైలైట్ చేసింది. రామ్ పోతినేని ఎనర్జీ, మాస్ డైలాగ్స్ టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ వంటి ప్రముఖ నటులు ఇతర ముఖ్యపాత్రల్లో కనిపిస్తున్నారు.




## వారణాసి నుంచి రణకుంభ పాట విడుదల

దిగ్గజ దర్శకుడు రాజమౌళి, మహేశ్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం వారణాసి. ఈ సినిమాకు కేఎల్ నారాయణ నిర్మాతగా వ్యవవహరిస్తుండగా ఎంఎం కీరవాణి సంగీత అందించబోతున్నాడు. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా కుంభ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే ఇటీవలే ఈ మూవీ గ్లోబ్ ట్రాటర్ పేరుతో ఈవెంట్‌ను జరుపుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇందులో పాడిన పృథ్వీరాజ్‌కి సంబంధించిన 'రణ కుంభ' పాటను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. 'ప్రళయం ప్రళయం' అంటూ సాగే ఈ పాట గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది. 'వారణాసి' సినిమాకు సంబంధించి ఇటీవలే రామోజీ ఫిల్మ్ సిటీలో గ్లోబ్ ట్రాటర్ అనే పేరుతో ఈవెంట్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుక మొదట ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో మాత్రమే స్ట్రీమింగ్ అయ్యింది. అయితే తాజాగా ఈ వేడుకకు సంబంధించిన మొత్తం వీడియోను చిత్రబృందం యూట్యూబ్ వేదికగా వదిలింది. గంట 37 నిమిషాల నిడివి కలిగిన ఈ వీడియో ప్రస్తుతం డిజిటల్ వేదికగా వైరల్‌గా మారింది. కాగా ఈ వేడుకకు సంబంధించిన వీడియోకు వీక్షకుల సంఖ్య కూడా పెరుగుతోంది.




## నిన్న అదితి..నేడు శ్రియా

### నకిలీ వాట్సప్ క్రియేట్ చేసిన దుండగులు

నటి అదితిరావు హైదరి పేరుతో ఇటీవల నకిలీ వాట్సప్ క్రియేట్ చేసి ఒక వ్యక్తి ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో నటి శ్రియ శరణ్ ఈ నకిలీ వాట్సప్ బారినపడ్డారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. అభిమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వాట్సప్ ఎవరిదో నాకు తెలియదు. దయచేసి ఇలాంటివారితో చాట్ చేసి మీ విలువైన సమయాన్ని వృథా చేసుకోకండి. ఇలా జరగడం నాకు బాధగా ఉంది. ఇది నేను కాదు.. ఈ నంబర్ నాది కాదు. దురదృష్టం ఏంటంటే.. ఈ వ్యక్తి నా సన్నిహితులను నేను కలిసి వర్క్ చేయనున్న వారికి మెసేజ్‌లు చేస్తున్నాడు. అందరూ అప్రమత్తంగా ఉండండి అంటూ శ్రియ తెలిపారు. తన పేరు, ఫొటో వినియోగిస్తూ ఓ వ్యక్తి ఫొటోగ్రాఫర్లను మోసం చేస్తున్నాడని, అలాంటి ఫేక్ అకౌంట్ నుంచి జాగ్రత్తగా ఉండాలంటూ నటి అదితిరావు హైదరి ఇటీవల విజ్ఞప్తి చేశారు. 'నా పేరుతో పాటు ఫొటోను ప్రొఫైల్‌గా పెట్టుకొని.. ఫొటోషూట్స్ పేరిట పలువురు ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేస్తున్నట్టు తెలిసింది. ఫొటోషూట్ లాంటి వాటికోసం ఎవరినైనా కాంటాక్ట్ అవ్వాలన్నా.. నేను వ్యక్తిగత ఫోన్ నంబరు వాడను. నా టీమ్ ద్వారానే వారిని సంప్రదిస్తుంటా. ఒకవేళ మీకు ఇలాంటి మెసేజ్‌లు వస్తే.. మా ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా తెలియజేయండి' అని పేర్కొన్నారు.



## డిసెంబర్ 31 నుంచి నటనకు ఇక స్వస్తి

### సినీ ప్రస్థానానికి గుడ్‌బై చెప్పిన నటి తులసి

ప్రముఖ నటి తులసి తన దశాబ్దాల సినీ ప్రస్థానానికి ముగింపు పలికారు. డిసెంబరు 31 నుంచి అధికారికంగా రిటైర్‌మెంట్ తీసుకుంటున్నట్లు సోషల్ మీడియాలో ప్రకటించారు. తన రిటైర్‌మెంట్ జీవితాన్ని షిరిడీ సాయిబాబాకు అంకితం చేస్తున్నట్లు ఆమె తెలిపి అభిమానులను భావోద్వేగానికి గురిచేశారు. 1967లో బాలనటిగా రంగప్రవేశం చేసిన తులసి ఇప్పటి వరకు సుమారు 300కు పైగా తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, భోజ్‌పురి చిత్రాల్లో నటించి ప్రత్యేక గుర్తింపు సాధించారు. ఇటీవలి వరకు ఆమె అనేక సినిమాల్లో క్యారెక్టర్ పాత్రలు వేసి మెప్పిస్తూ వచ్చారు. డిసెంబరు 31న షిరిడీ దర్శనానికి వెళ్తున్నానని, ఆ రోజు నుంచే తన రిటైర్‌మెంట్ ఉంటుందని ప్రకటించారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. రిటైర్‌మెంట్ జీవితాన్ని సాయిబాబాకు అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 1967లో తులసి సినీ రంగ ప్రవేశం చేశారు. 1974లో బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన తమిళ చిత్రం 'ఆరంగేట్రం'లో బాలనటిగా ఆమెకు మంచి గుర్తింపు వచ్చింది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, భోజ్‌పురి భాషల్లో సుమారు 300 చిత్రాల్లో నటించారు. కన్నడ దర్శకుడు శివమణిని వివాహం చేసుకున్న తర్వాత కొంతకాలం నటనకు విరామం ఇచ్చారు. ఆనంతరం క్యారెక్టర్ ఆర్టిస్టుగా రీ ఎంట్రీ ఇచ్చారు.విశ్వనాథ్ సినిమాల్లో ఎక్కువగా నటించిన తులసికి బాలనటిగా శంకరాభరణం ఎనలేని కీర్తిని తీసుకు వచ్చింది. ఆ తర్వాత చిరంజీవి హీరోగా వచ్చిన శుభలేఖ సినిమాలో సుధాకర్‌కు జోడీగా మెప్పించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.



## మరో వివాదంలో నటుడు ధనుష్

### టీవీ నటి మాన్యా ఆనంద్ సంచలన వ్యాఖ్యలు

నిత్యం ఏదో ఓ వార్తలో ప్రధానంగా నిలిచే తమిళ స్టార్ హీరో ధనుష్ పై మరో కొత్త వివాదం రేగింది. ఈసారి ప్రముఖ టీవీ నటి మాన్యా ఆనంద్ చేసిన సంచలన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించిన విషయాలు ఇప్పుడు తమిళ సినీ పరిశ్రమలో పెద్ద కలకలం రేపుతున్నాయి.వివరాల్లోకి వెళితే.. ధనుష్ హీరోగా చేస్తున్న ఓ సినిమాలో ముఖ్యమైన పాత్ర ఇస్తామని చెప్పి ఆయన మేనేజర్ శ్రేయాస్ తనను సంప్రదించాడని, నేను కూడా 'ఒక మంచి అవకాశం వస్తుందని నిజంగా నమ్మాను. కానీ రోజులు గడిచేకొద్దీ వాళ్లు అడిగిన మాటలు, ప్రవర్తన చూసి నేను షాక్ అయ్యానని పేర్కొంది. 'పాత్ర కోసం కొన్ని కమిట్‌మెంట్‌లు ఇవ్వాలి' అని సూచిస్తూ, ధనుష్‌తో 'అడ్జస్ట్మెంట్' చేయాలని ఒత్తిడి తెచ్చినట్లు ఆమె ఆరోపించింది. వారి అసలు ఉద్దేశం త్వరగానే తెలుసుకుని నేను జాగ్రత్త పడ్డానని కానీ పాత్ర కోసం మహిళలపై ఇలాంటి ఒత్తిడి తేవడం చాలా తప్పని మాన్యా ఇంటర్వ్యూలో తెలిపింది. ఆ విషయం నన్ను తీవ్రంగా కలచివేసిందని వివరించింది. ఇంకా మాన్యా మాట్లాడుతూ..ఇలాంటి ఒత్తిళ్లు, 'అడ్జస్ట్మెంట్' పేరుతో జరిగే అనైతిక డిమాండ్లు చిత్రపరిశ్రమలో ఇంకా కొనసాగుతున్నాయని, కొత్తగా వచ్చే నటీమణులు ఇలాంటి



పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు భయంతో బయట పెట్టలేరని, ఈ విషయాలు బహిరంగంగా చెప్పడానికి చాలా ధైర్యం కావాలని, తనలాంటి వారు మాట్లాడితేనే మార్పు వస్తుందని ఆమె అన్నారు. అయితే.. అమె ఈ ఘటన ఎప్పుడు జరిగింది, ఏ సినిమా విషయంలో చోటు చేసుకున్నది, ఇప్పుడే ఎందుకు బయట పెట్టిందనే విషయాలు మాత్రం చెప్పలేదు. అయితే అయితే ధనుష్, లేదా ఆయన టీమ్, మేనేజర్ శ్రేయాస్ ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు ఎవరూ స్పందించలేదు. అయితే.. వైరల్‌గా మారిన ఈ వివాదంపై అరోపణలు చేసిన నటి మాన్యా ఆనంద్ స్పందించి ఇన్స్టాలో ఓ న్యూస్ షేర్ చేసుకుంది. నా ఇంటర్వ్యూ అధారంగా చాలా ఛానళ్లు ధనుష్‌పై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నాయని స్పష్టం చేసింది. దయచేసి ఒరిజినల్ వీడియోను చూసి ఓ నిర్ణయానికి వచ్చి మట్లాడండి అని కోరింది. నన్ను సంప్రదించిన వ్యక్తి తన పేరు శ్రేయాస్ అని చెప్పుకుంటూ సినిమాకి అవకాశాలు ఇస్తానని మాట్లాడిన వ్యక్తి నిజమైనవాడు కాకపోవచ్చని నేను ఆ వీడియోలో స్పష్టంగా పేర్కొన్నానని, ఆ నంబర్‌ను ధనుష్ సర్ టీమ్‌కు పంపించి నిజానిజాలు తెలుసుకుంటానని కూడా చెప్పానని వివరించింది. అందరూ దయచేసి తప్పుడు వార్తలు వైరల్ చేయవద్దని వేడుకుంది..ట్రోలింగ్, వైరల్ చేసే ముందు ఒరిజినల్ వీడియోను చూడండి అని కోరింది. మాన్య గతంలో తెలుగులో జెమిని టీవీలో వచ్చిన భాగ్య రేఖ అనే సీరియల్‌లోనూ నటించింది.

## 24ఏళ్లు పూర్తి చేసుకున్న అమృతం సీరియల్




తెలుగు టీవీ చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచిన కామెడీ సిట్‌కామ్ 'అమృతం' ప్రసారమై 24 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో అభిమానులు, సినీ ప్రముఖులు ఈ సీరియల్ జ్ఞాపకాలను పంచుకుంటూ పోస్టులతో సందడి చేస్తున్నారు. 2001 నవంబర్ 18న జెమిని టీవీలో ప్రారంభమైన ఈ సిట్‌కామ్ 2007 నవంబర్ 18 వరకు విజయవంతంగా ప్రసారమైంది. ఆరు సంవత్సరాలలో దాదాపు 313 ఎపిసోడ్‌లతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. 'అమృతం' కేవలం కామెడీ సీరియల్ మాత్రమే కాదు మధ్య తరగతి జీవితంలోని సమస్యలు, ఆశలు, నిరాశలను హాస్యం రూపంలో అద్దం పట్టించింది. ప్రముఖ నిర్మాత, రచయిత గుణ్ణం గంగరాజు ఈ హాస్య ధారావాహికను సృష్టించి, నిర్మించగా.. అమృతం పాత్రలో శివాజీ రాజా, నరేష్, హర్షవర్ధన్ కాలానికి అనుగుణంగా నటించారు. అంజి పాత్రలో గుండు హనుమంతురావు నటించగా.. సర్వం పాత్రలో వాసు ఇంటూరి, అప్పాజీ పాత్రలో శివన్నారాయణ నరిపెద్ది నటించి మెప్పించారు.

## స్టార్ హీరోయిన్ కూతురు టాలీవుడ్ ఎంట్రీ ... మహేష్ అన్న కొడుకు హీరోకు జోడిగా !

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 19:**
ఘట్టమనేని కుటుంబం నుండి మరో హీరో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినందుకు సిద్ధమవుతున్నాడు సూపర్ స్టార్ మహేష్ బాబు అన్న రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘటననేని హీరోగా టాలీవుడ్ పరిచయం కానున్న విషయం తెలిసిందే . ఈ సినిమాను "ఆర్ఎక్స్ 100", "మంగళవారం" వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి రూపొందిస్తున్నారు. వైజయంతి మూవీస్ కు చెందిన అశ్విని దత్ సమర్పణలో ,చందమామ కథలు బ్యానర్ పై పి కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జయకృష్ణ గటమినేని హీరోగా వస్తున్న మూవీ ని %ూదీ%-4 వర్కింగ్ టైటిల్ తో రూపొందిస్తున్నారు, ఈ మూవీని తిరుపతి చిత్తూర్ నేపథ్యంలోని ఉత్కంఠ భరితమైన ప్రేమకథ తెరకెక్కుతుంది. "రాజకుమారుడు" తో హీరోగా



ఇండస్ట్రీస్ పరిచయం చేసిన అశ్విని దత్ ఇప్పుడు రమేష్ బాబు కుమారుడిని కూడా పెద్ద స్థాయిలో లాంచ్ చేయడం సినీ వర్గాల్లో చర్చనియాంశం. ఈ సినిమాలో స్టార్ హీరోయిన్ రవీనా టండన్ కూతురు రాషా టండన్ హీరోయిన్ గా ప్రకటించడం విశేషం. జయకృష్ణ తొలి సినిమా నుంచే హీరోయిన్గా బాలీవుడ్ స్టార్ కిడ్ను తీసుకోవడం ఈ ప్రాజెక్ట్ పాన్ ఇండియా స్థాయిలో ప్లాన్స్ చేస్తున్నట్లు తెలుస్తుంది.

## నిజామాబాద్ టౌన్‌ప్లానింగ్‌లో ఎసిబి సోదాలు

**- పలు ఫిర్యాదులు రావడంతో రంగంలోకి ఎసిబి**



**నిజామాబాద్,నవంబర్19( వెలుతురు):**
నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ భవనంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఉదయం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని వివిధ విభాగాలలో తమ పనుల నిమిత్తం జనాలతో హడావిడిగా ఉన్న సమయంలో ఒక్కసారిగా ఏసీబీ అధికారులు వచ్చి నేరుగా టౌన్ ప్లానింగ్ కార్యాలయంలోకి వెళ్లారు. దీంతో ఏం జరిగిందోనని అధికారులు, సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. టౌన్ ప్లానింగ్ విభాగంపై పలు ఆరోపణలు రావడంతో ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. టౌన్ ప్లానింగ్ విభాగంలో పలువురు సిబ్బంది పై పలు ఫిర్యాదులు రావడంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించినట్లు సమాచారం. కాగా, టౌన్ ఎ÷-లానింగ్ కార్యాలయంలో ఏసీబీ బృందం ్ఙ÷ళ్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పూర్తి సమాచారం తనిఖీల అనంతరం వెల్లడిస్తామని ఏసీబీ అధికారి పేర్కొన్నారు.

## ఏటా ధాన్యం కొనుగోళ్లలో తకరారు

**- రైతులకు సకాలంలో అందని భరోసా**


**- పండించిన పంటలు అమ్ముకోవడంలో తంటాలు**



**హైదరాబాద్,నవంబర్19( వెలుతురు):**
ఏటా ధాన్యం కొనుగోళ్ల సమయంలో తకరారు తప్పడం లేదు. రైతులు ఆందోళన చెందుతున్నా పట్టించుకోవడం లేదు. మార్కెట్ కమిటీలు ఉత్సవవిగ్రహాలుగా మారాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. ఇప్పుడు రైతుల పక్షాన ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్, వైకాపాలు తమ హయాంలో లోపాల గురించి మాట్లాడడం లేదు. గతంలో రైతుల ఆందోళనలను తక్కువచేసారు. అందుకే ఎవరు అధికారంలో ఉన్నా పరిస్థితుల్లో మార్పు రావడం లేదు. ఇకపోతే రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. కొండంత లక్ష్యం పెట్టుకున్న ప్రభుత్వం కొంటున్నది మాత్రం కొంతే. తేమ, తాలు, రంగుమారిందంటూ కొర్రీలు పెడుతుండటంతో అన్నదాతలు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు కాస్తున్నారు. ఈ నెలాఖరు నాటికి 40 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖ లక్ష్యంగా పెట్టుకున్నది. కానీ ఇప్పటి వరకు కొనుగోలు చేసింది 15 లక్షల టన్నులు మాత్రమే. వానకాలం ధాన్యం కొనుగోళ్ల ప్రణాళిక ప్రకారం అక్టోబర్‌లో 6.89 లక్షల టన్నులు, నవంబర్‌లో 32.95 లక్షల టన్నులు, డిసెంబర్‌లో 27.03 లక్షల టన్నులు, జనవరిలో 8.12 లక్షల టన్నులు కొనుగోలు చేయాలి. దీని ప్రకారం నవంబర్ నెలాఖరు వరకు 39.84 లక్షల టన్నుల కొనుగోలు చేయాలి. కానీ, 15 లక్షల టన్నులతో సరిపెట్టింది. ఇందులో దొడ్డు ధాన్యం 8 లక్షల టన్నులు కాగా సన్నధాన్యం 7 లక్షల టన్నులు ఉంది. వానకాలం సీజన్‌లో 65.96 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా 159 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని సర్కారు అంచనా వేసింది. ఇందులో 80 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందుకోసం సుమారు రూ. 20 వేల కోట్ల నిధులు అవసరం. సర్కారు వైఖరిని చూస్తుంటే కొనుగోళ్ల లక్ష్యం నెరవేరేనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ధాన్యం కొనుగోలు ప్రారంభించి దాదాపు రెండు నెలలు కావొస్తున్నది. కానీ ఇప్పటికి మొత్తం కేంద్రాలు ప్రారంభించకపోవడం గమనార్హం. ఈ సీజన్‌లో మొత్తం 8,332 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు పౌరసరఫరాల శాఖ ప్రకటించింది. కానీ ఇప్పటి వరకు 7,300 కేంద్రాలను మాత్రమే ప్రారంభించింది. అంటే ఇంకా వెయ్యికి పైగా కేంద్రాలు ప్రారంభానికి నోచుకోకపోవడం గమనార్హం. ల్గ÷తులు తమ ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామంటూ అధికారులు, అటు ప్రభుత్వ పెద్దలు గొప్పగా ప్రకటించారు. కానీ వారి ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయి. రైతులు తమ ధాన్యం విక్రయించి వారాలు గడుస్తున్నా డబ్బులు అందడంలేదు. ప్రస్తుతం రైతులకు రూ. 2 వేల కోట్లకు పైగా చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయి. ధాన్యం కొనుగోళ్లు, చెల్లింపుల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

## శతజయంతికి ఆహ్వానం అదృష్టం

**- బాబా సేవలు చిరస్మరణీయం: ఐశ్వర్యా రాయ్**



**పుట్టపర్తి,నవంబర్19( వెలుతురు):**
సత్యసాయి శతజయంతికి తనను ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నానని నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ పేర్కొన్నారు.. సత్యసాయి బోధనలు ప్రపంచానికి మార్గదర్శనం చేశాయన్నారు.. సత్యసాయి ట్రస్ట్ ఎన్నో విద్యా సంస్థలు పెట్టి పేదలకు ఉచిత విద్య అందిస్తోందని కొనియాడారు. తాజాగా సత్యసాయి శతజయంతి ఉత్సవ కార్యక్రమంలో ఐశ్వర్యరాయ్ ప్రసంగించారు. ప్రజలకు సత్యసాయి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సత్యసాయి జన్మించి వందేళ్లు గడిచింది. ఆయన భౌతికంగా మనతో లేకపోయినా.. లక్షలాది మంది గుండెల్లో ఎప్పుడూ కొలువై ఉంటారు. బాబా నేర్పిన పాఠాలు అందరికీ ఆదర్శనీయమన్నారు. సత్యసాయి బాబా ఆచరించిన విధానాలు ఎప్పటికీ మనతోనే ఉంటాయన్నారు. ఆయన ఎప్పుడూ ఒక మాట చెప్పేవారు. 'నిజమైన నాయకత్వం అంటే భగవంతుడికి, ప్రజలకు సేవ చేయడం' అని వివరించేవారని గుర్తు చేసుకున్నారు. సత్యసాయి ఛారిటీ చేస్తున్న సేవలను కొనియాడుతూ.. ఈ ఛారిటీ ద్వారా వేలాది మంది విద్యార్థులకు ఉచితంగా విద్య అందుతోందని తెలిపారు. సత్యసాయి ట్రస్ట్ ద్వారా నెలకొన్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వందలాది మంది పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయన్నారు.

# ఇస్లాంలో బలిదానాన్ని తావులేదు

**- ఉమర్‌ది ముమ్మాటికీ ఉగ్రవాదమే**

**- ఎక్స్ వేదికగా తీవ్రంగా ఖండించిన ఓవైసీ**



**హైదరాబాద్,నవంబర్19( వెలుతురు):**
ఎర్రకోటవద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ నబీకి చెందిన వీడియో ఒకటి వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. అందులో అతడు ఆత్మాహుతి దాడిని సమర్థిస్తూ మాట్లాడాడు. వాస్తవానికి అదొక బలిదాన ఆపరేషన్‌గా అతడు అభివర్ణించారు. అయితే, ఆత్మాహుతి దాడి గురించి ఉమర్ చేసిన వ్యాఖ్యలను ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఇస్లాంలో ఆత్మహత్య, అమాయకులను చంపడం ఘోరమైన పాపమని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ నబీ ఆత్మాహుతి బాంబు దాడిని సమర్థిస్తున్న వీడియో ఒకటి ప్రచారంలో ఉంది. సూసైడ్ బాంబింగ్ గురించి అందరూ తప్పుగా అర్థం చేసుకుంటారని.. వాస్తవానికి అదొక బలిదాన ఆపరేషన్‌గా అతడు అభివర్ణించారు. అయితే, ఇస్లాంలో ఆత్మహత్య, అమాయకులను చంపడం ఘోరమైన పాపం. ఇలాంటి చర్యలు దేశ చట్టాలకు కూడా పూర్తి విరుద్ధం. దీన్ని తప్పుగా అర్థం చేసుకోవడానికి ఏమీ లేదు. ఇది ముమ్మాటికే ఉగ్రవాదమే' అని ఒవైసీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. మరోవైపు దేశ రాజధాని సమీపంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకోవడం, ఢిల్లీ పేలుడుతో ముడిపడి ఉన్న ఉగ్రవాద మాడ్యూల్‌పై ఒవైసీ కేంద్రాన్ని ప్రశ్నించారు. 'గత ఆరు నెలల్లో స్థానిక కశ్మీరీలు ఎవరూ ఉగ్రవాద సంస్థల్లో చేరలేదని ఆపరేషన్ సిందూర్, మహదేవ్ సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటుకు తెలిపారు. మరి ఈ గ్రూపు ఎక్కడి నుంచి వచ్చింది..?' అంటూ ఆయన నిలదీశారు. ప్రస్తుతం ఒవైసీ ట్వీట్ వైరల్ అవుతోంది.కశ్మీర్‌కు చెందిన కొందరు వైద్యుల మాటున ఉగ్రకార్యకలాపాలు సాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై దర్యాప్తు చేస్తున్న సమయంలోనే ఈ నెల 10వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ వద్ద కారులో పేలుడు చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 15 మంది మరణించారు. ఇక ఈ పేలుడుకు పాల్పడింది ఓ వైద్యుడిగా అధికారులు గుర్తించారు. ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ వైద్యుడు ఉమర్ నబీగా గుర్తించారు. ఈ మేరకు అతడితో సంబంధం ఉన్న వ్యక్తులను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ విచారణలో ఉమర్ ఓ కరుడుగట్టిన ఉగ్రవాది అని తేలింది. ఉగ్ర దాడుల గురించి అతడు ఉద్వేగభరితంగా మాట్లాడేవాడని సన్నిహితులు తెలిపారు.

# విరాళరూపంలో 415 కోట్లు వసూలు

**- అక్రమంగా నిధులు సమీకరించినట్లు ఆరోపణలు**

**- కస్టడీకి అల్ ఫలాహ్ వర్సిటీ గ్రూపు ఛైర్మన్ సిద్దిక్**

**- విచారణలో పలు కీలక ఆధారాల సేకరణ**




**న్యూఢిల్లీ,నవంబర్19( వెలుతురు):**
అల్ ఫలాహ్ గ్రూపు చైర్మన్ జావద్ అహ్మద్ సిద్ధిక్‌కు విరాళాల రూపంలో 415 కోట్లు అందినట్లు ఈడీ పేర్కొన్నది. తన ట్రస్టుకు చెందిన విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల నుంచి అక్రమ రీతిలో ఆ నిధులను సమీకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గల్ఫ్‌లో ఫ్యామిలీ సభ్యులు స్థిరపడడం వల్ల అక్కడికి పారిపోయే ఆలోచనలో ఆయన ఉన్నట్లు తెలిసింది. ఫరీదాబాద్‌లో రోజంతా జరిగిన తనిఖీల తర్వాత అల్ ఫలాహ్ వర్సిటీ గ్రూపు చైర్మన్ సిద్దిక్‌ను కస్టడీలోకి తీసుకున్నారు. ఈనెల 10వ తేదీన జరిగిన ఎర్రకోట కారు పేలుడు ఘటనతో వర్సిటీకి లింకు ఉన్న కారణంగా ఆ కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. 13 రోజుల పాటు ఈడీ కస్టడీకి ఆయన్ను అప్పగించారు. తప్పుడు అక్రెడిటేషన్, గుర్తింపు చూపిస్తూ విద్యార్థులు, పేరెంట్స్ నుంచి ఆ వర్సిటీ భారీగా వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ రూపంలోనే 415 కోట్లు సేకరించినట్లు తెలుస్తున్నది. పరారీ అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో అతన్ని కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ఈడీ పేర్కొన్నది. 1990 నుంచి అల్ ఫలాహ్ వర్సిటీ అంచలంచెలుగా ఎదిగిందని, ఇప్పుడు ఓ పెద్ద విద్యాసంస్థగా మారినట్లు తెలిపింది. అల్-ఫలా యూనివర్సిటీపై మంగళవారం ఈడీ అధికారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యూనివర్సిటీ తప్పుడు అక్రిడిటేషన్ ఆధారంగా విద్యార్థుల నుంచి మొత్తం రూ.415.10 కోట్లు వసూలుచేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. ఫీజుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని స్వచ్ఛంద విరాళంగా చూపినట్లు గుర్తించామన్నారు. ఎటువంటి గుర్తింపు లేకుండానే విశ్వవిద్యాలయాన్ని నిర్వహిస్తూ.. ఫీజులు వసూలుచేస్తున్నట్లు ఆరోపించారు. విశ్వవిద్యాలయానికి చెందిన ప్రధాన కార్యాలయంతో పాటు సంస్థ ట్రస్టీల ప్రాంగణంలో దాడుల అనంతరం మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు విశ్వవిద్యాలయం ఛైర్మన్ జావెద్ అహ్మద్ సిద్దిఖీని అరెస్టు చేసి ప్రశ్నిస్తున్నారు. సోదాల్లో రూ.48 లక్షలకు పైగా నగదు, డిజిటల్ పరికరాలు, డాక్యుమెంటరీ ఆధారాలు లభ్యమైనట్లు తెలిపారు. 2014-15 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరాల వరకు ఉన్న విశ్వవిద్యాలయ ఆదాయ పన్ను రిటర్నులలో ఫీజుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని స్వచ్ఛంద విరాళంగా చూపిస్తున్నట్లు గుర్తించారు. అక్రమంగా సంపాదిస్తున్న ఈ నిధులను ఎక్కడికి మళ్లిస్తున్నారనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇటీవల ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను అధికారులు ఛేధించిన సంగతి తెలిసిందే. మాడ్యూల్‌లోని వ్యక్తులకు ఈ యూనివర్సిటీతో సంబంధాలు ఉన్నట్లు బయటపడింది. దీంతో దీని పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. మాడ్యూల్‌తో సంబంధాలు బయటపడిన తర్వాత ఇండియన్ యూనివర్సిటీల సంఘం అల్-ఫలా విశ్వవిద్యాలయం సభ్యత్వాన్ని రద్దు చేసింది. ఈక్రమంలో దిల్లీ పోలీసులు యూనివర్సిటీలపై రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఫోర్జరీ, మోసం పేరిట ఇవి నమోదయ్యాయి. మరోవైపు.. విశ్వవిద్యాలయానికి న్యాక్ షోకాజ్ నోటీసులు ఇచ్చింది. విద్యాసంస్థ వెబ్‌సైట్‌లో గుర్తింపు గురించి తప్పుడు సమాచారం ప్రచురించినందుకు గానూ ఇవి జారీ చేసినట్లు తెలిపింది.






Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com